ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం : fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

14-2-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 14 పేజీలు: 10+4 వెల: 6.50


సిఎం జగన్ రేపు కర్నూలు, గుంటూరు జిల్లాల పర్యటన

జెఇఇ మెయిన్స్‌లో తెలుగు విద్యార్థుల సత్తా

2లో

## భారత్ ఎమిరేట్స్‌మధ్య విడదీయని మైత్రీబంధం

### అహ్లాన్‌మోడీ కార్యక్రమంలో ప్రధానిమోడీ



**అబూదాబి, ఫిబ్రవరి 13:** భారత్ యునైటెడ్ అరబ్‌ఎమిరేట్స్ రెండుదేశాలమధ్య మైత్రీబంధం మరింత పటిష్టం అవుతున్నదని, ప్రతిభ, కొత్తవాటిపై అన్వేషణ, రెండుదేశాల సంస్కృతి పరంగా గడచిన కొన్నేళ్లుగాప రస్పరం పంచుకుంటున్నాయని ఇదే మన బంధాన్ని మరింతగా పెంచేందుకు దోహదంచేసాయన్నారు. యుఎఇ భారత్‌కుమూడో అతిపెద్ద వాణిజ్య భాగస్వామి అని అన్నారు. ఈబంధం మరింత ముందుకు తీసుకెళ్లడంలో అబూదాబి, దుబాయిల్లో ఉన్న ప్రవాసభారతీయులేనన్నారు. తాను ఎప్పుడు యుఎఇ అధ్యక్షుడు మహ్మద్ బిన్ జాయేద్‌ను కలిసినా మిమ్మల్ని ఎంతో అభినందిస్తారని, యుఎఇ అభివృద్ధిలో మీ పాత్ర ఎంతో ఉందని చెపుతున్నారని అన్నారు. భారత్, యుఎఇలమధ్య బంధం మరింత పటిష్టం కావడానికి అధ్యక్షుడుఎంబీజెడ్ సహకారం కూడా ఎంతో ఉందన్నారు. యుఎఇ దేశ అత్యున్నత గౌరవ పురస్కారం తనకు ఇచ్చిందని, ఈ గౌరవం అంతా మీవల్లనే నాకు దక్కిందని ప్రవాసభారతీయులనుద్దేశించి పేర్కొన్నారు. యునైటెడ్‌అరబ్ ఎమిరేట్స్‌లో రెండురోజులపర్యటనకు వచ్చిన ప్రధానిమోడీ జాయేద్ స్పోర్ట్స్ సిటీ స్టేడియంలో వేలాదిగా హాజరయిన ప్రవాసభారతీయులనుద్దేశించి ప్రసంగించారు. భారత్‌లోని వివిధ రాష్ట్రాలనుంచి ఇక్కడకు ఉద్యోగార్థులుగా వచ్చారని అయితే వారందరూ సమిష్టిగా ఒక్కటిగానే కొనసాగుతున్నారని అదే భారత్ యుఎఇ దోస్తీకి నిదర్శనమని అన్నారు. భారత్ యుఎఇ దోస్తీ జిందాబాద్ అని అన్నారు. 2015లో యుఎఇకి వచ్చినపుడు ఆనాటి దౌత్య బంధం వేరని, యువరారాజుఅధ్యక్షుడు ఎయిర్‌పోర్టుకువచ్చి తనను స్వాగతించారని, ఆనాటి సంఘటనను తాను ఎప్పటికీ మరిచిపోలేనన్నారు. నేడు సైతం యుఎఇ అధ్యక్షుడు బిన్‌జాయేద్ ఎయిర్‌పోర్టుకువచ్చి సాదర స్వాగతం పలికారన్నారు. 20న15లోతాను అబూదాబిలో ఒక దేవాలయం నిర్మించాలన్న ప్రతిపాదనను చేసానని, వెంటనే ఆయన స్థలం కూడా ఇచ్చేందుకు అంగీకరించారని, అందువల్లనే నేడు బిఎపిఎస్ దేవాలయాన్ని నిర్మించుకోగలిగామన్నారు. నేడు ప్రతిఒక్కభారతీయుడి లక్ష్యం దేశాన్ని 2047కల్లా అభివృద్ధిచెందిన దేశంగా మార్చాలన్నదేనని దేశ ఆర్థికప్రగతి శరవేగంతోమారుతోందని, ప్రపంచంలోనే పాల ఉత్పత్తిలో భారత్ అగ్రగా మిగా ఉందన్నారు. అబూదాబిలో సుమారు 35లక్షల మంది వరకూ భారతీయులు నిసిస్తున్నారని, దేశజనాభాలో 35శాతంమంది వీరే ఉన్నట్లు తెలిపారు. అహ్లాన్ మోడీ కార్యక్రమంలో ఆయన దక్షిణాది భాషల్లో కూడా మాట్లాడి ఉత్సాహపరిచారు.



మంగళవారం ఉద్యోగుల సంఘం నాయకులతో చర్చలు జరుపుతున్న మంత్రివర్గ ఉపసంఘం

# ఉద్యోగ సంఘాలతో సఫలంకాని చర్చలు

### నేటి నుంచి ఆందోళన కొనసాగుతుందన్న నేతలు, 27న ఛలో విజయవాడ

**విజయవాడ,ఫిబ్రవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఉద్యోగసంఘాల నేతలతో ప్రభుత్వ చర్చలు సఫలీకృతం కాలేదు. ఉద్యోగులు కీలకంగా డిమాండ్ చేసిన ఐఆర్ పెంపు తదితరంశాలపై ఏపీ ప్రభుత్వం, ఉద్యోగుల నడమ స్పష్టత రాలేదని ఏపీ విద్యాశాఖా మంత్రి, మంత్రివర్గ ఉప కమిటీ సభ్యుడు బొత్స సత్యనారాయణ తెలిపారు. ఉద్యోగుల సమస్యల్లో అధికభాగం అమలుకు ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. పీఆర్సీ కి కమిటీవేసిన సమయంలో వేతనంలో ఐఆర్ పెంపు అంశాన్ని సాంకేతికంగా పరిశీలించాల్సి ఉందన్నారు. ఉద్యోగులు, ప్రభుత్వ మధ్య చర్చలు సానుకూలరీతిలో సాగాయి. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన అంశాలు, పెండింగ్ సమస్యలపై సోమవారం వెలగపూడిలోని రాష్ట్రసచివాలయంలో పాంప్లాయిస్ యూనియన్స్‌తో మంత్రివర్గ ఉపసంఘం >>2

అతిపెద్ద హిందూదేవాలయం నేడు ప్రారంభించనున్న ప్రధాని 2లో

# ఆడుదాం ఆంధ్రా.. సక్సెస్

### రికార్డు స్థాయిలో పాల్గొన్న 25.40 లక్షల మంది క్రీడాకారులు

### సత్తా ఉన్న మట్టిలో మాణిక్యాలను వెలికితీసాం

### ఎంపికైన 14 మంది క్రీడాకారులకు అత్యున్నత శిక్షణ

### ఆడుదాం ఆంధ్రతో 37 కోట్ల స్పోర్ట్స్ కిట్ల పంపిణీ

### విజేతలకు 12.21కోట్ల విలువైన బహుమతులు అందజేత

### ముగింపు వేడుకల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి



మంగళవారం విశాఖలో ఆడుదాం ఆంధ్రా పోటీల్లో విజేతలకు ట్రోఫీని అందచేస్తున్న సిఎం జగన్. చిత్రంలో మంత్రి రోజా

**విశాఖసిటీ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** ఆడుదాం ఆంధ్ర ..ఆరోగ్యం , వ్యాయామం పట్ల అవగాహన పెరగడం చాలా అవసరం అనేది దీని ముఖ్య ఉద్దేశ్యం అని, మట్టిలో మాణిక్యాలను గుర్తించి వారికి మెరుగైన శిక్షణ ఇస్తే వారు జాతీయస్థాయి క్రీడాకారులుగా తయారౌతారని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్రీడా ఉత్సవం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం మంగళవారం డాక్టర్ వైఎస్సార్ అంతర్జాతీయ క్రికెట్ గ్రౌండ్‌లో గ్రాండ్ ఫైనల్స్‌కు సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి ఎవరూ ఎప్పుడూ ఊహించని పద్ధతిలో మట్టిలోని మాణిక్యాలను గుర్తించి వారిని సానపట్టి శిక్షణ ఇస్తే వారిని మనం జాతీయ , అంతర్జాతీయ స్థాయిలో ఇంకా ఎక్కువగా మన ఆంధ్రరాష్ట్ర పిల్లలను పరిచయం చేయగలుగుతామని ఆయన ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, బ్యాడ్మింటన్ ఇటువంటి 5 రకాల క్రీడల్లో గత 47 రోజులుగా గ్రామ స్థాయి నుంచి ప్రోత్సహించే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. 25.40లక్షల మంది క్రీడాకారులు గ్రామ స్థాయి నుంచి పాల్గొన్నారని 3.30 లక్షల పోటీలు గ్రామ వార్డు స్థాయిలో జరిగాయని ఆయన తెలియజేశారు. 1.24 లక్షల పోటీలు మండల స్థాయిలో 7346 పోటీలు నియోజకవర్గస్థాయిలో 1731 పోటీలు జిల్లా స్థాయిలో 260 మ్యాచ్‌లు రాష్ట్ర స్థాయిలో నిర్వహించామని చెప్పారు. ఈ రోజు ఫైనల్స్ ముగించుకొని ఈ విశాఖలో ఉత్తరాంధ్రలో మన కోడి రామమూర్తి గడ్డమీద సగర్వంగా ముగింపు సమావేశాలు నిర్వహిస్తూన్నామని దాదాపు 37 కోట్ల కిట్లు గ్రామ స్థాయి నుంచి పోటీ పడుతున్న పిల్లలందరికీ కిట్లు అందజేశామని తెలియజేశారు. 12.21కోట్ల బహుమతులు పోటీలో పాల్గొన్నవారికి అందజేశామని చెన్నై సూపర్ కింగ్స్, ఆంధ్రకికెట్ అసోసియేషన్ వీరితోపాటు మిగతా >>2




# జెఇఇ మెయిన్స్‌లో తెలుగు విద్యార్థుల సత్తా

## తెలంగాణ నుంచి ఏడుగురు.. ఏపీ నుంచి ముగ్గురికి 100 పర్సంటైల్స్ స్కోర్ ఫలితాలను విడుదల చేసిన ఎన్‌టీఏ ఏప్రిల్ 4 నుంచి 15 వరకు తుది విడత పరీక్షలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** దేశంలోని ప్రతిష్ఠాత్మకమైన ఐఐటీ, ఎన్ఐటీ వంటి ఇంజనీరింగ్ ప్రవేశాల కోసం నిర్వహించిన జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్(జేఈఈ) మెయిన్- 2024 తొలి విడత పరీక్షల ఫలితాలు వెలువడ్డాయి. పరీక్షను నిర్వహించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) ఫైనల్ కీని సోమవారం విడుదల చేయగా.. ఫలితాలను మంగళవారం విడుదల చేసింది. ఫలితాల్లో తెలుగు విద్యార్థులు తమ సత్తా చాటారు. పేపర్-1 బీఈ, బీటెక్ ఫలితాల్లో దేశ వ్యాప్తంగా 23 మంది విద్యార్థులు 100 శాతం పర్సంటైల్ స్కోర్‌ను సాధించారు. వారిలో 10మంది విద్యార్థులు తెలుగు విద్యార్థులున్నారు. తెలంగాణకు చెందిన వారు ఏడు మంది విద్యార్థులుండగా.. ఏపీకి చెందిన వారు ముగ్గురు ఉన్నారు. జనరల్ ఈడబ్ల్యూఎస్ విభాగంలోనూ తెలంగాణకు చెందిన శ్రీహర్ష వర్మ దాట్ల, దొరిసాల శ్రీనివాస్ రెడ్డి ఇద్దరు విద్యార్థులు 99.999పర్సంటైల్ ఎన్‌టీఏ స్కోర్‌ను సాధించారు. అలాగే ఎస్టీ విభాగంలో జగన్నాథమ్ మోహిత్ 99.999 పర్సంటైల్ ఎన్‌టీఏస్కోర్‌నుసాధించారు. పిడబ్ల్యూడీ విభాగంలోనూ తెలంగాణకు చెందిన చుండిలు శ్రీవ రణ్ 99.987పర్సంటైల్ స్కోర్‌ను సాధించారు. జేఈఈ మెయిన్ తొలివిడతకు సంబంధించిన పరీక్షలు జనవరి 27, 29, 30, 31, ఫిబ్రవరి 1 వరకు బీఈ, బీటెక్ పరీక్షలను నిర్వహించిన సంగతి తెలిసిందే. పరీక్షలు దేశవ్యాప్తంగా ప్రశాంతంగా జరిగిన విషయం తెలిసిందే. జేఈఈ మెయిన్ ఫైనల్ కీని పేపర్-1కి సంబంధించిన ఫైనల్ ఆన్సర్‌కీని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) సోమవారం విడుదల చేసింది. జేఈఈ మెయిన్ మొదటి సెషన్-1 పరీక్షకు దేశంలో 12,21,624 దరఖాస్తు చేసుకోగా.. వారిలో 11,70,048 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. మొదటి విడత పరీక్షకు బాలురు 8,20,678 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 7,88, 234 మంది హాజరయ్యారు. బాలికలు 4,00,937 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 3,81,808 మంది పరీక్షకు హాజరయ్యారు. థర్డ్ జెండర్ వారు 9 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 6 మంది పరీక్షకు హాజరయ్యారు. తుది విడతకు సంబంధించిన దరఖాస్తులను ఇప్పటికే ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్నారు. మార్చి 9 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఏప్రిల్ 4 నుంచి 15 వరకు తుది విడత జేఈఈ మెయిన్ పరీక్షలు జరగనున్నాయి. తొలి విడత పరీక్షలు రాసిన విద్యార్థులు.. తుది విడత సైతం దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంది. తుది విడత పరీక్షలు ముగిసిన తరువాత ఉత్తమ స్కోర్‌ను పరిగణనలోకి తీసుకుంటారు. అయితే రెండు పరీక్షలు రాయని వారికి ఏ పరీక్షకు హాజరవుతారో.. ఆ పరీక్షలో వచ్చిన స్కోర్‌నే పరిగణనలోకి తీసుకుంటారు.

100 శాతం ఎన్‌టీఏ పర్సంటైల్ స్కోర్ సాధించిన తెలుగు విద్యార్థుల వివరాలు..

**ఏపీకి చెందిన విద్యార్థులు..**

1. షేక్ సూరజ్
2. తోట సాయి కార్తిక్
3. అన్నారెడ్డి వెంకట తనీష్ రెడ్డి

**తెలంగాణకు చెందిన విద్యార్థులు**

1. రిషి శేఖర్ శుక్లా
2. రోహన్ సాయి పబ్బ
3. ముత్తవరపు అనూప్
4. హుండేకర్ విదిత్
5. వెంకట సాయి తేజ మాదినేని
6. శ్రీయాషస్ మోహన్ కల్లూరి
7. తవ్వ దినేష్‌రెడ్డి



## ప్రపంచంలో మూడో అతిపెద్ద హిందూ దేవాలయం నేడు ప్రారంభించనున్న ప్రధాని మోడీ

**అబుదాబి, ఫిబ్రవరి 13:** ప్రపంచంలోనే మూడో అతిపెద్ద హిందూ దేవాలయాన్ని ప్రధానిమోడీ యునైటెడ్ ఎమిరేట్స్‌లో ప్రారంభిస్తున్నారు. స్వామినారాయణ్‌సంస్థాన్ ట్రస్ట్ నిర్మించిన ఈ హిందూ దేవాలయాన్ని ప్రధానిమోడీ బుధవారం ప్రారంభించనున్నారు. సుమారు 700 కోట్ల వ్యయంతో ఈ హిందూ దేవాలయం నిర్మించారు. ప్రధాన దేవాలయంలో స్వామినారాయణ్, అక్షర్‌పురుషోత్తమ్, రాధాకృష్ణ, రామా సీత, లక్ష్మణ, హనుమాన్, శివపార్వతి, గణేశ, కార్తికేయ, పద్మావతి వెంకటేశ్వర, జగన్నాథ్, అయ్యప్పదేవుళ్ల విగ్రహాలున్నాయి. 27 ఎకరాల విస్తీర్ణంలో అబూ మురీఖాహ్‌వద్ద ఈ దేవాలయం నిర్మించారు. షేక్‌జాయెద్ హైవేపైనే అత్యంతప్రతిష్ఠాత్మకంగా నిర్మించారు. మధ్యప్రాచ్యంలో మొట్టమొదటి సాంప్రదాయక హిందూ దేవాలయంగా ఈ మందిరం నిలుస్తోంది. 1997లోనే బిఏపిఎస్ హిందూ మందిర్‌పనులు సంస్థప్రముఖ్ స్వామి మహరాజ్ యుఎఇ పర్యటనలో అంకురార్పణ జరిగింది. 2015లోనే యుఎఇ ప్రభుత్వం మందిర నిర్మాణానికి భూమిని కేటాయించింది. 2018 ఫిబ్రవరిలో బిఏపిఎస్ ప్రతినిధులు షేక్‌మొహ్మద్‌ను, భారత ప్రధాన మంత్రిని అధ్యక్షభవనంలో కలిశారు. ఆ తర్వాత 2018 ఫిబ్రవరి 11వ తేదీ భూమిపూజతో మందిర పనులుప్రారంభం అయ్యాయి. ఈ మందిరం 108 అడుగుల ఎత్తు, 262 అడుగుల పొడవు ఉంటుంది. 180 అడుగుల వెడల్పుతో నిర్మించారు. వివిధ మందిరాలకు డోమ్‌లు, ఏడు శిఖరాలు కూడా ఉన్నాయి. 402 పిల్లర్లు ఉన్నాయి. భారత్‌కు చెందిన శిల్పకళా నిపుణులు చెక్కిన విధంగా ఈమందిరం నిరామయంగించింది. 25వేల ఘనపుటాలను విని యోగించారు. ప్రధానిమోడీ తన రెండురోజుల పర్యటనలో అబుదాబిలోను, దుబాయ్‌లోను ఉంటున్న ప్రవాస భారతీయుల నుద్దేశించి ప్రసంగిస్తారు. అలాగే దుబాయిలోనే జరిగే ప్రపంచ అంతర్జాతీయప్రభుత్వాల సదస్సులో గౌరవ అతిథిగా మోడీ హాజరవుతారు. ప్రధానిహోదాలో మోడీ యుఎఇని సందర్శించడం ఇదిఏడోసారి. దుబాయ్ అధ్యక్షుడు షేక్‌మహ్మద్ బిన్ జాయేద్‌తోపాటు ఇతర ఉపాధ్య క్షులతో కూడా సమావేశం అవుతారు.



మంగళవారం విశాఖలో ఆడుదాం ఆంధ్రా ముంగిపు కారక్రమంలో నక్రీడాకారులతో సీఎం జగన్

# ఆడుదాం ఆంధ్రా.. సక్సెస్

>> ఆటలకు సంబంధించిన ప్రో కబడ్డీ, బ్లాక్ హాక్స్ , వాలీబాల్, ఏపీ ఖోఖో అసోషియేషన్ ,ఏపీ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారంతా 14 మందిని దత్తత తీసుకుని మరింత శిక్షణ ఇచ్చే దిశగా అడుగులు వేస్తామన్నారు.ఈరోజు మనం చేసిన అడుగు ప్రతి ఏడాది జరుగుతుందన్నారు. సచివాలయ పరిధి నుంచి క్రీడలను ప్రోత్సహిస్తూ, వ్యాయామానికి సంబంధించిన వ్యాల్యూస్‌ను, ఆరోగ్యానికి సంబంధించిన అంశాలను మరింతగా ముందుకు తీసుకువెళ్తామన్నారు. వీటి వల్ల మరింత ప్రోత్సాహం ఆటలకు జరగాలన్నారు. మన పిల్లలకు మరింత మంచి జరగాలని మనసారా కోరుకుంటున్నానని సీఎం అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర ఐటీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ , రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని, రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి రోజా , ప్రభుత్వ విప్ ధర్మశ్రీ ,మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ సంఘాలతో సఫలంకాని చర్చలు

>> బేటీని నిర్వహించింది.ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో పెండింగ్‌లో అన్ని సమస్యల పరిష్కారం కోసం ఏపీ ఉద్యో గ సంఘాలు ఆందోళన సన్నద్ధమయ్యాయి. ఉద్యోగులకు ఐఆర్‌పెంపు,డీఎ బకాయిలు,సరండర్ లీవ్‌తో సహా,రిటైర్ట్ ఉద్యోగులకు రావాల్సి న బకాయిలు, ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్ట్ అయిన వెంటనే బెనిపిట్స్‌పై ప్రభుత్వ ఉద్యోగులు సుదీర్ఘకాలం నుంచి ప్రభుత్వంపై డిమాండ్ చేస్తున్నారు.ఇక సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనకు దిగుతామంటున్నారు.తమ సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన దశల వారి చేపట్టి ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిచాయి.ఇందుకు సంబంధించి ప్రత్యక్ష కార్యచరణను వెల్లడించాయి.ఈ నెల 14 నుంచి ప్రత్యక్ష ఆందోళనకు రెడీ అవుతున్నట్లు ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల ఐక్య కార్యచరణ సమితి(జెఏసీ) ప్రభుత్వానికి ఒకరకంగా అల్టిమేటమ్ జారీ చేసింది.ఈ నెల15,16తేదిల్లో భోజన విరామంలో ఆందోళనలు,17న ర్యాలీలు,20న కలెక్టరేట్లు దగ్గర ధర్నాలు చేయనున్నట్లు వెల్లడించారు.ఉద్యోగ సంఘాల నేతలు,అప్పటికి ప్రభుత్వం స్పందించకుంటే ఈ నెల27నచలో విజయవాడకు సిద్ధమని ప్రకటించారు. ప్రభుత్వంతో చర్చలు మంచి వాతావరణంలో జరిగాయని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి మీడియాకు తెలిపారు.డీఏ బకాయిలు, మధ్యంతర భృతిఒ అంశాలపై చర్చించామన్నారు.పీఆర్సీ బకాయిలపై గతంలో షెడ్యూల్ ఇచ్చారని తెలిపారు.ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు చర్చలంశాలపై మాట్లాడుతూ ఉద్యోగులకు ప్రభుత్వం ఎంత బకాయిపడిందో తెలిసిందన్నారు.ప్రభుత్వంతో చర్చలు మంచి వాతావరణంలో జరిగాయని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి మీడియాకు తెలిపారు.డీఏ బకాయిలు,మధ్యంతర భృతిఒఅంశాలపై చర్చించామన్నారు.పీఆర్సీ బకాయిలపై గతంలో షెడ్యూల్ ఇచ్చారని తెలిపారు.ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు చర్చలంశాలపై మాట్లాడుతూ ఉద్యోగులకు ప్రభుత్వం ఎంత బకాయిపడిందో తెలిసిందన్నారు. ఏపీజెఏసీ చైర్మన్ బండి శ్రీనివాసరావు మాట్లాడుతూ జాయింట్ స్టాప్ కౌన్సిల్ కమిటీ సమావేశం ఉద్యోగులను నిరుత్సాహ పరిచిందన్నారు. ఈ నెల14న నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగుల ఆందోళనచేపడ తారన్నారు. ఈ నెల 27న ఛలో విజయవాడ కార్యక్రమం జరుగుతుందన్నారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:13/02/24

DAY - SINGAM SERIES Dr No:226
1st Prize Rs.100000/- 319517
2nd Prize Rs.7000/- 70632
3rd Prize Rs.3500/-
01613 18635 27658 40470 42624
55646 59663 72411 74883 93668
4th Prize Rs.200/-
0162 2784 2927 3192 5019 5645 5655
6694 8071 8542
5th Prize Rs.100/-
1044 1437 3162 3310 3482 3776 4293
5058 5347 9257
6th Prize Rs.50/-
0039 1820 3005 5061 6273 8283 9485
0222 1951 3089 5066 6304 8284 9518
0331 2101 3108 5180 6343 8437 9572
0365 2240 3230 5481 6467 8554 9628
0535 2277 3262 5558 6772 8684 9679
0566 2621 3617 5626 6904 8835 9777
0753 2645 3676 5653 7152 8862 9823
0761 2652 3805 5942 7154 8923 9896
1090 2667 4091 5943 7485 8957 9903
1373 2683 4187 5983 7682 8973 9916
1426 2714 4196 6051 7686 9068
1460 2754 4270 6062 7939 9179
1536 2775 4324 6127 7994 9261
1675 2797 4656 6162 8048 9341
1726 2895 4675 6222 8206 9484

DAY - KUIL SERIES Dr No:226
1st Prize Rs.100000/- 441171
2nd Prize Rs.7000/- 45915
3rd Prize Rs.3500/-
15101 37943 39449 39599 40172
67841 73036 92816 93863 99460
4th Prize Rs.200/-
0222 2648 3379 4076 4802 5473 5808
7966 8481 9655
5th Prize Rs.100/-
0471 1201 2455 2554 2863 3041 3113
3781 5430 5846
6th Prize Rs.50/-
0070 1434 2569 3896 5438 7049 9138
0190 1438 2612 3967 5464 7059 9181
0235 1513 2726 4039 5698 7076 9360
0246 1528 2781 4086 5700 7207 9441
0404 1702 2814 4129 5892 7209 9448
0463 1844 2838 4434 5995 7338 9490
0547 1939 3005 4510 6079 7494 9784
0649 1945 3061 4568 6105 7497 9785
0661 1979 3128 4625 6136 7834 9865
0979 1990 3213 4938 6159 7872 9973
1121 2142 3343 4953 6328 8112
1246 2147 3383 4976 6330 8114
1248 2226 3512 5221 6383 8543
1320 2389 3561 5261 6837 8596
1414 2498 3669 5386 6964 9003

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:13/02/24

DAY - ROSA SERIES Dr No:226
1st Prize Rs.100000/- 978686
2nd Prize Rs.7000/- 08577
3rd Prize Rs.3500/-
01048 35480 41460 65568 70262
71918 72144 80664 93456 96117
4th Prize Rs.200/-
1067 1342 1689 2276 2712 3142 3251
3742 6570 7024
5th Prize Rs.100/-
1268 2165 3103 4813 4960 5231 5451
5656 6188 8813
6th Prize Rs.50/-
0074 1933 3477 4361 5441 7288 8545
0393 2119 3495 4370 5543 7353 8630
0450 2219 3507 4434 5547 7544 8666
0574 2408 3539 4526 5640 7560 8783
0603 2492 3585 4608 5686 7714 8829
0653 2644 3623 4779 5691 7798 9077
0734 2868 3633 4820 5869 7899 9305
0951 2929 3642 4882 6337 8084 9349
0963 2936 3736 4920 6340 8148 9429
1041 3166 3820 5188 6431 8155 9806
1137 3183 3870 5201 6496 8158
1488 3207 3883 5211 6729 8183
1735 3396 3981 5262 6991 8345
1884 3449 4017 5364 7053 8418
1900 3469 4124 5387 7256 8542

DAY - DEAR SERIES Dr No:226
1st Prize Rs.100000/- 547399
2nd Prize Rs.7000/- 89260
3rd Prize Rs.3500/-
06529 13718 19597 22175 35177
38222 48596 58398 73663 84659
4th Prize Rs.200/-
0129 1313 1687 2566 2814 4445 5158
5344 8133 9359
5th Prize Rs.100/-
0005 0024 1870 1947 3268 5095 9228
9743 9812 9866
6th Prize Rs.50/-
0107 1441 3063 4715 5994 7900 9235
0140 1536 3110 4733 6025 7972 9358
0266 1606 3129 4791 6168 8029 9399
0292 1742 3283 5004 6188 8094 9451
0579 2049 3417 5035 6223 8152 9607
0592 2078 3660 5242 6288 8183 9663
0627 2188 3799 5307 6356 8255 9682
0633 2203 4005 5598 6498 8444 9797
0651 2307 4174 5606 6688 8499 9858
0656 2491 4225 5619 6808 8705 9948
0719 2535 4320 5701 6840 8949
0961 2654 4322 5768 7236 8969
1033 2699 4337 5778 7321 8991
1230 2705 4401 5871 7461 9109
1238 2784 4510 5907 7766 9163

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:13/02/24

DAY - THANGAM SERIES Dr No:226
1st Prize Rs.100000/- 136322
2nd Prize Rs.7000/- 37396
3rd Prize Rs.3500/-
06411 12401 13377 33478 55084
56698 72596 75075 80666 82901
4th Prize Rs.200/-
0902 2753 2886 2953 3270 5864 6264
6367 6483 9326
5th Prize Rs.100/-
0060 1717 3109 3647 4944 7222 8093
8835 9189 9248
6th Prize Rs.50/-
0121 1198 2342 4591 6848 7718 9139
0131 1237 2550 4719 6953 7822 9145
0208 1282 2629 4752 6997 8177 9173
0280 1423 2861 4880 7043 8246 9213
0324 1430 3281 4923 7094 8324 9323
0440 1654 3700 5105 7121 8406 9412
0461 1672 3733 5116 7150 8489 9567
0465 1711 3769 5333 7157 8493 9753
0596 1765 3889 5480 7179 8634 9883
0780 1836 3955 5640 7241 8775 9984
0827 1897 3995 5731 7295 8831
0895 2056 3996 5832 7349 8915
0918 2090 4019 5846 7648 8942
0947 2158 4245 5937 7652 8965
1159 2198 4487 6078 7708 9028

DAY - VAIRAM SERIES Dr No:85
1st Prize Rs.50000/- 824459
2nd Prize Rs.7000/- 84849
3rd Prize Rs.3500/-
04326 07522 08407 17634 50738
61808 69833 76559 80057 94286
4th Prize Rs.200/-
0769 1741 2072 3443 4038 5682 6189
6931 7211 7606
5th Prize Rs.100/-
0203 1107 1142 2676 7691 8749 9218
9289 9378 9465
6th Prize Rs.50/-
0162 1924 3053 4463 5729 6768 9024
0216 1935 3105 4485 5777 6787 9104
0383 2018 3344 4726 5824 6799 9225
0536 2210 3369 4783 5999 7282 9338
0650 2215 3397 4827 6030 7831 9339
0719 2354 3603 4883 6070 7858 9698
0885 2475 3659 4908 6135 7880 9756
0973 2490 3749 4934 6155 7905 9795
0976 2570 3794 5099 6196 7947 9942
1039 2720 3940 5193 6234 7956 9996
1061 2731 4085 5268 6325 8152
1100 2909 4150 5388 6381 8265
1191 2951 4250 5580 6439 8449
1504 2966 4312 5665 6515 8525
1821 3049 4392 5717 6540 8933

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:13/02/24

DAY - NALLANERAM SERIES Dr No:226
1st Prize Rs.50000/- 233385
2nd Prize Rs.7000/- 51690
3rd Prize Rs.3500/-
03648 06853 23061 23890 51462
58842 61564 63612 69951 84083
4th Prize Rs.200/-
0770 0926 3594 5069 5176 5782 6064
6588 7778 8432
5th Prize Rs.100/-
1194 1644 2778 3134 4295 4555 5354
6918 9591 9648
6th Prize Rs.50/-
0023 1874 3344 5115 6258 7823 9316
0160 1940 3369 5268 6341 8037 9317
0440 1990 3397 5431 6487 8059 9380
0458 2007 3427 5550 6580 8113 9521
0522 2437 3448 5589 6584 8141 9564
0685 2464 3537 5645 6599 8154 9685
0863 2622 3685 5754 6751 8249 9695
1066 2767 3743 5785 6933 8498 9749
1115 2794 3847 5797 7006 8545 9934
1219 2907 3929 5822 7179 8625 9935
1597 2925 4189 5924 7300 8776
1686 3096 4803 6108 7387 8838
1785 3211 4836 6124 7430 8888
1833 3238 4984 6194 7750 8993
1857 3323 5107 6219 7792 9221

DAY - MANI SERIES Dr No:85
1st Prize Rs.50000/- 719386
2nd Prize Rs.7000/- 21930
3rd Prize Rs.3500/-
08536 14739 18354 39617 48231
59331 60619 74729 88944 92194
4th Prize Rs.200/-
0057 0600 0755 3268 3328 3957 4797
5001 6177 7663
5th Prize Rs.100/-
0098 0594 1125 2504 2667 7425 7580
8344 8819 9570
6th Prize Rs.50/-
0127 1383 3399 4540 6025 7265 9047
0142 1420 3476 4649 6231 7638 9085
0233 1509 3573 4707 6283 7699 9229
0294 1680 3575 4735 6365 7919 9234
0596 1716 3595 4814 6386 7967 9274
0632 1717 3726 4933 6523 8004 9592
0729 1753 3799 5081 6529 8148 9813
0774 1996 3924 5106 6657 8396 9831
0863 2332 3967 5174 6690 8514 9864
0899 2355 4024 5178 6734 8679 9892
0986 2361 4070 5197 6793 8702
1204 2396 4285 5285 6852 8840
1256 2760 4361 5860 6853 8890
1359 2858 4415 5942 6998 8962
1381 2984 4468 6024 7204 8987

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:13/02/24

DAY - KUMARAN SERIES Dr No:226
1st Prize Rs.50000/- 638540
2nd Prize Rs.7000/- 53572
3rd Prize Rs.3500/-
19140 24262 26608 28428 60602
63409 69132 79379 93748 94064
4th Prize Rs.200/-
2463 4207 5399 6182 6307 6959 7763
8108 9619 9620
5th Prize Rs.100/-
3867 4381 4663 4850 4993 6043 6251
8092 8889 9225
6th Prize Rs.50/-
0004 1630 3452 4399 5602 6462 8498
0112 1638 3453 4516 5676 6539 8695
0445 1657 3477 4532 5678 6789 8750
0448 2177 3486 4617 5698 6792 8827
0643 2224 3490 4619 5709 6838 9033
0783 2394 3506 4679 5839 6925 9400
0971 2476 3537 4681 5935 6970 9573
1027 2569 3709 4700 6031 7152 9709
1132 2879 3726 4728 6042 7192 9765
1137 2892 3837 4780 6044 7492 9942
1213 3105 3838 4822 6067 7568
1304 3164 3843 5186 6072 7671
1313 3274 3896 5259 6203 7715
1447 3358 4315 5389 6211 8178
1495 3423 4396 5583 6450 8276

DAY - VISHNU SERIES Dr No:226
1st Prize Rs.50000/- 836219
2nd Prize Rs.7000/- 53735
3rd Prize Rs.3500/-
12105 12139 14583 21758 77649
81012 81312 83956 84799 98452
4th Prize Rs.200/-
0867 1035 1155 1360 2571 3424 6534
6981 9554 9748
5th Prize Rs.100/-
1694 1782 2516 3880 4325 4592 4674
6765 8742 9101
6th Prize Rs.50/-
0118 1764 3197 4771 6482 7687 8828
0225 1811 3299 5064 6520 7947 8839
0444 1843 3639 5691 6805 8027 8874
0712 1977 3663 5750 6838 8161 9142
0733 1990 4054 5799 6841 8298 9250
0825 2002 4186 5820 6931 8389 9341
0877 2290 4300 5951 6972 8395 9384
1228 2363 4303 5978 7060 8414 9655
1277 2398 4328 6014 7171 8478 9669
1324 2467 4359 6027 7310 8514 9800
1634 2570 4384 6166 7326 8642
1656 2628 4403 6299 7424 8645
1662 2651 4469 6300 7425 8671
1711 2847 4615 6451 7442 8693
1721 2937 4638 6464 7491 8721

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:13/02/24

SWARNALAXMI SERIES Dr No:226
1st Prize Rs.50000/- 169135
2nd Prize Rs.7000/- 71116
3rd Prize Rs.3500/-
14707 25676 36962 47428 58603
69532 71686 82627 93149 93603
4th Prize Rs.200/-
1400 1881 2751 3363 3633 4154 7333
7524 8989 9337
5th Prize Rs.100/-
1059 1316 2856 5246 7058 7227 7749
8137 8287 8292
6th Prize Rs.50/-
0054 1190 2670 3898 5618 7254 9346
0079 1212 2681 4161 5731 7325 9373
0083 1714 2819 4173 5778 7484 9481
0293 1745 2975 4192 5928 7494 9513
0442 1820 2980 4262 5945 7812 9550
0562 1848 2997 4370 5961 8007 9645
0581 1931 3058 4505 5988 8053 9723
0597 1945 3163 4557 6048 8381 9922
0680 1951 3183 4708 6446 8604 9953
0744 2305 3254 4872 6622 8621 9959
0759 2311 3352 4905 6661 8690
0769 2443 3353 4972 6682 8860
0929 2506 3468 5110 6952 8916
0966 2555 3789 5165 7043 8991
1070 2665 3842 5575 7251 9211

DAY - LION SERIES Dr No:85
1st Prize Rs.50000/- 824817
2nd Prize Rs.7000/- 68146
3rd Prize Rs.3500/-
13686 24542 35787 46803 57607
68987 79662 81319 81994 92829
4th Prize Rs.200/-
0687 1055 1757 2055 3345 3725 4100
5511 7126 8405
5th Prize Rs.100/-
0576 1629 3532 4102 4522 5597 5924
6558 7548 9542
6th Prize Rs.50/-
0162 1236 2290 3943 5619 7782 8775
0228 1238 2538 4035 5628 7853 8827
0371 1364 2628 4109 5702 7860 8935
0431 1390 2726 4123 5907 7874 9146
0669 1403 2864 4392 6040 8015 9356
0703 1640 2936 4435 6276 8117 9700
0867 1660 2980 4465 6348 8159 9790
0956 1675 3117 4502 6387 8168 9870
1000 1760 3237 4681 6436 8171 9891
1001 1984 3307 5052 6547 8197 9938
1020 2089 3557 5175 6706 8259
1090 2111 3558 5252 6793 8368
1130 2176 3592 5257 6986 8398
1162 2208 3729 5424 7267 8420
1180 2218 3855 5603 7605 8458

## రేపు సీఎం జగన్ కర్నూలు,గుంటూరు జిల్లాల్లో పర్యటన

**విజయవాడ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి :** సీఎం శ్రీ వైఎస్ జగన్ ఈ నెల 15న కర్నూలు, గుంటూరు జిల్లాల్లో పర్యటించనున్నారు. కర్నూలులో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్న కేశవరెడ్డి మనవడి వివాహానికి హాజరుకానున్న సీఎం, గుంటూరు జిల్లా ఫిరంగిపురంలో వలంటీర్ల అభినందన సభలో పాల్గొననున్న ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ ఉదయం 9.30 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి కర్నూలు చేరుకుంటారు, అక్కడ బళ్ళారి రోడ్‌లోనే ఫంక్షన్ హాల్‌లో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి మనవడి వివాహానికి హాజరుకానున్న సీఎం, అనంతరం మధ్యాహ్నం తాడేపల్లి చేరుకుంటారు. ఆ తర్వాత మధ్యాహ్నం 2.40గంటలకు తాడేపల్లి నుంచి బయలుదేరి ఫిరంగిపురంమండలం రేపూడిలో వలంటీర్ల అభినందనసభలో పాల్గొననున్న ముఖ్యమంత్రి అనంతరం తాడేపల్లి చేరుకుంటారు.

## సీఎం నివాసం ముట్టడికి ఎబివిపి యత్నం, ఉద్రిక్తత

**విజయవాడ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలో 25వేల టీచరు పోస్టులు భర్తీ చేసే విధంగా మెగా డీఎస్సీ ప్రకటించాలంటూ ఏబీవీపీ కార్యకర్తలు మంగళవారం తాడేపల్లిలో సీఎం జగన్ నివాసాన్ని ముట్టడించే ప్రయత్నం చేసారు. వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.మినీ డీఎస్సీ వద్దు మెగా డీఎస్సీ కావాలి అనే నివాదంతో వారు ఛలో తాడేపల్లి పేరిట ఆందోళనకుదిగారు. ఈ సందర్భంగా వారు నిరుద్యోగులను సీఎం జగన్ మోసం చేశారని వారు మండిపడ్డారు. సీఎం నివాసం ముట్టడి సందర్భంగా విద్యార్థి నేతలు ఒక్కసారిగా దూసుకువచ్చారు. వారిని పోలీసులు అడ్డుకున్నారు. వారిని అక్కడ్నించి మంగళగిరి పీఎస్ కు తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. పలువురు విద్యార్థు నేతలు పోలీసులకు దొరక్కుండా తప్పించుకున్నారు. దొరికిన వాళ్లను ఓ వాహనంలోకి ఎక్కించితరలించారు. ఈ క్రమంలో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. ఈ ముట్టడి యత్నంలో పాల్గొన్న విద్యార్థి నేతలను అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్లకు తరలించారు.తమ ఆందోళన క్రమంలో పోలీసులుదుర్మార్గంగా వ్యవహరించారని విద్యార్థి సంఘ నాయకులు ఆరోపించారు. పోలీసుల దాడిలో పలువురు విద్యార్థి నేతలకు గాయాలైనట్టు వారు వెల్లడించారు.ఇందుకు సీఎం జగన్ బాధ్యత వహించాలన్నారు.

# కృష్ణా ట్రిబ్యునల్ విధి విధానాలపై విచారణ మార్చి13కు వాయిదా

**విజయువాడ,ఫి బ్రవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీ కోసం కృష్ణా ట్రిబ్యునల్-2కు విధివిధా నాలను ప్రతిపాదిస్తూ కేంద్ర ప్రభుత్వం గత అక్టోబరులో ఇచ్చిన నోటిఫికేషన్‌ను నూతన విధానాలపై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది.కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఈ నోటిఫికేషన్‌ను ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు మార్చి 13కు వాయిదా వేసింది.దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కేవీ విశ్వనాధన్‌లతో కూడిన ధర్మాసనం ఈఉత్తర్వులు ఇచ్చింది.ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌లో ట్రిబ్యునల్-2 నూతన విధివిధానాలను తీవ్రంగా ఆక్షేపించింది.ఈనిబంధనలు మన రాష్ట్ర ప్రయోజనాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని ఏపీ ప్రభుత్వం తన పిటిషన్‌లో స్పష్టం చేసింది.



## జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో తిరుమల విద్యార్థుల జయకేతనం

### తిరుమల చైర్మన్ నున్న తిరుమలరావు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా జనవరి నెలలో నిర్వహించిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని తిరుమల ఐఐటి అండ్‌మెడికల్ అకాడమీ విద్యార్థులు ఆల్ ఇండియా అత్యుత్తమ ఫలితాలు సాధించారని తిరుమల విద్యా సంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు. ముగ్గురు విద్యార్థులు యు.సుధీర్, ఎన్.యశ్వంత్, ఎం.జివి మహేష్ 99.99 పర్సంటైల్ సాధించారని, 99.90 పర్సంటైల్ పైన 14 మంది, 99.0 పర్సంటైల్ పైన 158 మంది, 98పర్సంటైల్ పైన 282 మంది, 95 పర్సంటైల్ పైన 606 మంది, 90 పర్సంటైల్ పైన 1022 మంది సాధించారని ఆయన తెలిపారు. 950 మంది పైన విద్యార్థులు తమపర్సంటైల్ స్కోరులతో ఎన్ఐటి మరియు ఐఐటిలలో సీట్లు సాధించగలరని తిరుమలరావు తెలిపారు. అత్యుత్తమ స్కోర్లను సాధించిన విద్యార్థులను అకడమిక్ డైరెక్టర్ జి.సతీష్‌బాబు, ప్రిన్సిపాల్ వి.శ్రీహరిలతో కలిసి ఆయన అభినందించారు.

# సౌరవిద్యుత్‌కు భారీ ప్రోత్సాహకాలు

## పీఎం సూర్యఘర్ బిజిలివిముక్త్ పథకంప్రారంభించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** దేశంలో సౌరవిద్యుత్‌నుప్రోత్సహించడంతోపాటు సుస్థిర ప్రగతిని సాధించేందుకుప్రధాని మోడీ మంగళవారం కొత్త పథకాన్ని ప్రారంభించారు. పిఎంసూర్యఘర్‌ముఫ్త్ బిజిలి యోజన పథకం ప్రారంబిస్తూ దీనివల్ల కోటి కుటుంబాలకు 300 యూనిట్లవరకూ మేలు జరుగుతుందని ప్రకటించారు. ఈ ప్రాజెక్టుకు సుమారు 75 వేల కోట్లు అవసరం అవుతాయని కూడా ప్రకటించారు. సుస్థిర అభివృద్ధి, ప్రజల జీవనశైలిలో సులభతర మార్పులు తెచ్చేందుకుగాను పిఎం సూర్యఘర్‌ముఫ్త్‌బిజిలి యోజన పథకం ప్రారంభిస్తున్నామని, ఈ పథకం కింద 75 వేలకోట్లు వ్యయంచేస్తున్నట్లుతెలిపారు. అంతేకాకుండా ఈపథకంద్వారా 300 యూనిట్లవరకూ ఉచిత విద్యుత్తును ప్రతినెలా కోటి కుటుంబాలకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. ఆశాజనకంగా సబ్సిడీలు కూడా ఇందుకు సంబంధించి నేరుగాప్రజల బ్యాంకు ఖాతాలకే జమ అవుతాయని, అంతేకాకుండా అత్యంత తక్కువ వడ్డీకే బానయంకురుణాలుకూడా అందుతాయని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈపథకం వల్ల ఎవ్వరికీ వ్యయభారం ఉండదని మోడీ అన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 14-02-2024, బుధవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్లపక్షం
పంచమి మ.12.10, రేవతి ఉ.10.42
వ.తె.5.38-7.09
దు.మ.12.07-12.53, ధనిష్ట కార్తె
శుభసమయం ఉ.9.30-10.10
రాహుకాలం-మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** మీ మాటకు విలువ పెరుగుతుంది. ముఖ్యమైన వ్యవహారాలలో పురోగతి సాధిస్తారు.

**వృషభం :** బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. నూతన పరిచయాలు పెరుగుతాయి.

**మిథునం :** పనులలో ఆటంకాలు ఎదురైన సన్నిహితుల సాయంతో పూర్తి చేస్తారు. దైవదర్శనం.

**కర్కాటకం :** దూర ప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకొంటారు. ఉద్యోగులకు అనుకూలంగా ఉంది.

**సింహం :** ఆరోగ్యం, వాహనాల విషయాల్లో నిర్లక్ష్యం తగదు. మానసిక ప్రశాంతత పొందుతారు.

**కన్య :** ఆర్థిక పరిస్థితులు అంతంతమాత్రంగా వుంటాయి. పనుల్లో జాప్యం జరుగుతుంది.

**తుల :** బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు.

**వృశ్చికం :** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సోదరుల నుండి శుభవార్తలు వింటారు.

**ధనుస్సు :** దూర ప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి. భూ, గృహ యోగాలు పొందుతారు.

**మకరం :** ఆర్థిక ప్రగతి సాధిస్తారు. మీ మాటకు పలుకుబడి పెరుగుతుంది. వాహనయోగం.

**కుంభం :** ముఖ్య నిర్ణయాలలో జీవితభాగస్వామి సలహాలు తీసుకొంటారు. వస్తు కొనుగోలు.

**మీనం :** వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. ఉద్యోగులకు, స్వల్ప స్థాన చలనం వుండును.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో., హైదరాబాద్



# 18న రాప్తాడులో జరిగే సిద్ధం సభలో ఎన్నికల మేనిఫెస్టో విడుదల

**- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి**

**అనంతపురం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త బ్యూరో**
అనంతపురం జిల్లా రాప్తాడులో ఈనెల 18వ తేది రాయలసీమ జిల్లాల పార్టీ క్యాడర్‌తో సిద్ధం సభను భారీ ఎత్తున నిర్వహిస్తున్నామని, ఈ సభలో రాబోయే ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు, నాయకులకు అనుసరించాల్సిన వ్యూహంపై సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దిశా నిర్దేశం చేయనున్నాడని రాష్ట్ర విద్యుత్ అటవీ భూ గర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వెల్లడించారు. ఈ సభలో ఎన్నికల మేనిఫెస్టోను కూడా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించి ప్రజలకు ఏం చేయబోతున్నారు అన్నది ప్రకటిస్తారని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో టిడిపి పతనం మొదలైందని, తెలంగాణలో ప్రస్తుతం జరుగుతున్న శాసనసభ సమావేశాలు చర్చ చూస్తే రాష్ట్రం కోసం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఏం పాటుపడ్డాడు అన్నది తేటతెల్లమవుతుంది అన్నారు. మంగళవారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సీఎం టూర్ కోఆర్డినేటర్ తలసిల రఘురాం, జిల్లా ఎమ్మెల్యేలు, ఇతర వైసీపీ నేతలతో కలిసి రాప్తాడు వద్ద ఆటోనగర్ ప్రాంతంలో సిద్ధం సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. రాయలసీమ జిల్లాల సిద్ధం సభ ఈ నెల 18న రాప్తాడులో నిర్వహిస్తాం. ఏర్పాట్లు దాదాపుగా పూర్తి అయ్యాయి. భారీగా పార్టీ క్యాడర్, నాయకులు ఈ కార్యక్రమంకు హాజరవుతారు. ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు, ఎంపిలు ఈ సభను విజయవంతం చేయాలని కోరుతున్నాను అని మంత్రి వెల్లడించారు. సీఎం వైఎస్.జగన్ పట్టుదలతో రాష్ట్ర అవసరాల మేరకు పని చేస్తున్నారు. రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎంత నీరు నిలబెట్టారో, సీఎం వైఎస్ జగన్ దానికి రెట్టింపు నిలబెట్టారు. టిడిపి ఏమి చేసింది అని చెప్పుకునే పరిస్థితిలో కూడా లేదు. షర్మిల టిడిపి అజెండాలో భాగంగా పని చేస్తున్నారు అని మంత్రి ఆరోపించారు. అందరూ ఏకం అవుతారని మొదటి నుంచి చెప్తున్నాం. సీఎం వైఎస్.జగన్ ఎప్పుడూ సింగిల్ గానే వస్తారు. టిడిపి నమోదు చేసిన దొంగ ఓట్ల వల్ల గతంలో మేము కొన్ని సీట్లు ఓడిపోయాం.. మేము ఎలాంటి ఓటర్ నమోదులు చేయలేదు. అధికారులను బ్లాక్‌మెయిల్ చేసే లక్షణం టిడిపి అధినేత చంద్రబాబుది అని ఆయన ఆరోపించారు. విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, శంకర్‌నారాయణ, గుంతకల్లు వెంకటరామిరెడ్డి, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, అనంతపురం మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సూర్యజయంతికి సప్తగిరులు సిద్ధం

## - ఒకేరోజు ఏడువాహనాలపై శ్రీవారి కటాక్షం
## -ప్రత్యేక దర్శనాలు రద్దు-15నుండి 17వరకు సర్వదర్శన టైమ్‌స్లాట్ రద్దు

**తిరుమల,ఫిబ్రవరి 13ప్రభాతవార్తప్రతినిధి:**
కలియుగవైకుంఠం తిరుమలలో 16వతేదీ శుక్రవారం సూర్యజయంతి(రథసప్తమి) వేడుకలు అంగరంగవైభవంగా జరగనున్నాయి. ఉదయం 5.30గంటల నుండి రాత్రి 9గంటల వరకు ఒకేరోజు ఏడువాహనాలపై ఏడుకొండలదేవుడు భక్తులకు దర్శనమివ్వనున్నాడు. ఈ సందర్భంగా



తిరుమల ఆలయంలో జరిగే అన్ని ఆర్జితసేవలు, ప్రత్యేక ప్రవేశ దర్శనాలతోబాటు సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు కూడా టిటిడి రద్దుచేసింది. దర్శన స్లాట్లను పాటించని భక్తులకు వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్‌ద్వారా అనుమతించి దర్శనం కల్పించనున్నారు. 16వతేదీ రథసప్తమి పర్వదినం ఏర్పాట్లు, భక్తులకు సౌకర్యాలు, భద్రత అంశాలపై మంగళవారం ఉదయం టిటిడి సివిఎస్ఒ నరసింహకిశోర్, తిరుపతి జిల్లా ఎస్పి మల్లికాగార్గ్, విజిలెన్స్,పోలీసు విభాగాల అధికారులు ఆలయం ముందు, మాఢవీధులను పరిశీలించారు. తిరుమలలో ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని, పార్కింగ్ ప్రదేశాలకు సూచిక బోర్డులు ఏర్పాటుచేయాలని సూచించారు. భక్తులకు ఉదయం నుండిరాత్రి వరకు ఎండకు ఇబ్బందులు కలగకుండా మాఢవీధుల్లో అవసరమైన ప్రాంతాల్లో షెడ్లు ఏర్పాటు చేశారు. కూల్‌పెయింటింగ్ వేశారు. ఆకట్టుకునేలా రంగవల్లులు తీర్చిదిద్దారు. గ్యాలరీల్లో వేచివున్న భక్తులకు నిరంతరాయంగా సాంబారు అన్నం, పెరుగుఅన్నం, పులిహోర,పొంగలి అన్నప్రసాదాలు, మజ్జిగ,టీ,కాఫీ, పాలు పంపిణీచేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

**-ప్రత్యేక దర్శనాలు రద్దు:** 16వతేదీ శుక్రవారం కావడంతో శ్రీవేంకటేశ్వరస్వామి మూలవిరాట్టుకు అభిషేకసేవ నిర్వహించిన అనంతరం మిగిలిన అన్ని సేవలను రద్దుచేశారు. ఆ రోజు ఉదయం ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులకు మాత్రమే బ్రేక్ దర్శనం ఉంటుంది. వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేక దర్శనాలు రద్దుచేశారు. తిరుమలకు అశేష సంఖ్యలో విచ్చేసే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని 15వతేదీ నుండి 17వరకు తిరుపతిలోని కౌంటర్లలో సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు జారీని నిలుపుదలచేశారు. 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం భక్తులు నిర్ధేశించిన టైమ్‌స్లాట్లు పాటించలేని భక్తులు టోకెన్‌లేని భక్తులతో కలిపి వైకుంఠమ్ 2ద్వారా దర్శనానికి పంపుతారు. భక్తులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

**- ఉదయం నుండి రాత్రి వరకు వాహనసేవలు:** శుక్రవారం తిరుమలలో ఏడువాహనసేవలు జరుగుతాయి.ఉదయం 5.30గంటలకు తొలివాహనంగా సూర్యప్రభవాహనం మొదలై ఉదయం 8గంటల వరకు మాఢవీధుల్లో ఊరేగనుంది. ఉదయం 9గంటల నుండి 10గంటల వరకు చిన్నశేషవాహనం, ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు గరుడవాహనం, మధ్యాహ్నం 1నుండి 2గంటల వరకు హనుమంత వాహనం, మధ్యాహ్నం 2గంటల నుండి 3గంటల వరకు చక్రస్నాన మహోత్సవం, సాయంత్రం 4గంటల నుండి 5గంటల వరకు కల్పవృక్ష వాహనం, సాయంత్రం 6గంటల నుండి 7గంటల వరకు సర్వభూపాల వాహనం, రాత్రి 8గంటల నుండి 9గంటల వరకు చంద్రప్రభవాహనసేవలు ఆలయ మాఢవీధుల్లో స్వామివారు అధిరోహించి ఊరేగనున్నారు.

# రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు యధాతథం

## రైల్వేకి మాత్రమే రూ.100కోట్లు పెంపు
## వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా

**ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ గౌరవాధ్యక్షుడు జస్టిస్ నాగార్జునరెడ్డి**



**తిరుపతిరూరల్, ఫిబ్రవరి13 ప్రభాతవార్త:** రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంచలేదని, రైల్వేకి మినహా విద్యుత్ ఛార్జీలు యధావిధంగానే ఉంటాయని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ గౌరవాధ్యక్షుడు జస్టిస్ సి.వి.నాగార్జునరెడ్డి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రి సిటీ రెగ్యులేటరీ కమిషన్ 19వ రాష్ట్ర సలహా సంఘ (ఎస్ఎసి) సమావేశం మంగళవారం తిరుపతి కార్పొరేట్ కార్యాలయములో జరిగింది. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్ఎసి గౌరవ అధ్యక్షుడు జస్టిస్ నాగా ర్జునరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని మూడు విద్యుత్ డిస్కమ్‌లకు సంబంధించి 2023-2024 వార్షిక ఆదాయ నివేదికను సమర్పించినట్లు తెలిపారు. ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరికమీషన్‌కు సండించినటారీఫ్, ఏ.పి.ట్రాన్స్‌కో,ట్రాన్స్ మిషన్ ప్రతిపాదనలను సమర్పించినట్లుతెలిపారు.జనవరి-29 నుండి ఫిబ్రవరి-01 వరకు ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరిపై బహిరంగ విచారణ చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రం నలుమూల నుండి అభ్యంతరానుల, సూచనలను స్వీకరించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ 19వ రాష్ట్ర సలహా సంఘ (ఎస్ఎసి) సమావేశంలో మేనేజింగ్ డైరెక్టర్లు, ఎక్స్ అఫీషియో సభ్యులు, అధికారులుపాల్గొని,విద్యుత్‌టారీఫ్‌లపైకులంకశంగాచర్చలుజరిపినట్లు తెలిపారు. 2024-2025 వార్షిక సంవత్సరములో రైల్వేకి మాత్రమే అదనంగా రూ.100 కోట్లు రుపాయాల విద్యుత్ చార్జీలు పెంచడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రజానీకంపై విద్యుత్ భారం ఉండదని, గతంలో ఉన్నవిధంగా విద్యుత్ ఛార్జీలు ఉంటాయే తప్ప, అదనంగా ఉండవని స్పష్టం చేసారు. రాష్ట్ర రైతాంగానికి నిరంతరాయంగా 9గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఆయా డిస్కమ్‌ల పరిధిలలో విద్యుత్ అధికారుల పర్యవేక్షణ ఉంటుందన్నారు.విద్యుత్ ఓవర్‌లోడ్ సమస్యను పరిష్కరిస్తామనితెలిపారు.చట్టబద్ధంగానేవిద్యుత్ ఛార్జీలు విధించడం జరుగు తుందని, ఇతరత్రాల పేరుతో అదనంగా ఛార్జీలు వసూలు చేయబడవన్నారు. ఈ సమావేశంలో రామ్‌సింగ్, పి.వెంకటరామారెడ్డి పాల్గొన్నారు.

# మంత్రాల నెపంతో తల్లి కొడుకుల దారుణ హత్య

**గూడూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త** మంత్రాల నెపంతో ఓ యువకుడు ఇద్దరిని పట్ట పగలే నడి రోడ్డుపై దారుణంగా హత్య చేసిన సంఘటన మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో మంగళవారం జరిగింది. ఈ సంఘటనలో మండలంలోని బొల్లెపెల్లి గ్రామానికి చెందిన తల్లి కొడుకులు ఆలకుంట సమ్మక్క (60), ఆలకుంట సమ్మయ్య (40) అక్కడికక్కడే మృతి చెందారు. బొల్లెపెల్లి గ్రామానికి చెందిన శివరాత్రి కుమారస్వామి అనే యువకుడు ఇనుప రాడ్‌తో వీరిపై దాడి చేసి కొట్టడంతో తీవ్ర గాయాలై వారు మృతి చెందారు. సంఘటనా స్థలానికి చేరిన స్థానికులు వెంటనే కుమారస్వామిని పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. తమ ఇంటి పక్కనే ఉండే సమ్మక్క కుటుంబం మంత్రాలు చేయడం వల్ల తన భార్య ఆరోగ్య పరిస్థితి బాగుండడం లేదంటూ నిందితుడు కుమారస్వామి గత కొన్ని సంవత్సరాలుగా వీరి వెంట పడుతున్నాడు. కుమారస్వామి నుండి తమకు ప్రాణహాని ఉందని ఇటీవల సమ్మక్క కుటుంబ సభ్యులు స్థానిక పోలీసులకు కూడా ఫిర్యాదు చేసారు. కాగా మంగళవారం మరో మారు గూడూరు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి వస్తున్న సమ్మక్క కుటుంబ సభ్యులను బస్టాండ్ లో రోడ్డుపైనే అడ్డగించిన కుమారస్వామి వారిపై ఇనుపరాడ్‌తో దాడి చేసాడు. ఈ ఘటనలో సమ్మక్కతో పాటు ఆమె కుమారుడు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు.

# తిరుమల సమాచారం

## భక్తులు సాఫీగా మాఢవీధుల్లోకి వచ్చేలా చూడాలి

- ఏర్పాట్లు పరిశీలించిన ఎస్‌పి మల్లికాగర్గ్



**తిరుమల,ఫిబ్రవరి 13ప్రభాతవార్తప్రతినిధి**
దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి వైభవంగా జరగనున్న ఒకరోజు అర్ధబ్రహ్మోత్సవమ్ పర్వదినాన వాహనసేవలు వీక్షణకు విచ్చేసే భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని తిరుపతి జిల్లా ఎస్పి మల్లికాగార్గ్ సూచించారు. భక్తులు మాఢవీధుల్లోని గ్యాలరీల్లోకి సాఫీగా చేరుకునేలా చూడాలని, ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు.పార్కింగ్ ప్రదేశాలకు సూచిక బోర్డులు ఏర్పాటుచేయాలన్నారు. మినీబ్రహ్మోత్సవమ్ పురస్కరించుకుని శుక్రవారం నాటి ఏర్పాట్లు, సౌకర్యాలపై మంగళవారం సాయంత్రం టిటిడి సివిఎస్ఒ నరసింహకిశోర్, తిరుపతి జిల్లా ఎస్పి మల్లికాగార్గ్, విఎస్ఒ నందకిశోర్, తిరుమల సిఐలు విజయకుమార్, సత్యనారాయణ, ఏవిఎస్ఒ సాయిగిరిధర్, విజిలెన్స్ సిబ్బందితో కలసి తిరుమలలో ఆలయ మాఢవీధులను పరిశీలించారు. వాహనసేవల వీక్షణకు భక్తులు గ్యాలరీల్లోకి వెళ్ళేందుకు తిరిగి వెలుపలకు వెళ్ళేందుకు మార్గాలు సుగమంగా ఉండాలన్నారు.

## ప్రజలపై వెంకన్న ఆశీస్సులుండాలి

**- మాజీ సిఎస్ సుబ్రమణ్యం**



**తిరుమల,ఫిబ్రవరి 13ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు తెలుగుప్రజలపై ఉండాలని మాజీ సిఎస్ ఎల్‌వి సుబ్రమణ్యం ఆకాంక్షించారు. మంగళవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# కార్యకర్తలకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుంది :నారా భువనేశ్వరీ

## మృతుల కుటుంబాలకు రూ.3 లక్షల ఆర్ధిక సహాయం

**శ్రీసత్యసాయిజిల్లా, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, వారి కుటుంబాలకు పార్టీ ఎళ్ళ వేళలా అండగా ఉంటుందని నారా భువనేశ్వరీ పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరీ చేపట్టిన నిజం గెలవాలి



కార్యక్రమంలో భాగంగా మంగళవారం శ్రీసత్యసాయి జిల్లాలోని పుట్టపర్తి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున సాగింది. ఉదయం శ్రీసత్యసాయి విమానాశ్రయం చేరుకున్న ఆమెకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. అటు పిమ్మట పుట్టపర్తి మండలంలోని నిడుమామిడి పంచాయతీ గాజులపల్లి గ్రామంలో అక్టోబర్ 1, 2023న చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను తట్టుకోలేక గుండెపోటుతో మృతి చెందిన మునిమడుగు బాబాయ్య కుటుంబాన్ని పరామర్శించారు. దారి వెంబడి ఆమెకు మహిళలు మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఆ గ్రామానికి చేరుకున్న ఆమె ఆయన కుటుంబాన్ని పరామర్శించి బాబయ్య చిత్రపటానికినివాళులర్పించారు. అనంతరం బాబయ్య కుటుంబ సభ్యులను ఓదార్చి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. మృతుని భార్యకు రూ.3లక్షల చెక్కును అందజేశారు. అనంతరం ఓడిసి మండలంలోని గాజుకుంటపల్లి గ్రామంలో మృతి చెందిన రామచంద్ర కుటుంబానికి రూ.3 లక్షల చెక్కును అందజేసి భవిష్యత్తులో టిడిపి పార్టీ అండదండగా ఉంటుందని మృతుల కుటుంబాలకు భరోసాను ఇచ్చారు. ఆ సందర్భంగా మృతుల కుటుంబీకులు భువనేశ్వరీని చూసి భావోద్వేగానికి గురయ్యారు. తదనానంతరం కదిరికి బయలుదేరి వెళ్ళారు. అక్కడ బిసి బాలికల హాస్టల్‌లో విద్యార్థులతో కొద్దిసేపు సరదాగా ముచ్చటించారు. కదిరిలో మద్దె గళ్ళ ప్రకాష్ కుటుంబాన్ని పరామర్శించారు. చంద్రబాబును చేయని నేరానికి వైసిపి ప్రభుత్వం అన్యాయంగా 53 రోజులు జైల్లో పెట్టిన సమయంలో నాకు, నా కుటుంబానికి పార్టీ కార్యకర్తలే ధైర్యం కల్పించారని, వారి రుణం తీర్చుకోలేనిదని భువనేశ్వరీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంబడి పుట్టపర్తి నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జ్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ మంత్రి పరిటాల సునీత, జిల్లా అధ్యక్షులు బి.కె.పార్ధసారథి, మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, బండారు శ్రావణి, పాముదుర్తి సంగా సుధాకర్, పెనుకొండ సవితమ్మ, సామకోటి ఆదినారాయణ, బ్రాహ్మణపల్లి రామాంజినేయులు, పల్లపు జయచంద్రమోహన్, జనసేన నాయకులు పత్తి చంద్రశేఖర్‌లతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనా న్నరు.

# శివరాత్రికి సన్నాహాలు: ప్రారంభోత్సవాలు, సంబరాలు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మహాశివరాత్రి సన్నాహాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో ప్రారంభోత్సవాలు సంబరాలకు శ్రీకారం చుట్టారు. అలాగే నియోజకవర్గంలో కూడా ప్రారంభోత్సవాల సందడి చోటు చేసుకుంది. వరుసగా ప్రారంభోత్సవాలు, భూమి పూజలు, శిలాఫలకాల సందడి చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో మంగళవారం శ్రీకాళహస్తీశ్వరాలయం సారథ్యంలో పలు ప్రారంభోత్సవాలు ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తిలో కాపు సామాజిక వర్గానికి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారథ్యంలో ప్రజల్ని ఆకట్టుకునే రీతిలో కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. ఎన్నికల వేళ ముందస్తు ప్రణాళికతో అడుగులు వేస్తున్నారు.

**దేవస్థానం సారథ్యంలో ప్రారంభోత్సవాలు:** శ్రీకాళహస్తీశ్వరాలయం తరఫున మంగళవారం పలు ప్రారంభోత్సవాలు ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న నీలకంఠేశ్వరస్వామి ఆలయ ముఖ ద్వారాన్ని కొత్తగా ఏర్పాటు చేసారు. ఇక్కడే కొత్తగా వంట శాలను ఏర్పాటు చేసారు. దానిని ప్రారంభోత్సవం చేసారు.

అలాగే ముత్యాలమ్మ ఆలయ ఆవరణలో నిరుపేదల కోసం నిర్మించిన కళ్యాణమండపాన్ని ప్రారంభోత్సవం చేసారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా స్థానిక శాసనసభ్యుడు బబియ్యపుమధుసూధనరెడ్డి హాజరయ్యారు.

**రూ.2కోట్లతో పనులకు ప్రారంభోత్సవాలు: చైర్మెన్** శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా బాధ్యతలు నిర్వహించిన తాను తన హయాంలో సుమారు రూ.వంద కోట్ల రూపాయల అభివృద్ధి పనులు నిర్వహించినట్లు అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు. మంగళవారం భరద్వాజతీర్థానికి వెళ్ళు దారిలో కొండను తొలచి రోడ్డును వెడల్పు చేసి రూ.1.3కోట్లతో సిమెంటు రోడ్డును నిర్మించా మన్నారు. దానిని నేడు ప్రారంభోత్సవం చేసి భరద్వాజతీర్థంలోని భరద్వాజేశ్వరుని ఆలయం అలాగే గంగా సదన్ సత్రాలకు చక్కటి రోడ్డు నిర్మించామన్నారు. దానికి ముందు సుమారు రూ.3.5కోట్లతో సిమెంటు రోడ్డును నిర్మించామని వివరించారు. ముత్యాలమ్మగుడి ఆవరణలోని నిరుపేదలకు ఉపయోగపడే కళ్యాణమండపంను ఆధునీకరించామన్నారు. రూ.38 లక్షలతో ఈ పనులు చేపట్టి పూర్తి చేసామన్నారు. అలాగే నీలకంఠేశ్వరస్వామి ముఖ ద్వారం రూ.14లక్షలతో వంటశాలను రూ.14లక్షలతో నిర్మించామని దానిని నేడు ఎంఎల్‌ఏ బియ్యపు మధుసూధనరెడ్డి ప్రారంభోత్సవం చేసినట్లు అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు.



సిమెంటు రోడ్డును ప్రారంభిస్తున్న దృశ్యం

**అభివృద్ధికి బ్రాండ్ జగనన్న పాలన: ఎంఎల్‌ఏ** శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధికి బ్రాండ్ జగనన్న పాలన అని ఎంఎల్‌ఏ బియ్యపు మదుసూధనరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన దేవస్థానం ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో శాసనసభ్యుడు బియ్యపు మధు సూధనరెడ్డి మాట్లాడుతూ తాము బాధ్య తలు చేపట్టిన తరువాత దేవస్థానం సారథ్యంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ముఖ్యంగా గిరిప్రదక్షిణకు సంబంధించిన రోడ్డును రూ.23కోట్లతో చేపట్టామన్నారు. అలాగే స్వర ్ణముఖి అభివృద్ధికి చర్యలుతీసుకుంటుంన్నామ న్నారు. అలాగే ప్రాజెక్టు అభివృద్ధికి రూ.53కోట్లు నిధులు మంజూరు చేసామన్నారు. ఈ కార్యక్రమాలను ఆలయ ఇఒ కె.యస్. రామారావు పర్యవేక్షణలో బోర్డు సభ్యులు లక్ష్మీ, సునీత, రమాప్రభ, మహేం ద్రరెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, జయశ్యాం, మున్నా రాయల్, చింతామణి పాండు ఆలయాధికారులు ఇఇ నూకారత్నం, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# రైల్వేలో పలువురు అధికారుల బదలీలు

- ఆర్‌ఆర్‌బి చైర్మన్‌గా ఎన్.శ్రీనివాసరెడ్డి

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 13 ప్రభాతవార** రైల్వే శాఖలో వివిధ విభాగాలలో, వివిధ ప్రాంతాలలో పనిచేస్తున్న ఉన్నతాధికారులకు స్థాన చలనం కల్పిస్తూ రైల్వే మంత్రి శాఖ ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం అర్బన్ ట్రాన్స్ పోర్ట్, హై స్పీడ్ డైరెక్టరేట్‌లో ప్రిన్సిపాల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పని చేస్తున్న అనూద్ గౌతంను పాటియాలలో కో మోటివ్ వర్క్స్ ప్రిన్సిపల్ సిఎంఇగా బదిలీ చేశారు. అలాగే లాతూరులోని మరాఠ్వాడా రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో ముఖ్య పరిపాలన అధికారిగా పని చేస్తున్న సిఎం రావున దక్షిణ మధ్య రైల్వే జోన్ ప్రిన్సిపాల్ చీఫ్ మెకానికల్ ఇంజినీర్‌గా నియమించారు. ఇక్కడ పని చేస్తున్న ఎస్‌కె జైన్‌ను నైరుతీ రైల్వే అదనపు జీఎంగా, దక్షిణ మధ్య రైల్వే జో న్‌లో మెకానికల్ క్యాడర్‌లో పని చేస్తున్న ఎ న్.సీతారాం ప్రసాద్‌ను లాతూరులోని మరాఠ్వాడా రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో ముఖ్య పరిపాలన అధికారిగా నియమించారు. ప్రస్తుతం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ కార్యదర్శిగా పని చేస్తున్న ఎన్.శ్రీనివాసరెడ్డిని సికింద్రాబాద్ రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మన్‌గా నియమించారు. ప్రస్తుతం గుంతకల్లు రైల్వే డివిజన్‌లో చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న డాక్టర్ ప్రభావతి గజలక్ష్మిను నైరుతీ రైల్వే హుబ్లీ డివిజన్‌లో సిఎంఎస్‌గా బదిలీ చేశారు. చెన్నైలోని ఐసిఎఫ్‌లో మెకానికల్ క్యాడర్‌లో ఎస్ఎ గ్రేడ్ హోదాలో పనిచేస్తున్న దిలీప్‌కుమార్‌ను దక్షిణ మ ధ్య రైల్వే విజయవాడ డివిజన్ అదనపు డిఆర్‌ఎంగా నియమించారు. అలాగే ఈశాన్య సరిహద్దు రైల్వే జోన్‌లో పని చేస్తున్న మనోజ్‌కుమార్ సింగ్‌ను కతిహార్ అదనపు డిఆర్‌ఎంగా తూర్పు తీర రైల్వే జోన్‌లో పని చేస్తున్న హరివిందర్ సింగ్‌ను సాంబల్పూర్ అదనపు డిఆర్‌ఎంగా, సదరన్ రైల్వే పని చేస్తున్న పికె.సెల్వన్‌ను తిరుచిరాపల్లి అదనపు డిఆర్‌ఎంలుగా నియమించారు.

# అడ్డదారుల వైఎస్సార్సీకి మంచిబుద్ధినివ్వు తల్లీ

**- దొంగ ఓట్ల సంస్కృతి లేకుండా చూడాలని టిడిపి నేతల మొక్కులు**



**తిరుపతి,ఫిబ్రవరి 13ప్రభాతవార్తప్రతినిధి:**
దేశచరిత్రలోనే తిరుపతినియోజకవర్గంలో వైసిపి నేతలు, రెవెన్యూ,పోలీసు అధికారులు దొంగ ఓట్లకర్మాగారంగా తయారుచేశారని టిడిపి నేతలు మండిపడ్డారు. ఇదివరకు ఎన్నడూ లేని విధంగా దొంగ ఓట్ల బాగోతంలో మొన్న ఐఎఎస్ అధికారి ,గత మున్సిపల్ కమిషనర్‌తోబాటు ఉప కమిషనర్, తాజాగా తిరుపతి జిల్లాలో ఇద్దరు సిఐలు, ఒక ఎస్‌ఐ,హెడ్‌కానిస్టేబుల్ సస్పెండ్ కావడం అక్రమాలకు పాల్పడినట్లు నిరూపితమైందన్నారు. వైసిపి నాయకులు అడ్డదారుల్లో నగరపాలకసంస్థ కౌన్సిల్ ఎన్నికలు, టౌన్‌బ్యాంకు ఎన్నికలు ఏకంగా తిరుపతి ఎంపి ఉప ఎన్నికల్లో దొంగ ఓట్లతోనే గెలిచారన్నారు. ఎన్నికల కమిషన్‌ను కన్నుకప్పి, ఎన్నికల అధికారులను భయపెట్టి 34వేల వరకు దొంగ ఓట్లు వేయించుకున్నారంటే ఈ పాపం వైసిపి నేతలదేనన్నారు. నిజంగా ప్రజలకు అభివృద్ధిపనులు, మంచి చేసివుంటే సంక్షేమంతో ఓట్లు వేసుకోలేనివాళ్ళు దొంగ ఓట్లతో అధికారంలో ఉన్నారన్నారు. 2024లో జరిగే ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించాలని, ఎన్నికల కమిషన్ తిరుపతిపై ప్రత్యేక దృష్టి పెట్టి, దొంగ ఓట్లకు చరమగీతం పాడాలని టిడిపి నేతలు సుగుణమ్మ, నరసింహయాదవ్, పులిగోరు మురళి, మబ్బుదేవనారాయణరెడ్డి, ఆర్‌సి మునికృష్ణ, బుల్లెట్‌రమణ, పుష్పావతియాదవ్, సూరాసుధాకర్‌రెడ్డి, వట్టికుంట చిన్నబాబు, శ్రీధర్‌వర్మ, కృష్ణయాదవ్, దంపూరి భాస్కర్, కోడూరు బాలసుబ్రమణ్యం, కంకణాల రజినీకాంత్‌నాయుడు,

శంకర్, మహేశ్‌యాదవ్ తదితరులు మంగళవారం తిరుపతి తాతయ్యగుంటగంగమ్మ ఆలయంలో వేయికళ్ళ దుత్తలతో వేడుకున్నారు. దొంగ ఓట్లతో గెలిచిన వారిని పదిసంవత్సరాలు పోటీకి అనర్హులుగా ప్రకటించాలని, ఎన్నికలకు దూరంగా పెట్టాలని డిమాండ్ చేశారు.

# న్యాయవ్యవస్థలో వచ్చిన సంస్కరణలు ప్రజలను ప్రయోజనకరమే

**- న్యాయ సేవాధికార సంస్థ కార్యనిర్వాహక అధ్యక్షుడు జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి**

**విజయవాడ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రజలకు అత్యంత ప్రయోజనకరంగా న్యాయవ్యవస్థలో తీసుకుని వచ్చిన సంస్కరణలుంటున్నాయని న్యాయ సేవాధికార సంస్థ కార్య నిర్వాహక అధ్యక్షులు జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి వ్యాఖ్యానించారు.న్యాయసేవాధికార వ్యవస్థ ద్వారా దీర్ఘకాలం నుంచి పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు. లోక్ అదాలత్‌లో కక్షిదారుల నడుమ పరస్పర అవగాహన, ఒప్పందం కలిగించి వివిధ కేసులను పరిష్కరించే అవకాశం ఉందన్నారు. సాధారణంగా సత్వరం పరిష్కరించదగిన అనేక కేసులు న్యాయస్థానాల్లో పెండింగ్ పడుతున్నాయన్నారు. ఇటువంటి పరిసి తుల్లో న్యాయ సేవాధికార సంస్థ ప్రయోజనాలు అందరికి తెలియాల్సి ఉందన్నారు. రాష్ట్రంలోని జిల్లా మండల న్యాయసేవాధికార సంస్థలు నిర్వహించిన కార్యక్రమాలను వివరిస్తూ ఏపీ న్యాయ సేవాధికార సంస్థ రూపొందించిన న్యూస్ లెటర్ పుస్తకాన్ని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి న్యాయ సేవాధికారి సంస్థ కార్యనిర్వాహక అధ్యక్షులు జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి హైకోర్టులో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉచిత న్యాయ సహాయం అందించడం, న్యాయవిజ్ఞానం పెంచడంలో ఈ సంస్థలు మరింత కృషి చేయాలన్నారు. ఈ న్యూస్ లెటరును ముద్రణా రూపంలో తేవడం మంచి ప్రయత్నం అన్నారు. ఇందువల న్యాయసేవాధికార సంస్థలు కోర్టు కక్షిదారులకు దీర్ఘకాలిక అపరిష్కృత కేసులను పరిష్కరించడంలో ఎంత ప్రయోజనం కలుగుతుంది.

వార్త

వాడని ఇనుము తుప్పు పడుతుంది. కదలని నీరు స్వచ్ఛతను కోల్పోతుంది. బద్ధకం మెదడును నిస్తేజం చేస్తుంది.

-దావిన్సి

# సంక్షోభంలో యువజనం

యువతే జాతి పురోగతికి మూలాధారం. నేటి బాలలు, యువకులే రేపటి దేశభవిత నిర్ణేతలు, యువజనశక్తియుక్తులే దేశాభివృద్ధికి బాటలు అంటూ ఉపన్యాసాలిస్తూ కోట్లాది రూపాయలు వారి సంక్షేమం, అభ్యుదయం కోసం వెచ్చిస్తున్నట్లు ప్రకటిస్తున్నా ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. యువజనుల్లో రోజురోజుకు నిరుత్సాహం, పెరిగిపోతున్నది. నిరక్షరాస్యులైన యువకులే కాదు. ఉన్నత చదువులు అభ్యసించినవారు కూడా నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. పట్టణాల్లో, నగరాల్లో ఉన్న యువతీయువకుల పరిస్థితి ఇందుకు మిన హాయింపు కాకపోయినా దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత పరిస్థితి రానురాను అత్యంత దయనీయంగా తయారవుతున్నది. చదివిన చదువులకు తగ్గట్టుగా ఉపాధి దొరక్కపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు సైతం నోచుకొని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేట్ పూర్తిచేసి గ్రామంలో రోజువారీ వ్యవసాయ కూలీకి వెళ్లలేక ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో వెళ్లినా అలవాటులేని కష్టం చేయలేక దేశంలోని కోట్లాదిమంది యువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. నగరాలకు చేరుకొని అర్ధాకలితో జీవనం గడుపుతూ పోటీపరీక్షలకు తయారవుతూ ఉన్న కోట్లాది మంది విద్యార్థుల పరిస్థితి వర్ణనాతీతంగా ఉన్నది. పనిచేసే శక్తి ఉంది. ఉన్నంతలో కొద్దోగొప్పో మేధశక్తి ఉంది. కష్టపడి పనిచేయాలనే ఉత్సాహం ఉంది. సంఘంలో తమకు ఒక స్థానం కల్పించుకోవాలనే తపన ఉంది. అయినా ఏ ఆధారం లేక నిరుత్సాహంగా, అర్ధాకలితో, అసంతృప్తితో అల్లాడిపోతున్నారు. ఏ చిన్న ఆధారం దొరికినా కష్టపడి పనిచేయడానికి వెనుకాడడం లేదు. ఇకపోతే మెడికల్, ఇంజినీరింగ్ లాంటి ప్రొఫెషనల్ కోర్సులు చేసిన మెరికల్లాంటి యువతీయువకులు విదేశీ బాటపడుతున్నారు. లక్షలాది రూపాయల ప్రజాధనంతో చదువుకున్నామని వారికి కూడా తెలుసు. ఇక్కడ ప్రజల డబ్బుతో చదివి ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందించాల్సిన యువతరం ఏదోరకంగా విదేశాలకు వెళ్లి తమ విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకొని అక్కడే సేవలు అందించడానికి ఆరాటపడుతున్నారు. ఇలా విదేశాలకు వెళ్తున్నవారిలో ప్రపంచంలో భారతదేశం అగ్రస్థానంలో ఉంటే అందులో తెలుగు రాష్ట్రాలు మొదటి వరుసలో ఉన్నాయని చెప్పొచ్చు. ఇలా వీరంతా ఎందుకు వెళ్తున్నారనేది ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. ఒకవేళ వీరంతా ఇక్కడే సేవలు అందిస్తారనుకున్నా వారికి తగిన వసతులు, వేతనాలు చెల్లించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. మరొకపక్క నిరుద్యోగుల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారు. స్వయం ఉపాధి పథకాల కింద కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. అధునాతన ప్రపంచంలో కాలాన్ని మించిన వేగంతో శాస్త్రసాంకేతిక రంగాలు పురోగమిస్తున్నాయి. ఆధునిక మానవుడు అపూర్వమైన మేధశక్తిని సంతరించుకొని శక్తియుక్తులు ప్రతిభాసామర్థ్యాలతో విశ్వాంతరాలపై సాధిస్తున్నవిజయాల వెనుక యువశక్తిపాత్ర అత్యంత కీలకమైందని తెలియనివారు ఎవరూ లేరు. నవభారత నిర్మాణానికి ఉద్యమించి దేశకీర్తిప్రతిష్ఠలను ఇనుమడింప చేయవలసిన పవిత్ర బాధ్యత యువజనుల భుజస్కంధాలపై ఉందని సమాజాన్ని ముందుకు నడిపేది కొత్తమార్పులకు జాతి వికాసానికి చేతులు కలిపి దోహదం చేసేది యువజను లేనన్నది నిర్వివాదాంశం. అభివృద్ధి, సామాజిక చైతన్యం, ప్రణాళిక వ్యూహాలతో కాగితాలపై కలాలవిన్యాసంతో సిద్ధం చేవి కావని, పల్లెపల్లెల్లో, ప్రతి బస్తీలోనూ స్థితిగతులను చక్కదిద్ది ఆర్థికంగా సామాజికంగా, సంస్కృతికంగా యువజనులంతా కృషిచేస్తేనే జాతి ఉజ్వల భవిష్యత్తుకు సుసాధ్యమవుతుందని ఏనాటి నుంచో పాలకులు వక్కాణిస్తూనే ఉన్నారు. ఇలాంటి ఎన్నో ఉపన్యాసాలు వింటూనే ఉంటాం. ఆ ఉపన్యాసాలు చేస్తున్న ప్రకటనలు పరిశీలిస్తుంటే దేశంలో యువజన సంక్షేమం ఆచ్చెరువు గొలిపేలా పయనిస్తున్నది. ఇన్నికోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా యువజనుల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్నామని పాలకులు ప్రకటిస్తున్నా ఇంత నిరుత్సాహం, నిరాశానిస్పృహలు యువజనుల్లో ఎందుకు కలుగుతున్నాయనే అనుమానం రాక తప్పదు. అటు గ్రామాల్లోని యువత, ఇటు నగరాల్లోని యువత కుల, మత, వర్గ, బేధాలు అన్నవి లేకుండా అందరిలోనూ ఇవి వ్యక్తమవుతున్నాయి. కాగితాల్లోనే కాక వాస్తవాల్లోకి వెళ్లితే అనేక ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగుచూస్తాయి. ఇవి పాలకులకు తెలియవని అంటే నమ్మశక్యం కాదు. అసలు యువజన సంక్షేమం కోసం చేపడుతున్న పథకాలు ఏమేరకు నిజమైన అర్హులకు అందుతున్నాయి? అందులో రాజకీయ జోక్యం, అవినీతి, ఆశ్రిత పక్షపాతం వంటివి ఎందుకు నిరోధించలేకపోతున్నారు. ఫలితంగా ఎన్నో పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరడం లేదు. డబ్బు, పలుకుబడి ఉన్నవారికే దక్కుతున్నాయనే ఆరోపణలను కొట్టివేయలేం. లబ్ధిదారుల ఎంపికలో జరుగుతున్న అవకతవకలు అన్నీఇన్నీ కావు. రాజకీయ నాయకుల సిఫారసు లేఖలు, దళారుల దక్షిణలు లేకుండా మంజూరయ్యే అవకాశాలు లేకుండాపోయాయి. ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న ఏ పథకాలైనా తీసుకోండి అందులో ఏ మేరకు అర్హులకుచేరాయో పరిశీలిస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తాయి. అటు ఉద్యోగాలు రాక, స్వయం ఉపాధి పథకాలు కళ్లముందే అనర్హులపాలవుతుంటే నిరాశా నిస్పృహలకులోనవుతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నవారు కూడా లేకపోలేదు. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. యువజనుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలి. ఇందుకు ముఖ్యంగాప్రభుత్వవైఖరిలో మార్పురావాలి. ఉద్యోగాల భర్తీకి సంబంధించి నిర్దిష్టమైన కాలపరిమితిలో పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి. యువజన సంక్షేమ కార్యక్రమాలు త్రికరణశుద్ధిగా వ్యవహరించాలి.

విజ్ఞానం సాధించువారు ధన్యులు. బంగారాన్ని సంపాదించడం కంటే విజ్ఞానం సంపాదించడం మంచిది.



రవీంద్రనాథ్ ఠాగూర్

రాపిడి లేనిదే రత్నం ప్రకాశించదు. అలాగే కష్టాలను తట్టుకోలేని మానవుడు ఏ నాటికీ పరిపూర్ణత పొందలేడు.



చార్లెస్ డీగాల్

## ప్రజావాక్కు



### ప్రతిభ చాటితే ప్రభుత్వ ఉద్యోగం

ఎట్టకేలకు ఎన్నికలఏడాదిలో ఎపిప్రభుత్వం డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈనోటిఫికేషన్ ద్వారా 6100 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నారు. వీటిలో 2280ఎస్జీటి, 2299స్కూల్ అసిస్టెంట్, 1264 టిజిటి, 215 పిజిటి, 42 ప్రిన్సిపల్ పోస్టులు ఉన్నాయి. మార్చి 15నుంచి 30వరకు నియామక పరీక్షలు నిర్వహించనున్నారు. బిఈడి చేసిన వారికి కూడా ఎస్జీటి పోస్టులకు అవకాశం కల్పించారు. ఎడ్యుకేషన్‌లో డిప్లమా, బ్యాచిలర్ డిగ్రీ చదివి ఏళ్ల తరబడి ప్రైవేట్ సంస్థలలో పనిచేస్తున్న వారికి ఈ నోటిఫికేషన్ ఉపయోగకరం. పదవి విరమణ వయస్సు 62ఏళ్లు కాబట్టి అభ్యర్థుల గరిష్ట వయోపరిమితి 50 ఏళ్లకు పెంచి ఉండాల్సింది. పోటీ తీవ్రంగా ఉన్నందున కష్టపడి చదివితే ప్రభుత్వ ఉద్యోగాన్ని పొంది తమ కలలను నిజం చేసుకోవచ్చు. అప్రెంటిస్ విధానాన్ని తెరపైకి తేవడం బాధాకరం.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### అదనపు విద్యార్హతలు పరిగణనలోకి తీసుకోవాలి

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం త్వరలో నియమించబోయే లెక్చరర్, గురుకుల టీచర్, ఇతర నియామకాలలో నిర్ణయించిన విద్యార్హతలతోపాటుగా డిగ్రీ, పోస్టు గ్రాడ్యుయేషన్, పిహెచ్‌డి ఉపాధ్యాయ శిక్షణ, బిఇడి, ఎపిసెట్ వంటి ఉన్నత విద్య అర్హతతోపాటుగా, నిరుద్యోగుల ఎంప్లాయిమెంట్ సీనియారిటీ, వయోపరిమితి, ఎస్సీ, ఎస్టీ, బిసి వికలాంగుల రిజర్వేషన్ విధానంలో రాష్ట్రప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి.

-రాపాక రవీందర్, జనగాం

### ప్రశ్నార్థకంగా మహిళల భద్రత

ఈమధ్యకాలంలో కేంద్ర, రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలు, అత్యాచారాలు ఈ ప్రజాస్వామ్యానికే మాయని మచ్చగా నిలుస్తున్నాయి. ఒకవిధంగా చెప్పాలంటే ఇటీవల కాలంలో మహిళలపై జరుగుతున్న అమానుష దుర్ఘటనలు, లైంగిక వేధింపులు చూస్తుంటే కేంద్ర, రాష్ట్రవ్యాప్తంగా మహిళల భద్రత ఇక ప్రశ్నార్థకమేనా అనే అనుమానం పెను భూతమవుతుంది. ప్రతి ఒక్కరు మహిళలపై జరుగుతున్న అమానుష అత్యాచారాలు, లైంగిక దాడులను నియంత్రించే విషయంలో తమవంతుగా భాగస్వాములై మహిళల మానప్రాణాలకు రక్షణగా నిలవాలి.

-బి.మధు, నంద్యాలజిల్లా

### సభా కాలాన్ని వృధా చేయకండి

ఇప్పుడు వేతకాల్సింది తప్పులు కాదు, చేయాల్సింది విమర్శలుకాదు. తెలంగాణ ప్రజలు ఆ సోయితో కాంగ్రెస్‌ని గెలిపించలేదు. మీరు మీకున్న ప్లానింగ్ ప్రాసెస్‌ని ముందు ఉంచండి అంతే కాని మీరు తప్పు చేశారు అంటే మీరు తప్పు చేశారు అని వాదులాడుకోవడానికి శాసనసభను వేదికగా చేసుకోవడం విచారకరం. గ్రావిటీ ద్వారా కృష్ణనీళ్లు నల్గొండ మహబూబ్ నగర్‌కి ఎలా అందించొచ్చు ఆలోచించండి. తెలంగాణకు చిన్న నీటి వనరులు పుష్కలంగా ఉన్నాయి. వాటిని ఏ విధంగా వాడుకలోకి తీసుకొని రావొచ్చు ఆలోచన చేయండి. అంతేకాని వాదులాడుకోవడం వల్లవచ్చే ఉపయోగం ఏమి లేదు. ఇవ్వాలా నీటి వనరులు తెలంగాణకి అందకపోతే ఎలా వరి ఇంత విస్తృతంగా పండేదికాదు. విద్యాసాగర్ రావు గారి కృషి ఫలితంగా గోదావరి బేసిన్‌లో రావలసిన 79 శాతం వాటాను తెలంగాణ ఇవ్వాలా వాడుకుంటుంది. అదే బచావత్ ఆర్డర్ ప్రకారం 68 శాతంవాటా సాధించాలిసరే. కనీసంలో కనీసం 50 శాతం నీళ్లు అయినా సాధించాలి.

-భారత అవినాష్, హనుమకొండ

### నిరాటంకంగా కొనసాగించాలి

విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పుకు నాంది పలికే దిశగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులందరికీ ఉదయం అల్పాహారం అందించే పథకాన్ని గత ప్రభుత్వం ప్రారంభించింది. గ్రామాల్లో ఉంటున్న తల్లిదండ్రులకు పిల్లలకు ఉదయాన్నే వంటచేసి పెట్టే తీరిక ఉండదు. కావున పాఠశాలల్లో పొద్దున్నే అల్పాహారం పెట్టడం వల్ల మధ్యాహ్నం భోజనం పెట్టడం వల్ల విద్యార్థులు ఆకలి బాధ లేకుండా ఉంటారు. కనుక ఈ పథకాన్ని ఇలాగే కొనసాగించాలి.

-కె.నారాయణ రావు, నల్గొండజిల్లా

### శబ్దకాలుష్యాన్ని నివారించాలి

మనిషి జీవన విధానానికి ఆటంకం, ప్రమాదం, ప్రాణాంతకం కలిగిస్తున్న వాటిలో శబ్దకాలుష్యం చాలా తీవ్రమైనది. తట్టుకోలేనంత శబ్దధ్వని మనిషికి, పక్షులకు, జంతువులకు ప్రాణాంతకమైంది. ఒకవైపు ప్రకృతిసృష్టించే ఉరుములు, పిడుగుల శబ్దాలతోపాటు అనేక దేశాలు ప్రయోగిస్తున్న అణుబాంబులు, ఫ్యాక్టరీలో ఉత్పత్తి తయారీలో వినిపించే ఘోరమైన శబ్దాలు ఇవన్నీ కాకుండా మనిషి రోడ్డు మీద ప్రయాణించాలంటే వాహనాల సైలెన్సర్లరొద, ఎయిర్ హారన్ కొట్టకూడదనే నిబంధన ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదు.

-జి. వేణుగోపాల్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఉమ్మడి పౌరస్మృతితో సమానావకాశాలు!

*బిజెపి ధీమా అంతా తమ పార్టీకి దరిదాపుల్లోకి కూడా కాంగ్రెస్ చేరుకోలేదు అనే భరోసాతో ఉన్నారు. అందుకు తగినట్లుగానే ఇండియా కూటమి కూడా రోజురోజుకు బలహీన పడుతుంది. వారిలో ఐక్యత లోపించింది. వారి మధ్య ప్రజల సమస్యలపై 'కామన్ ఎజెండా'ను ఇంకా రూపొందించుకోలేదు. కీలక నేతలు యుద్ధానికి ముందే రణ క్షేత్రం నుండి తప్పుకుంటున్నారు. కాంగ్రెస్ యువనేత పర్యటన పేరుతో దూరదూరంగా తిరుగుతున్నాడు. ఇందుకు భిన్నంగా బిజెపి పాలిత రాష్ట్రాలన్నింటిలో లోక్‌సభ ఎన్నికలలోపే ఆ చట్టాన్ని తీసుకుని వచ్చేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ చట్టాన్ని తీసుకుని వచ్చేందుకు కమల నాథులు ద్విగుణీకృత ఉత్సాహంతో ముందుకు సాగుతున్నారు. ఉమ్మడి పౌరస్మృతి మతమవరమైనది కాదు. దేశంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు, హక్కులు కల్పించటమే ఈ చట్టం ముఖ్య ఉద్దేశం.*

డా. కోలాహలం రామ్‌కిషోర్

ఏది ఏమైనా 'ఉమ్మడి పౌరస్మృతి' అనే దానిని మన దేశంలో అమలు చేయాలి అనే బిజెపి చిరకాల వాంఛ సాకారమయ్యే దిశగా వడివడిగా దాని అడుగులు పడుతున్నాయి. బిజెపి ఎంతో కాలంగా కలలు కంటున్న ముఖ్యమైన లక్ష్యాలను గత పదేళ్లలో చాలావరకు నేర్చుకోగలిగింది. ముఖ్యంగా మొన్న అయోధ్యలో రామాలయం నిర్మాణం పూర్తికావడంతో బిజెపి మంచి జోరు మీద ఉంది. ఇప్పటికే కాశ్మీర్‌కి ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే రాజ్యాంగంలోని 370 అధికరణాన్ని మోడీ ప్రభుత్వం రద్దు చేసి ఘనవిజయం సాధించింది. ఇప్పుడు ఉత్తరాఖండ్‌లోని బిజెపి ప్రభుత్వం ఉమ్మడి పౌరసంస్మృతిని ఆమోదిస్తూ అసెంబ్లీ తీర్మానం చేసింది. ఈ 'ఉమ్మడి పౌరస్మృతి' ఆమోదించిన తొలిరాష్ట్రంగా ఉత్తరాఖండ్ చరిత్రను సృష్టించింది. ఈ చట్టం ద్వారా స్త్రీ, పురుష బేధం లేకుండా అందరూ సమానులేనని రుజువు చేయడమే ఉమ్మడి పౌరస్మృతి లక్ష్యం అని ప్రకటించింది. మానవజీవన ప్రయాణంలో కుటుంబ జీవితం ఒకప్రధాన ఘట్టం. దానిలో వివాహం, దత్తత మొదలైన పౌర జీవితాన్ని ప్రభావితం చేసి వ్యవహారాలలో ఈ'ఉమ్మడి పౌరస్మృతి' అనే చట్టం కీలకం కానున్నది. ఇప్పటికే ఈ తరహా చట్టాన్ని అమలు చేసేందుకు అస్సాం, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు ప్రత్యేక ఆసక్తిని చూపిస్తున్నాయి. ఇవి అన్నీ బిజెపి పాలిత రాష్ట్రాలే కావటంతో పాటు కేంద్ర ప్రభుత్వం కూడా బిజెపి ఆధీనంలో ఉంది కనుక దీనిని అమలు చేయటంలో పెద్దగా ఆటంకాలు అంటూ ఏమీ ఎదురు కావు. ఈ చట్టం ప్రకారం 'సహజీవనం' సాగిస్తున్న జంటలు కూడా వెంటనే తమ బంధాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి అనే నిబంధనను ఈ చట్టంలో చేర్చారు. ఒకవేళ ఎవరైనా అలా చేయించుకోకపోతే వారు చట్టం ప్రకారం శిక్షార్హులు అవుతారు. మూడు నెలల పాటు సహజీవనం చేసిన జంట తమ డిక్లరేషన్ తప్పక ఇవ్వాల్సిందే. లేకపోతే వారికి మూడు నెలలు జైలు శిక్షపడుతుంది. ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఆమోదించిన ఈ బిల్లులో గిరిజనులకు మాత్రం మినహాయింపు ఇచ్చారు. ఈ సహజీవనం చేసుకున్నవారికి పుట్టిన పిల్లలకు, వారి సంతానానికి సమాన హక్కులు ఉంటాయి. ఈ చట్టం ద్వారా మహిళలకు రక్షణ లభిస్తుంది. ఇంతకు ముందు 'గోవా' ప్రాంతం పోర్చుగీస్ పాలనలో ఉన్నప్పుడు ఇలాంటిచట్టం అమలులో ఉండేది. ఈ చట్టం అమలైతే బాల్యవివాహాలు రద్దు అవుతాయి. ఇప్పటికే అరేబియా, ఇండోనేషియా, అదర్బజాన్, జర్మనీ, జపాన్, మొదలైన దేశాల్లో కూడా ఇలాంటి చట్టం అమలులో ఉంది. ఈ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత మహిళలకు పూర్తి భద్రత లభిస్తుంది. ముఖ్యంగా, సహజీవనం పేరిట జరిగే మోసాలకు పరిష్కారం లభిస్తుంది. సహజీవనం అనే భావన, ఆచరణ కూడా సంప్రదాయ సమాజానికి ఆమోదయోగ్యం కాదు. కానీ పాశ్చాత్య దేశాల ప్రభావంతో వివాహం కాకుండా కొంతకాలం ఇష్టపూర్వకంగా సహజీవనం చేయటం కలతలు, విభేదాలు రాగానే వెంటనే విడిపోయి, ఎవరికి వారుస్వతంత్రంగా బ్రతకటం మామూలైపోయింది. ఈ నేపథ్యంలో ఎక్కువగా నలిగిపోతున్నది మహిళలు, వారికి కలిగిన సంతానం. సమాజ పరంగా అనేక అవమానాలను వారు ఎదుర్కొంటున్నారు. ఈ కష్టకాలంలో వారికి ఏ విధమైన చట్టపరమైన రక్షణ గానీ, తమ కుటుంబ బంధు మిత్రుల నుండి ఆదరణగానీ వారికి దొరకటం లేదు. ఇలాంటి సమస్యలతో సతమతం అయ్యే మహిళలకు ఈ




చట్టం రక్షణ కవచంలా పనిచేస్తుంది. అలాగే ముస్లిం సమాజంలో ఉన్న మహిళలు 'త్రిపుల్ తలాక్'తో అనేక వివక్షతలను ఎదుర్కొంటున్నారు. అందువల్ల త్రిపుల్ తలాక్ 'చట్టం రద్దు చేయటం ద్వారా మహిళల పట్ల వివక్షత లేకుండా చేశారు. ముస్లిం సంప్రదాయంలో ఇది మతపరమైన సమస్య మాత్రమే కాదు మొత్తంగా ముస్లిం మహిళల అందరిసామాజిక సమస్య ఇంతకాలం ఈ త్రిపుల్ తలాక్ అనేది పురుషులకు మాత్రమే ప్రయోజనకరంగా ఉండేది. ఎలాంటి లింగ వివక్షత ఉండరాదు. అని ఇప్పటికే అనేక మహిళా సంక్షేమ సంఘాలు దశాబ్దాలుగా దేశ విదేశాలలో పోరాటాలుచేశారు. అందుకే ముస్లిం మహిళలకు రక్షణ కల్పించే ఉద్దేశంలోనే 'త్రిపుల్ తలాక్'ను రద్దు చేస్తున్నామని భారత ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంటులో స్పష్టం చేశారు. ఇటీవల కాలంలో ఇస్లామిక్ దేశాలలో కూడా మార్పులు చోటు చేసుకుని ఈవిధానాన్ని రద్దే చేశాయని ఆయన పార్లమెంట్లో బలంగా తెలిపారు. సమానత్వం అనేది భావనలోనే కాకుండా ఆచరణలో చూపినప్పుడే అది సార్థకమవుతుంది. భవిష్యత్తులో దేశంలో అన్నీ రాష్ట్రాల్లో కూడా ఈ చట్టం అమల్లోకి వస్తే లింగ సమానత్వం సాధించిన దేశంగా భారత్‌కుమంచి పేరు వస్తుంది. 'ఉమ్మడి పౌరస్మృతి'ని చాలా కాలం అనేక మంది అనేక కారణాలతో ఆచరణ సాధ్యం కాకుండా అడ్డుకుంటున్నారు. వారి ఉద్దేశ్యంలో 'ముస్లింల అంతర్గత మత సంప్రదాయాల్లో జోక్యం చేసుకోవడం ఎందుకు? వారి మనోభావాలను దెబ్బతీయటం ఎందుకు' అనే ధర్మసంకటంలో పడి ఇలాంటి భావాలను అడ్డుకుంటున్నారు. ఇప్పటికీ కొంతమంది అడ్డుకుంటున్నారు కూడా. దీనివల్ల మహిళలు నష్టపోతున్నారు. అనేక సమాన అవకాశాలూ, హక్కులను కోల్పోతున్నారు. మహిళలకు ఉద్యోగాల్లో, విశ్వ విద్యాలయంలో, విద్యాసంస్థల్లో ఇప్పటికే సమాన అవకాశాలు లభిస్తున్నాయి. వీటిని ఇంకా విస్తృతపరిచేందుకు 'ఉమ్మడి పౌరస్మృతి' ఎంతో ఉపయోగపడుతుంది. ఉత్తరాఖండ్‌లో 2022 అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఉమ్మడి పౌరస్మృతిపై ప్రజలకు వాగ్దానం చేసింది. రెండోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే వెంటనే ముఖ్యమంత్రి 'పుష్కర్‌సింగ్ దామి' ఈబిల్లు అమలు సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు సుప్రీంకోర్టు రిటైర్ట్ న్యాయమూర్తి 'రంజనా పి.దేశాయ్' నేతృత్వంలో ఒక కమిటీని నియమించారు. ఈ కమిటీ రెండేళ్లపాటు కసరత్తు చేసింది. సంబంధిత వర్గాలతో అనేకసార్లు చర్చల తర్వాత ఆ కమిటీ తన సిఫారసులను ప్రభుత్వానికి అందజేసింది. ఈ సిఫారసుల్లో కుల, మతాలలో నిమిత్తం లేకుండా మహిళలందరికీ ఒకే తరహా చట్టాలు తీసుకుని రావడంతో తమపార్టీ కేంద్రంలో మళ్లీ అధికారంలోకి వస్తే, దేశమంతటా ఇలాంటి చట్టాన్ని తీసుకువస్తామని ఎన్నికల ప్రచారంలో బిజెపి నాయకులు ప్రజలకు వాగ్దానం చేయాలని నిర్ణయించుకున్నారు. రామాలయం నిర్మాణం సాకారం కావడంతో లోక్‌సభ ఎన్నికల్లో తమకిక తిరుగులేదనే ధీమాతో బిజెపి శ్రేణులు ఉత్సాహంగా ఉన్నారు. ఉమ్మడి పౌరస్మృతిని కూడా సహకారం చేస్తామన్న వారి వాగ్దానాలను జనం నమ్మేందుకు వీలుంది. బిజెపి ధీమా అంతా తమ పార్టీకి దరిదాపుల్లోకి కూడా కాంగ్రెస్ చేరుకోలేదు అనే భరోసాతో ఉన్నారు. అందుకు తగినట్లుగానే ఇండియా కూటమి కూడా రోజురోజుకు బలహీన పడుతుంది. వారిలో ఐక్యత లోపించింది. వారి మధ్య ప్రజల సమస్యలపై 'కామన్ ఎజెండా'ను ఇంకా రూపొందించుకోలేదు. కీలక నేతలు యుద్ధానికి ముందే రణ క్షేత్రం నుండి తప్పుకుంటున్నారు. కాంగ్రెస్ యువనేత పర్యటన పేరుతో దూరదూరంగా తిరుగుతున్నాడు. ఇందుకు భిన్నంగా బిజెపి పాలిత రాష్ట్రాలన్నింటిలో లోక్‌సభ ఎన్నికలలోపే ఆ చట్టాన్ని తీసుకుని వచ్చేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ చట్టాన్ని తీసుకుని వచ్చేందుకు కమల నాథులు ద్విగుణీకృత ఉత్సాహంతో ముందుకు సాగుతున్నారు. ఉమ్మడి పౌరస్మృతి మతమపరమైనది కాదు. దేశంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు, హక్కులు కల్పించటమే ఈ చట్టం ముఖ్య ఉద్దేశం. ఇతర రాష్ట్రాలు కూడా ఈ చట్టాన్ని తెచ్చేందుకు ఆసక్తి చూపుతున్నాయి. ●

# రసాయనిక ఎరువుల్లేని వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

పులి రాజు

వ్యవసాయంలో విషపూరితమైన క్రిమిసంహారక మందులను అధికంగా ఉపయోగించడం వల్ల ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సమస్యలపై తీవ్రమైన ఆరోపణలు పెరిగాయి. ప్రపంచ ఆరోగ్యసంస్థ అంచనా ప్రకారం ప్రపంచవ్యాప్తంగా పురుగుమందుల వాడకంవల్ల మూడు మిలియన్ల మంది ప్రజలను ప్రభావితం చేస్తుంది. సంవత్సరానికి 20వేల మంది మరణిస్తున్నారని అంచనా వేసింది. సంతాన ఉత్పత్తి కూడా తగ్గుతుంది. ఈ పురుగుల మందు వలన ప్రజల ఆరోగ్యం, భూమి, పర్యావరణం దెబ్బతింటున్నాయి. ప్రపంచంలో పురుగుల మందుల ఉత్పత్తుల్లో అమెరికా, జపాన్, చైనా, భారతదేశం నాలుగో స్థానంలో ఉన్నాయి. పురుగల మందుల ఉత్పత్తుల్లో భవిష్యత్తులో భారతదేశం 'ద గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్'గా తయారయ్యే అవకాశంఉంది. ప్రభుత్వం భారతదేశం ప్రతి సంవత్సరం సుమారు 54,140 మెట్రిక్ టన్నుల పెస్టిసైడ్స్‌ను ఉపయోగిస్తున్నాం. మొదటిస్థానంలో మహారాష్ట్ర 13,175 మెట్రిక్ టన్స్, రెండోస్థానంలో పంజాబ్ 11,688 మెట్రిక్ టన్నుల పురుగుల మందులను ఉపయోగిస్తున్నారు. దేశంలో పెస్టిసైడ్స్ మూలంగా ప్రతి సంవత్సరం 42వేల కోట్లరూపాయల టర్నోవర్ అవుతున్నట్లు అంచనా. వ్యవసాయ ఉత్పత్తులను పెంచి, పంటలను కాపాడే లక్ష్యంతో వ్యవసాయంలో పురుగుల మందులు కీలకపాత్ర పోషిస్తున్నాయి. భారతదేశంలో ప్రభుత్వ ఆమోదం పొందిన 318 పురుగుమందుల కంపెనీలు ఉన్నాయి. ప్రపంచంలో ఒక హెక్టార్‌కు సగటున 500 గ్రాముల పురుగుల మందులు ఉపయోగిస్తున్నారు. భారతదేశంలో ఒక హెక్టారుకు 381 గ్రాముల పురుగల మందులు వాడుతున్నాం. ప్రపంచ సగటుకంటే తక్కువ. ముఖ్యంగా కూరగాయల సాగు దాదాపు 13-14శాతం వరకు పురుగుమందులువాడతారు. మిరప, బెండకాయలో హెక్టారుకు 5.13 గ్రాముల పురుగుల మందును వాడుతున్నారు. దేశంలో రైతులు ఎక్కువగా నిరక్షరాస్యులు కావడంతో పురుగుల మందుల వాడకం దుకాణం యాజమానిపై ఆధారపడి వాడుతున్నారు. ఏ రోగానికి ఏ




మందుకొట్టాలో ఎంత మోతాదులో కొట్టాలో కూడా రైతులకు పెద్ద అవగాహనలేదు. పురుగుల బారిటనుండి పంటను రక్షించుకొని ఎక్కువ దిగుబడి రావాలని రైతులు పురుగుల మందు ఉపయోగిస్తున్నారు. విచక్షణారహిత వినియోగం పర్యావరణానికి హాని కలిగించడమే కాకుండా మానవులకు ఆరోగ్యానికికూడా హానికరం. హరిత విప్లవం ప్రారంభం అధిక దిగుబడినిచ్చే విత్తనాల అభివృద్ధి కోసం వ్యవసాయ రసాయనాల విస్తృత వినియోగం. తత్ఫలితంగా దేశం ఆహారఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించింది. దేశంలో 234 పురుగుమందులలో 24 రకాల పెస్టిసైడ్స్ కేన్సర్ కారకాలుగా గుర్తించబడ్డాయి. కూరగాయలు, పండ్లలో క్రిమిసంహారక మందులను నిరంతరం ఉపయోగించడం వల్ల మానవ శరీరంలో ఈ పురుగుల మందుల రసాయనాలు పేరుకుపోయి, ఫలితంగా కేన్సర్ వంటి వ్యాధులు వస్తున్నాయి. దేశంలో ప్రజలు వారి ఆహారం ద్వారా ప్రతిరోజూ 0.5మిల్లీ గ్రాముల క్రిమిసంహారకాలను తీసుకుంటున్నారని 'నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కేన్సర్ ప్రివెన్షన్ అండ్ రీసెర్చ్ సెంటర్' వెల్లడించింది. రాజీవ్‌గాంధీ కేన్సర్ ఇన్‌స్టిట్యూట్, పరిశోధనా కేంద్రం భారతదేశంలో కేన్సర్‌కు మొదటి కారణం పొగాకు, రెండవ కారణం పురుగుల మందుల వాడకం అని ధ్రువీకరించింది. పురుగులమందులు, రసాయనిక ఎరువుల ఉపయోగంతో మెదడు, కాలేయ, చర్మం పునరుత్పత్తిని, పక్షుల జనాభా తగ్గడానికి దారితీస్తుంది. పక్షుల, జంతువుల మరణాలపై ప్రభావం చూపుతుంది. పురుగుల మందులు, రసాయనిక ఎరువులు వాడకం వల్ల భూమిలో రోజురోజుకు వానపాముల సంఖ్య తగ్గిపోవడంతో పంటల ఉత్పత్తి తగ్గుతుంది. క్రిమిసంహారకాలను, రసాయన ఎరువులను పొలాలకి ప్రయోగించినప్పుడు అది మొదట మట్టినికలుషితం చేస్తుంది. తర్వాత భూగర్భజలాలను కలుషితం చేస్తాయి. తాగే నీటిపైన ప్రభావంతో పుట్టే పిల్లలు వివిధ రకాల అంగవైకల్యంతో పుడతారు. నరాల సంబంధమైన వ్యాధులు కాలేయవ్యాధులు, కంటి సమస్యలు లాంటి అనేకరకాలైన వ్యాధులు వస్తాయి. కాబట్టి రైతులు అవసరం మేరకే పురుగుల మందులను, రసాయనిక ఎరువులను వాడాలి. పురుగుల మందులను రసాయనిక ఎరువుల ఉపయోగాన్ని దానివల్ల వచ్చే నష్టాలను రైతులకు ప్రభుత్వాలు వివరించాలి. పురుగుల మందుల, రసాయనిక ఎరువుల కంపెనీలపైన ప్రభుత్వ నియంత్రణ ఉండాలి. ●

# ఓట్లలూటీతో ప్రజాస్వామ్యం ఖూనీ

జె.జె.సి.పి. బాబూరావు

అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా వర్ధిల్లుతున్న భారతదేశంలో నేడు నోట్లు, ఓట్లు, సీట్లు అనే ధోరణిలో ఎన్నికలు నిర్వహించబడుతున్న తరుణంలో నేడు ఏ ఎన్నికలు కూడా న్యాయంగా జరుగుతున్న దాఖలాలు కనిపించడం లేదు అనే విమర్శలు సర్వసాధారణంగా వెల్లువెత్తుతూనే ఉన్నాయి. సాధారణంగా ఎన్నికల్లో అభ్యర్థులు ఓట్ల కోసం ఓటర్లను అనేక విపరీత అంశాలతో ప్రభావితం చేస్తూ ప్రజాస్వామిక హననానికి పాల్పడుతున్నారు అనే విమర్శలు అనేకంగా వెలుగుచుస్తూనే ఉన్నాయి. ఎన్నికల అపహాస్య ప్రక్రియలో భాగంగా తాజాగా మరో కొత్త తరహాలో చండిగఢ్ మేయర్ ఎన్నికల అనంతరం ప్రిసైడింగ్ అధికారి బ్యాలెట్ పత్రాలను తారుమారు చేసి కెమెరాలకు అడ్డంగా దొరికిపోవడాన్ని గమనించవచ్చు. ఎన్నికల విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన ఒక ప్రిసైడింగ్ అధికారి తానే స్వయంగా బ్యాలెట్ పత్రాలను తారుమారు చేసి విరుద్ధ ఫలితాలను ప్రకటిస్తే ఇక ఆ ఎన్నికల ఫలితాలు బూటకం అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. చండీఘడ్ మేయర్ ఎన్నికల్లో బిజెపి నుంచి మనోజ్ సోంకర్, ప్రతిపక్షాల కూటమి అభ్యర్థిగా కుల్దీప్ సింగ్ పోటీ చేశారు. ఈ ఎన్నికలో సంఖ్యాపరంగా చూసుకుంటే ఆప్-కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించాల్సి ఉన్ననూ అలా జరగలేదు. ఓటు వేసిన ఆప్ -కాంగ్రెస్ పార్టీలకు చెందిన ఎనిమిది మంది కౌన్సిలర్ల బ్యాలెట్ పత్రాలను ప్రిసైడింగ్ అధికారి తారుమారు చేసి వాటిని చెల్లవని ప్రకటించి తద్వారా ప్రత్యర్థి పార్టీ అయిన బిజెపి పార్టీ అభ్యర్థి విజయం సాధించినట్లుగా ప్రకటించడం వివాదానికి దారితీసిన విషయాన్ని స్పష్టంగా గమనించవచ్చు. మొత్తం 36 మంది సభ్యులు గల చండీగఢ్ కార్పొరేషన్ కౌన్సిల్‌కి ఎన్నికలు జరగగా చండీగఢ్ మేయర్ ఎన్నికల లెక్కింపు జరిపిన రిటర్నింగ్ ఆఫీసర్ ఆప్-కాంగ్రెస్ కూటమి 20 ఓట్లు సాధించగా వాటిలో 8 ఓట్లు అస్పష్టంగా ఉన్నాయి అని పేర్కొని దరిమిలా ఆ ఓట్లు చెల్లవు అని ప్రకటించి అప్రజాస్వామికంగా వ్యవహరించిన తీరు ఏమాత్రం సహేతుకం కాదు. తత్ఫలితంగా ఆ బలాబలాలు తారుమారు కావడం అప్రజాస్వామ్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. అంతిమంగా అలా చెల్లిన ఓట్లలో ఆప్ అభ్యర్థికి 12, బిజెపి అభ్యర్థికి 16 ఓట్లు వచ్చాయి అని నిర్ధారించి 16 ఓట్లతో బిజెపి



అభ్యర్థి మనోజ్ సోంకర్ గెలిచినట్లుగా రిటర్నింగ్ అధికారి ప్రకటించడం వివాదానికి ఆజ్యం పోసింది. ఓట్ల లెక్కింపు సజావుగా జరిగి ఉంటే కాంగ్రెస్ పార్టీ మద్దతు కలిగిన ఆప్ అభ్యర్థి సునాయసంగా గెలిచి ఉండేవారు. కాని ఫలితాలు తారుమారు అయ్యాయి. ఎన్నికల ఓట్ల లెక్కింపు తీరును సవాల్ చేస్తూ ఆప్ కౌన్సిల్ కుల్దీప్ ఎన్నికపై స్టే ఇవ్వాలని ముందుగా హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు నిరాకరించడంతో ఆయన సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం గమనార్హం. ఈ పిటిషన్‌పై సిజెఐ, జస్టిస్ చంద్రచూడ్, జస్టిస్ పార్థీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం విచారణ జరిపి మేయర్ ఎన్నికలను నిర్వహించిన రిటర్నింగ్ అధికారి పనితీరును తప్పుపడుతూ అంతిమంగా ప్రజాస్వామ్యం ఖూనీ అయినది' అని ఘాటు వ్యాఖ్యలు చేయడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. రిటర్నింగ్ అధికారి వ్యవహరించాల్సిన తీరు ఇదేనా? ఎన్నికలను నిర్వహించాల్సిన తీరు ఇలాగేనా? అని ఆ రిటర్నింగ్ అధికారిపై సుప్రీంకోర్టు ధర్మాసనం తీవ్రస్థాయిలో ఘాటు వ్యాఖ్యలు చేయడాన్ని ప్రజలు, ప్రజాస్వామికవాదులు స్వాగతించడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. బ్యాలట్ పత్రం మీద ఓటరు వేసిన గుర్తును స్వయంగా రిటర్నింగ్ అధికారి చేతితో చెరిపేసి ఫలితాన్ని తారుమారు చేసిన దృశ్యాన్ని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం వీడియోలో చూసి తీవ్ర అసహనాన్ని వ్యక్తీకరించడాన్ని గమనించవచ్చు. ఓట్లను చెరిపేయడానికి వీలులేని విధంగా బ్యాలట్ పేపర్‌లను రూపొందించే విధంగా ఎన్నికల కమిషన్ తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఈ ఘటన సూచిస్తుంది అని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఎన్నికల నిర్వహణ, కౌంటింగ్ సమయంలో ప్రిసైడింగ్ అధికారి వ్యవహరించిన తీరును ధర్మాసనం తీవ్రంగా తప్పుపట్టడాన్ని చాలా స్పష్టంగా గమనించవచ్చు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారు. ఇది ప్రజాస్వామ్యం హత్యే. ఆయనపై విచారణ జరపాలి అని సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేయడాన్ని ప్రజలు ప్రజాస్వామికవాదులు హర్షించడం ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. బ్యాలెట్ పేపర్లు, వీడియోలతో సహా ఈ ఎన్నికకు సంబంధించిన అన్ని రికార్డులనూ భద్రపర్చాలని, వాటన్నింటినీ పంజాబ్, హర్యానా హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌కు అందచేయాలి అని ధర్మాసనం ఆదేశించడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. ఏదిఏమైనా ఎన్నికల కమిషన్ ఇలాంటి ప్రజాస్వామ్యహత్యా ఘటనలు పునరావృతం కాకుండా కఠిన మార్గదర్శకాలు అమలు పరుస్తూ సజావుగా ఎన్నికలప్రక్రియని నిర్వహించే దిశగా ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ●

## పాక్‌లో నవాజ్ పార్టీ.. పిపిపి సంకీర్ణ సర్కార్

### ప్రధానిగా తెరపైకి బెనజీర్ భుట్టో తనయుడు

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 13:** ఇటీవల జరిగిన పాకిస్తాన్ సార్వత్రిక ఎన్నికల్లో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ దక్కలేదు. మొత్తం 265 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ సారథ్యంలోని పాకిస్తాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ పార్టీ నుంచి పోటీ చేసిన స్వతంత్రులు 101 చోట్ల విజయం సాధించారు. తర్వాత నవాజ్ షరీఫ్ పార్టీ పాకిస్థాన్ ముస్లిం లీగ్ ఎన్ 75 చోట్ల, పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ 54 సీట్లలో గెలుపొందాయి. ఎవరికీ పూర్తిస్థాయి సంఖ్యాబలం లేకపోవడంతో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు ప్రయత్నాలు ఊపందుకున్నాయి. సైన్యం ఆశీస్సులు పుష్కలంగా ఉన్న నవాజ్ షరీఫ్ పాకిస్తాన్ పగ్గాలు చేపట్టేందుకు దాదాపు రంగం సిద్ధమైంది. షరీఫ్ నేతృత్వంలోని పిఎంఎల్‌ఎన్, బిలావల్ భుట్టో జర్దారీ నాయకత్వంలోని పిపిపిలు సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుకు సూత్రప్రాయంగా అంగీకరించాయి. అయితే, అధికార పంపకంపై కొన్ని కీలక ప్రతిపాదనలు ముందుకొచ్చినట్లు సమాచారం. తమ అధ్యక్షుడు బిలావల్ భుట్టో జర్దారీకి ప్రధాని పదవి కావాలని పిపిపి గట్టిగా పట్టుబడినట్లు తెలు



స్తోంది. దీంతో ప్రధాని పదవిని పిఎంఎల్ ఎన్ మూడేళ్లు, పిపిపి రెండేళ్లు పంచుకోవాలన్న ప్రతిపాదనపైనా కసరత్తు జరుగుతోందని బిలావల్ వర్గాలు చెబుతున్నాయి. అలాగే, ప్రావిన్సుల్లోనూ ఈ రెండు పార్టీల సంకీర్ణ ప్రభుత్వాలను ఏర్పాటు చేయడానికి చర్చలు జరుగుతున్నాయి. అక్కడ కూడా ముఖ్యమంత్రి పదవి కూడా ఫిఫ్టీ ఫిఫ్టీ విధానానికి పట్టుబడుతున్నారు. గతంలో 2013 ఎన్నికలప్పుడు బలూచిస్థాన్ ప్రావిన్సుల్లో పిఎంఎల్‌ఎన్, నేషనల్ పార్టీలు సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుచేయగా సిఎం పదవిని చెరో రెండున్నరేళ్లు దక్కింది.

## కర్ణాటకలో మారనున్న సమీకరణాలు

## ఎన్నికల బరిలోకి రాజ్‌కుమార్ ఫ్యామిలీ!

**బెంగళూరు, ఫిబ్రవరి 13:** మాజీ ముఖ్యమంత్రి కుటుంబంలోని ముగ్గురి మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో శివమొగ్గ లోక్‌సభ నియోజకవర్గం సీటు పంపిణీ విషయంలో ఏ విషయం కొలిక్కిరాలేదు. మాజీ ముఖ్యమంత్రి బంగారప్ప కుమార్తె, కన్నడ కంఠీరవుడు డాక్టర్ రాజ్‌కుమార్ ఇంటి పెద్ద కోడలు. హ్యాట్రిక్ హీరో డాక్టర్ శివరాజ్‌కుమార్ భార్య గీతా శివరాజ్‌కుమార్ ఈ సారి ఎలాగైనా లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసి గెలవాలనే పట్టుదలతో ఉన్నారని వెలుగు చూసింది. కర్ణాటకలోని 28 లోక్‌సభ నియోజకవర్గాల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవాలని కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్లాన్ చేసింది. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో చేసిన తప్పుతో అధికారానికి దూరం అయిన బిజెపి ఎలాగైనా లోక్‌సభ ఎన్నికల్లో మళ్లీ పుంజుకోవాలని ప్రయత్నాలు చేస్తోంది. శివమొగ్గతో పాటు చాలా నియోజవర్గాల్లో ఇన్‌చార్జి మంత్రులు పోటీకి దిగే అవకాశం ఉందని కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు నాయకులు చెబుతున్నారు. శివమొగ్గ నుంచి కర్ణాటక మాజీ సిఎం బంగారప్ప కుమారుడు, ప్రస్తుత మంత్రి మధు బంగారప్ప బరిలోకి దిగుతారని వెలుగు చూడటం ఉత్కంఠగా మారింది. మరోవైపు మంత్రి మధు బంగారప్ప సోదరి, హ్యాట్రిక్ హీరో శివకుమార్ భార్య గీతా శివకుమార్ కూడా శివమొగ్గలో పోటీ చేయడానికి ప్రయత్నిస్తున్నారని మీడియాలో ప్రచారం సాగుతోంది. శివమొగ్గ సీటు గీతా శివరాజ్ కుమార్‌కు ఇచ్చి ఉత్తర



కన్నడ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఆమె సోదరుడు కుమార్ బంగారప్ప లేదా ఆర్ దేశ్ పాండేకి ఇవ్వాలని సిద్ధరామయ్య, డికెశివకుమార్ ఆలోచిస్తున్నారని తెలిసింది. కుమార్ బంగారప్ప శివమొగ్గ లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారని జోరుగా ప్రచారం జరుగుతోంది. కుమార్ బంగారప్పను రంగంలోకి దించి ఈడిగ కులం ఓట్లు రాబట్టి బిజెపికి మాస్టర్ స్ట్రోక్ ఇచ్చేందుకు కాంగ్రెస్ సిద్ధమైందని తెలిసింది. మరోవైపు ఉత్తర కన్నడలో గీతా శివరాజ్‌కుమార్, శివమొగ్గలో కుమార్ బంగారప్ప పోటీ చేస్తారని ప్రచారం జరుగుతోంది. కుటుంబ కలహాలు సద్దుమణిగేలా సిఎం సిద్ధరామయ్య, డికె శివకుమార్ బంగారప్ప ఫ్యామిలీ విషయంలో చర్చలు జరుపుతారని తెలిసింది. ఇదే విషయం ఆలోచించి దక్షిణ కన్నడ లోక్‌సభ ఎన్నికల ఇన్‌ఛార్జ్ మంత్రిగా మధు బంగప్పను నియమించినట్లు సమాచారం. ఉత్తర కన్నడ, దక్షిణ కన్నడ ఎన్నికల ప్రచారంలో మధుబంగప్ప చురుకుగా పాల్గొంటున్నారు. శివమొగ్గలో కుమార్ బంగారప్పను తీసుకురావాలని కాంగ్రెస్ హైకమాండ్ మాస్టర్‌ప్లాన్ వేసింది. గతంలో కుమార్ బంగారప్ప కాంగ్రెస్‌లో చేరేందుకు మొగ్గు చూపారు. అదే సమయంలో కుమార్ బంగారప్ప కాంగ్రెస్‌లో చేరడానికి ఆయన సొంత సోదరుడు, ప్రస్తుత మంత్రి మధుబంగప్ప అడ్డు పడుతున్నారని, అందుకే సిద్ధరామయ్య సందిగ్ధంలో పడ్డారని ప్రచారం జరిగింది.



## సినీనటి జయప్రదను వెంటనే అరెస్ట్ చేయండి

### ప్రజాప్రతినిధుల కోర్టు ఆదేశాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి13:** సినీనటి, మాజీ ఎంపి జయప్రదను సమస్యలు చుట్టుముట్టాయి. ఆమెను వెంటనే అరెస్ట్ చేయాలని ప్రజాప్రతినిధుల కోర్టు పోలీసులను ఆదేశించింది. వివరాల్లోకి వెళ్తే 2019 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి ఎంపి అభ్యర్థిగా యూపిలోని రాంపూర్ నుంచి జయప్రద పోటీ చేశారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారంటూ ఆ సమయంలో ఆమెపై అక్కడ కేసులు నమోదయ్యాయి. ఈ కేసులకు సంబంధించిన విచారణ ప్రజాప్రతినిధుల కోర్టులో జరిగింది. అయితే కోర్టుకు హాజరు కావాలంటూ ఎన్నిసార్లు నోటీసులు జారీ చేసినా ఆమె స్పందించలేదు. దీంతో గతంలో ఒకసారి ఆమెకు నాన్‌బెయిలబుల్ వారెంట్‌ను జారీ చేయాలని కోర్టు ఆదేశించింది. ఇప్పటి వరకు ఏడు సార్లు వారెంట్ జారీ చేసిన పోలీసులు ఆమెను అరెస్ట్ చేయలేదని ప్రభుత్వ న్యాయవాది వాదించారు. ఈ క్రమంలోనే ఆమెను వెంటనే అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచాలని రాంపూర్ ఎస్పీని కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 27కి వాయిదా వేసింది.

## కోటాలో మరో విద్యార్థి బలన్మరణం..



### యేడాదిలో నాలుగో ఘటన

**కోటా, ఫిబ్రవరి 13:** రాజస్థాన్‌లోని కోటాలో విద్యార్థుల వరుస ఆత్మహత్యలు కలవరపెడుతున్నాయి. ఐఐటి జెఇఇకి సిద్ధమవుతోన్న మరో విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఆత్మహత్యల కట్టడికి చర్యలు చేపడుతున్నప్పటికీ, ఈ యేడాదిలో ఇది నాలుగో మరణం కావడం ఆందోళన కలిగిస్తోంది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, ఝార్ఖండ్‌కు చెందిన శుభ్ చౌధరీ, గత రెండేళ్లుగా ఐఐటి జెఇఇకి సిద్ధమవుతున్నాడు. సోమవారం జెఇఇ మెయిన్ ఫలితాలు వెల్లడయ్యాయి. ఈ పరీక్షలో తన అంచనాకు తగ్గట్టుగా మార్కులు సాధించలేక పోయాడు. ఫలితాలు చూసుకున్న తర్వాత గదికి వచ్చేశాడు. మంగళవారం ఉదయం సీలింగ్‌కు ఉరేసుకుని వేలాడుతున్న అతడి మృతదేహాన్ని గుర్తించారు. పోలీసులు శుభ్ కుటుంబానికి సమాచారం ఇచ్చారు. శవపరీక్ష తర్వాత పూర్తి వివరాలు తెలుస్తాయని వెల్లడించారు. వివిధ పోటీపరీక్షల కోచింగ్ సెంటర్లకు ప్రసిద్ధి చెందిన 'కోటా'లో ఇతర రాష్ట్రాల నుంచి ఎంతో మంది విద్యార్థులు వచ్చి శిక్షణ పొందుతారు. ఒత్తిడితోనే ఇలా బలవన్మరణానికి పాల్పడుతున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈఆత్మహత్యలు తగ్గించేందుకు రాజస్థాన్ ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోంది. కోటాలోని విద్యార్థుల కోసం హెల్ప్‌లైన్ నంబర్లు అందుబాటులో ఉంచింది.

## లోక్‌సభలో ఐదేళ్లలో ఒక్కసారి కూడా మాట్లాడని 9మంది ఎంపిలు

### వారిలో ఆరుగురు బిజెపి సభ్యులే!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** మరికొన్ని రోజుల్లో దేశంలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఇటీవలే పార్లమెంట్ సమావేశాలు ముగియగా.. కేంద్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. దీంతో ఈ ఐదేళ్ల కాలానికి లోక్‌సభ సమావేశాలు ముగిశాయి. 17వ లోక్‌సభ చివరిగా మొన్నటికే వాయిదా పడింది. ఈ క్రమంలోనే లోక్‌సభ సెక్రటేరియట్ కొన్ని ఆసక్తికర అంశాలను వెల్లడించింది. ఈ 17వ లోక్‌సభకు ఎన్నికైన వారిలో 9 మంది ఎంపిలు. ఈ ఐదేళ్ల కాలంలో ఒక్కసారి కూడా సభలో మాట్లాడలేదని పేర్కొంది. ఆ 9 మంది ఎంపిలు ఎలాంటి చర్చలో పాల్గొనలేదని తెలిపింది. 17వ లోక్‌సభ సమావేశాలు ఈ నెల 10న నిరవధికంగా వాయిదా పడ్డాయి. అంటే మళ్లీ లోక్‌సభకు ఎన్నికలు జరిగి కొత్త ఎంపిలు ఎన్నిక అయిన తర్వాత 18వ లోక్‌సభ కొలువుదీరనుంది. ఎన్నికలకు కొన్ని రోజుల సమయం ఉన్నా.. పార్లమెంట్ సమావేశాలు మాత్రం ముగిశాయి. అయితే గత ఐదేళ్ల కాలంలో లోక్‌సభలో 9 మంది ఎంపిలు



ఒక్కసారి కూడా నోరు విప్పలేదని తాజాగా లోక్‌సభ సచివాలయం తెలిపింది. ఇక ఆ తొమ్మిది మంది ఎంపిల్లో బాలీవుడ్ స్టార్లు సన్నీ డియోల్, శత్రుఘ్నసిన్హా ఉన్నారు. సన్నీడి యోల్ తొలిసారిగా గురుదాస్‌పూర్ నుంచి ఎన్నికయ్యారు. అయితే గత ఐదేళ్లలో సన్నీడియోల్ కొన్ని సందర్భాల్లో లిఖితపూర్వక సమాధానాలు ఇవ్వగా.. ఇక శత్రుఘ్నసిన్హా మాత్రం ఆ మాత్రం కూడా చేయలేదని లోక్‌సభ సెక్రెటేరియట్ వెల్లడించింది.

2019లో 17వ లోక్‌సభ కొలువుదీరగా.. తొలి సమావేశాలు జూన్ 17న ప్రారంభమయ్యాయి. లోక్‌సభలో ఉన్న మొత్తం 543 ఎంపిలలో ఈ 5 యేళ్ల కాలంలో ఎటువంటి చర్చలో పాల్గొనని వారి సంఖ్య 9మంది కాగా.. అందులో ఆరుగురు ఎంపిలు బిజెపికి చెందినవారే కావడం గమనార్హం. మిగిలిన వారిలో ఇద్దరు తృణమూల్ కాంగ్రెస్, మరొకరు బిఎస్పీ ఎంపి ఉన్నారు. తృణమూల్ కాంగ్రెస్‌పార్టీ నుంచి శత్రుఘ్న సిన్హా తోపాటు దిబ్యేందు అధికారి.. బిఎస్పీ నుంచి ఎంపి అతుల్‌కుమార్ సింగ్ లోక్‌సభ ఐదేళ్ల కాలంలో మాట్లాడలేదు. ఇక బిజెపి నుంచి సన్నీడియోల్‌పాటు రమేశ్ చందప్ప జిగజినాడి, బిఎన్ బచేగౌడ, ప్రధాన్ బారువా, అనంత్ కుమార్ హెగ్డే, వి శ్రీనివాస్ ప్రసాద్ ఉన్నారు.

2022 ఏప్రిల్ 16వ తేదీన జరిగిన లోక్‌సభ ఉపఎన్నికల్లో టిఎంసి తరపున పోటీ చేసిన శత్రుఘ్నసిన్హా విజయం సాధించి లోక్‌సభలో అడుగుపెట్టారు. లోక్‌సభలో జరిగేప్రశ్నో త్తరాలు, జీరో అవర్‌లో సన్నీడియోల్ ఒక్కసారి కూడా పాల్గొనకపోవడం గమనార్హం. అయితే సభలో మాట్లాడాలని స్పీకర్ ఓంబిర్లా రెండుసార్లు సన్నీ డియోల్‌ను కోరినా ఆయన నోరు విప్పలేదని తెలుస్తోంది.



## బిజెపిలో చేరిన అశోక్ చవాన్..

**ముంబై, ఫిబ్రవరి 13:** సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మహారాష్ట్రలో సీనియర్ నేతలు కాంగ్రెస్ పార్టీని వీడుతున్నారు. ఇటీవల హస్తం పార్టీలో ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన మాజీ ముఖ్యమంత్రి అశోక్ చవాన్ బిజెపిలో చేరారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా ప్రకటించారు. రాజ్యసభ ఎన్నికలకు బుధవారం నామినేషన్ వేయనున్నారు. చవాన్ విలేకరులతో మాట్లాడుతూ, ఈ రోజు నా జీవితంలో కొత్త రాజకీయ ప్రయాణానికి నాంది. బిజెపిలో చేరడం నా స్వతంత్ర నిర్ణయం అని అన్నారు. చవాన్ 2014-2019లో రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్‌గా బాధ్యతలు నిర్వహించారు. అభ్యర్థుల ఎంపిక విషయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నానా పటోలేతో ఉన్న విభేదాలే ఆయన రాజీనామాకు దారితీసి ఉండొచ్చని వార్తలు వచ్చాయి. కాగా కొద్ది కాలంగా మహారాష్ట్రలోని కాంగ్రెస్ నాయకులు ఆ పార్టీకి గుడ్‌బై చెబుతున్నారు. సీనియర్ నాయకుడు, కేంద్ర మాజీ మంత్రి మిలింద్ దేవ్‌రా ఇటీవల కాంగ్రెస్‌కు వీడ్కోలు పలికి ఏక్‌నాథ్ శిందే శివసేలో చేరారు. ఆ తర్వాత 48యేళ్లుగా పార్టీలో ఉన్న బాబా సిద్దిక్ కాంగ్రెస్ నుంచి అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సిపిలో చేరిన విషయం విదితమే. బిజెపి ముంబయి కార్యాలయంలో పార్టీ అధినేతలు, డిప్యూటిసిఎం దేవేంద్ర ఫడ్నవిస్‌ల సమక్షంలో పార్టీ సభ్యత్వం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇకనేటినుంచి తాను తన జీవితంలో కొత్తకెరీర్‌ను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీని విమర్శించడం కానీ, పార్టీపరంగా ఎవ్వరినీ విమర్శించని అశోక్‌చవాన్ హుందాగా వ్యవహరించారు. అయితే బిజెపి ఆయనకు రాజ్యసభ సభ్యత్వం హామీ ఇవ్వడం వల్లనే ఆయన పార్టీకి రాజీనామాచేసి బిజెపిలో చేరినట్లు కాంగ్రెస్ వర్గాలు ఆరోపిస్తున్నాయి.

## ఎన్నికల కమిషనర్ల నియామక చట్టంపై స్టేకు సుప్రీం నిరాకరణ


**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** కేంద్ర ఎన్నికల సంఘంలో కమిషనర్లు, ముఖ్య ఎన్నికల కమిషనర్ నియామకాలకు సంబంధించి కేంద్రంతెచ్చినచట్టంపై స్టే విధించేందుకు సుప్రీం బెంచ్ నిరాకరించింది. ఇదే అంశంపై దాఖలయిన ఈ కేసును పెండింగ్ కేసుల జాబితాలో ఉంచాలని సూచించింది. ఈ పిటిషన్లన్నింటినీ ఏప్రిల్‌నెలలోనే విచారణ చేస్తామని, సార్వత్రిక ఎన్నికలకు ముందు మాత్రమే వీలువుతుందని కోర్టు సూచించింది. అయితే ఇందుకు సంబంధించి వివరణ ఇవ్వాలని కేంద్రానికి సుప్రీం నోటీసులు జారీచేసింది. ప్రజాస్వామ్య సంస్కరణల సంఘం ఇందుకు సంబంధించి ఒక కొత్తపిటిషన్‌ను దాఖలుచేసింది. ఈకేసును ఎడిఆర్ తరపున వాదిస్తున్న ప్రశాంత్ భూషణ్ ఈపిటిషన్‌పై వాదనలు వినిపిస్తూ చట్టాన్ని రద్దుచేయాల్సిన అవసరం ఉందని, ఎందుకంటే ఎన్నికల కమిషనర్లలో ఒకరయిన అనూప్‌చంద్రపాండే బుధవారం రిటైర్ అవుతున్నారని చెప్పారు. ఇక కొత్తచట్టం ప్రకారం చూస్తే ముగ్గురుసభ్యుల కమిటీ సిఫారసుతోనే నియామకాలుజరుగుతాయని ఉందని చెప్పారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని మినహాయించి ఈసారి ప్రధానినరేంద్రమోడీ, కేంద్ర మంత్రివర్గంనుంచి ఒకరు అని ఉన్నారు. మూడో వ్యక్తిగా చీఫ్‌జస్టిస్‌ను ఈసారి కమిటీలో చేర్చకపోవడం ఏమిటని అన్నారు. సుప్రీంబెంచ్‌పై ఇద్దరు న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ దీపాంకర్ గుప్తాలుమాట్లాడుతూ రాజ్యాంగ విలువలపై చర్చలు అనవసరం అన్నారు. మేం తాత్కాలిక ఊరటను ఇవ్వలేమని, రాజ్యాంగ విలువలు, కాలపరిమితికి సంబంధించి ఎప్పుడూ అనవసరంగా భావించకూడదని తాత్కాలిక ఉపశమనం కల్పించేందుకు అవసరమయిన పారామీటర్లు ఏమిటన్నది మాకు తెలుసునని బెంచ్ న్యాయవాది ప్రశాంత్‌భూషణ్‌కు వివరించింది. గతనెలలో కూడా కోర్టు ఈ చట్టాన్ని రద్దుచేసేందుకు నిరాకరించింది. కాంగ్రెస్ నాయకుడు జయఠాకూర్ దాఖలుచేసిన ఈ పిటిషన్‌ను ఇప్పటికే పరీక్షించామని, కేంద్రానికి నోటీసులు,ఎన్నికల సంఘానికి కూడా నోటీసులు పంపించామని జడ్జిలువివరించారు. ఈచట్టంద్వారా ప్రధాని నరేంద్రమోడీ, అధికారంలో ఉన్న బిజెపికి ఎన్నికల సంఘం కమిషనర్లనియామకంపై పట్టు మరింతపెరుగుతుందని, నిష్పాక్షిక నియామకాలు అంటూ ఉండవని జయాఠాకూర్ వాదించారు. ఇకపై మోడీయే ఎన్నికల కమిషన్‌ను పర్యవేక్షించే విధంగా తయారవుతుందన్నారు. గత ఏడాది మార్చిలో జరిగిన విచారణలో కోర్టుకూడా మూడో వ్యక్తిగా సుప్రీంప్రధాన న్యాయమూరినత ఉంటారని అన్నారు. అయితే వివాదాస్పదంగా



ఈ నిర్ణయాన్ని తిప్పికొడుతూ ప్రభుత్వం బిల్లును పాస్‌చేసింది. చీఫ్‌జస్టిస్ స్థానంలో కేంద్ర కేబినెట్‌నుంచి ఒకరిని నియమించింది. ఈ బిల్లును లోక్‌సభలో గత ఏడాది డిసెంబరులోనే ఆమోదించారు. అయితే విపక్షం మాత్రం ఈ బిల్లుపట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తంచేస్తూ ఈ బిల్లు వల్ల ఎన్నికల సంఘం స్వతంత్రప్రతిపత్తిని హరించినట్లవుతుందని వాదించింది.

## ఉక్రెయిన్‌పై తొలిసారి జిర్కాన్ క్షిపణిని ప్రయోగించిన రష్యా..

**మాస్కో, ఫిబ్రవరి 13:** రష్యా తన అమ్ముల పొదిలోని అత్యాధునిక అస్త్రాన్ని ఉక్రెయిన్‌పై ప్రయోగించింది. ఈ విషయాన్ని మాస్కో బహిర్గతం చేయకపోయినా, కీవ్ ఫోరెన్సిక్ పరిశోధనా సంస్థ బృందం గుర్తించింది. ఫిబ్రవరి 7వ తేదీన కీవ్‌పై జరిగిన ఒక దాడిలో జిర్కాన్ హైపర్‌సోనిక్ క్రూజ్ క్షిపణిని వాడినట్లు ఆ బృందం వెల్లడించింది. 'సేకరించిన శకలాలు, విడిభాగాల ముక్కలు, దాడి జరిగిన తీరు ఆధారంగా ఇది ఏమిటో గుర్తించాము. యుద్ధంలో తొలిసారి రష్యా జిర్కాన్‌ను ప్రయోగించింది' అని ఆ సంస్థ ప్రకటించింది. కాకపోతే దీనిని ఎక్కడి నుంచి ప్రయోగించారనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. ఇప్పటికే మాస్కో నుంచి నిత్యం జరుగుతున్న దాడులతో కీవ్ గగనతల రక్షణ వ్యవస్థ పూర్తిగా అలసిపోయింది. తాజాగా రష్యా జిర్కాన్ క్షిపణుల వినియోగం ప్రారంభించడంతో ఉక్రెయిన్ సమస్యలు మరింత పెరిగినట్లయింది. ఒక్కసారి ఈ క్షిపణి గాల్లోకి ఎగరడం మొదలుపెడితే దానిని ప్రపంచంలోని ఏ అత్యున్నత గగనతల రక్షణ వ్యవస్థ అడ్డుకోలేదు. అమెరికాకు చెందిన మిసైల్ డిఫెన్స్ అడ్వొకసి అలయన్స్ అంచనా ప్రకారం ఈ క్షిపణి గంటకు 9,900 కిలోమీటర్ల వేగంతో



ప్రయాణించగలదు. వారు చెప్పిన సమాచారం నిజమైతే, ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన క్షిపణి జిర్కాన్. దానిని అడ్డుకోవడం అసాధ్యం. ఈ క్షిపణి ప్రయాణించే సమయంలో వేగానికి చుట్టూ ప్లాస్మా మేఘంతో వలయం ఏర్పడుతుంది. గగనతల రక్షణ వ్యవస్థల నుంచి వచ్చే రాడార్ సంకేతాలను అది తనలో కలిపేసుకొని ప్రతిఫలించనివ్వదు. దీంతో ఈ క్షిపణిని గుర్తించలేం అని ఆ సంస్థ తన వెబ్‌సైట్‌లో పేర్కొంది. అమెరికాకు చెందిన ఏజిస్ క్షిపణి రక్షణ వ్యవస్థకు శత్రు అస్త్రాలను నేలకూల్చడానికి 8-10 సెకన్ల సమయంల అవసరం. ఇంత స్వల్ప వ్యవధిలో జిర్కాన్ 20 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. అందువల్ల ఏజిస్ క్షిపణికి కూడా అది అందదని రష్యా నిపుణులు చెబుతున్నారు. గతేడాది జనవరిలో జరిగిన ఓ కార్యక్రమంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ మాట్లాడుతూ తమ దేశాన్ని విదేశీ శక్తుల నుంచి కాపాడడానికి జిర్కాన్ ఓ నమ్మదగిన ఆయుధమన్నారు.

## దేశంలో కరోనా తాజా కేసులు-123, మరో నలుగురు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి13:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 123 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా నలుగురు మృతి.

దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,27,348కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,93, 006మంది కోలుకోగా 876 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,466కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,75,567 కి చేరగా,80,26,759 మంది వరకు కోలుకున్నారు.1,48,589 మంది ప్రాణాలు కోల్పోయారు.

కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,17,544కి చేరింది.అందులో 68,45,427 మంది కోలుకున్నారు. 72,102మంది మరణించారు.

## శ్రీలంక, మారిషస్‌లో భారత్ యుపిఐ సేవలు

### మూడు దేశాల ప్రధానులచే ప్రారంభం

**అబుదాబి, ఫిబ్రవరి 13:** యుపిఐ సేవలు శ్రీలంక, మారిషస్ దేశాల్లో ప్రారంభమయ్యాయి. భారత, శ్రీలంక, మారిషస్ ప్రధానులు నరేంద్రమోడీ, రణిల్ విక్రమసింఘే, ప్రవింద్ జుగ్నాథ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డిజిటల్ చెల్లింపులను ప్రారంభించారు. గత యేడాది జులైలో శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే భారత పర్యటన సందర్భంగా శ్రీలంకలో యుపిఐ సేవలకు సంబంధించి ఒప్పందంపై సంతకం చేసిన విషయం విదితమే. ఈ క్రమంలో రెండు దేశాల్లో యుపిఐ సేవలను ప్రారంభించిన తర్వాత ప్రధాని మోడీ మాట్లాడుతూ హిందూ మహాసముద్ర ప్రాంతంలోని మూడు దేశాలకు ఇది ప్రత్యేకమైన రోజు అని పేర్కొన్నారు. నేడు



మనం మన చారిత్రక సంబంధాలను ఆధునిక డిజిటల్ మార్గంలో అనుసంధానిస్తున్నామని.. ప్రజలకిచ్చిన అభివృద్ధి వాగ్దానాలకు ఇదే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఫిన్‌టెక్ కనెక్టివిటీ క్రాస్ బోర్డర్ లావాదేవీల్లో సహాయం చేయడమే కాకుండా సరిహద్దుల మధ్య సంబంధాలను బలోపేతం చేస్తుందన్నారు. డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ భారతదేశంలో పెద్దమార్పును తీసుకువచ్చిందని, పల్లెల్లో చిన్న వ్యాపారులు సైతం డిజిటల్ చెల్లింపులు చేస్తున్నారని, ఇందులో సౌలభ్యంతోపాటు వేగం కూడా ఉంటుందన్నారు. 'నైబర్‌హుడ్ ఫస్ట్' అనేది భారత దేశ విధానమన్నారు. మారిషస్‌లో యుపిఐ సేవల ప్రారంభంపై ఆ దేశ ప్రధాని ప్రవింద్ జుగ్నాథ్ హర్షం వ్యక్తం చేశారు. రూపేకార్డ్‌ను జాతీయ చెల్లింపుల స్విచ్‌తో కోబ్రాండ్ చేసినట్లు పేర్కొన్నారు. మారిషస్‌లో దేశీయ కార్డ్‌గా పరిగణించబడుతుందన్నారు. భారత్-మారిషస్ సాంస్కృతిక, వాణిజ్యంతో సంబంధాలను పంచుకుంటున్నామన్నారు. ఇది శతాబ్దాలుగా ఉందని.. దాన్ని కొత్త దిశలో తీసుకెళ్తున్నామన్నారు. శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే మాట్లాడుతూ రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధానికి అభినందనలు తెలిపారు. యుపిఐ సేవల ప్రారంభంతో రెండు దేశాల మధ్య సాంస్కృతిక, ఆర్థిక సంబంధాలను ప్రతిబింబిస్తున్నారు.

## అమెరికా అధ్యక్ష బాధ్యతలకు సిద్ధమే: కమలా హారిస్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 13:** అమెరికా అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించడానికి తాను సిద్ధమేనని ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ అన్నారు. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయం వెల్లడించారు. అధ్యక్షుడు జో బైడెన్ జ్ఞాపకశక్తి, వయసుపై తీవ్ర విమర్శలు వస్తోన్న వేళ, ఆమె స్పందన ఆసక్తికరంగా మారింది. అమెరికా అధ్యక్షుడిగా ఉన్న వ్యక్తి ఏదైనా అనూహ్య పరిస్థితిలో ఆ పదవి నుంచి దిగిపోవాల్సి వస్తే, ఉపాధ్యక్ష పదవిలో ఉన్న వారు ఆ బాధ్యత చేపడతారు. అలా చూస్తే, హారిస్‌కే ఆ బాధ్యతలు దక్కుతాయి. అయితే ఆ బాధ్యతలు చేపట్టే విషయంలో ఆమె సామర్థ్యంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ అనుమానాలను తోసిపుచ్చుతూ, 'నేను అధ్యక్ష బాధ్యతలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నాను. అందులో ఎలాంటి సందేహం లేదు. నన్ను గమనించిన ప్రతి ఒక్కరికీ నా సామర్థ్యం గురించి తెలుసు' అని బదులిచ్చారు. వయసురీత్యా వచేనచ ఇబ్బందుల వల్ల బైడెన్ జ్ఞాపకశక్తిలో అనేక లోపాలను గుర్తించినట్లు ఇటీవల ఒక నివేదిక పేర్కొంది. దానికి రెండు రోజుల ముందు హారిస్ ఇంటర్వ్యూ జరిగింది. 81యేళ్ల



వయసున్న బైడెన్ జ్ఞాపకశక్తి చాలా తక్కువగా ఉందని ఆ నివేదిక పేర్కొంది. జీవితంలోని కీలక సంఘటనలను కూడా ఆయన జ్ఞాపకం తెచ్చుకోలేక పోయారని తెలిపింది. కుమారుడి మరణం విషయమూ గుర్తులేదని ఆ నివేదిక పేర్కొంది. బైడెన్‌ను ప్రత్యేకంగా ఇంటర్వ్యూ చేసిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ స్పెషల్ కౌన్సిల్ రాబర్ట్ హుర్ ఈ నివేదికను రూపొందించారు. దీనిని వైట్‌హౌస్ తీవ్రంగా ఖండించింది. అలాగే హారిస్ కూడా బైడెన్‌ను ప్రత్యేకంగా ఇంటర్వ్యూ చేసిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ స్పెషల్ కౌన్సిల్ రాబర్ట్ హుర్ ఈ నివేదికను రూపొందించారు. దీనిని వైట్ హౌస్ తీవ్రంగా ఖండించింది. అలాగే హారిస్ కూడా బైడెన్‌కు మద్దతుగా స్పందించారు. ఎన్నికలు సమీపిస్తోన్న వేళ వెలువడిన ఈ నివేదిక రాజకీయ ప్రేరేపితమని తోసిపుచ్చారు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# సిద్ధాంతం, నడిపూడి ఓపెన్ ఇసుక ర్యాంప్ లు పరిశీలించిన జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి

భీమవరం ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ మండలం సిద్ధాంతంలో రెండు, నడిపూడిలో రెండు ఇసుక ర్యాంప్ లను మంగళవారం సెబ్ అడిషనల్ ఎస్పీ ఏటివి రవికుమార్, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి పరిశీలించారు. ఆచంట మండలం కోడేరు, కరుగోరుమిల్లి గ్రామాల్లో రెండు ఇసుక ర్యాంప్ లను అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ రెండు మండలాలలో ఆరు ఇసుక త్రవ్వకాలు పున: ప్రారంభించుటకు పర్యావరణ అనుమతులు కోసం దరఖాస్తు చేయడం జరిగిందని ఆమె అన్నారు. ఈలోగా ఇసుకు అక్రమ తవ్వకాలు, అక్రమ రవాణా జరుగుతున్నాయో లేదో అని క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందని ఆమె తెలిపారు. అక్రమ తవ్వకాలు జరిపేందుకు ఎటువంటి మిషనరీలు గాని యంత్రాలు గాని లేవని స్వయంగా పరిశీలించడం జరిగిందని ఆమె వెల్లడించారు. ఈ ర్యాంప్ ల వద్ద ఎటువంటి రవాణా గాని, త్రవ్వకాలుగాని జరగకుండా చూడాలని కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి ఆదేశించారు. జిల్లా కలెక్టరు వెంట ఎఎస్పి ఏటివి కుమార్, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, జలవనరుల శాఖ యస్ఇ శ్యామ్ ప్రసాదు, కాలుష్య నియంత్రణ మండలి ఇఇ కె.వెంకటేశ్వరరావు, గోదావరి రివర్ కన్వర్జెటరు మరియు ఇఇ ఆర్.కాశీ విశ్వేశ్వరరావు, ఇన్చార్జి తహాశీల్దార్లు వి.అన్నపూర్ణ, డి .సుగుణ సంధ్య, నీటిపారుదల, మైన్స్, కాలుష్య నియంత్రణ, రెవిన్యూ, పోలీసు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## యాత్ర 2 సినిమాను వీక్షించిన మంత్రి కారుమూరి.



అత్తిలి – ఫిబ్రవరి 13( ప్రభాత వార్త ): యాత్ర 2 సినిమా వాస్తవాలను ప్రతిబింబించేలా ఉందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూ. వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు లక్ష్మి థియేటర్ లో ప్రదర్శిస్తున్న యాత్ర 2 చిత్రాన్ని మంత్రి పార్టీ నాయకులు , మీడియాతో కలిసి వీక్షించారు . ఈ సందర్భంగా మంత్రి నాగేశ్వరరావు మాట్లడుతూ రాజశేఖర రెడ్డి తనయునిగా జగన్ పడిన బాధలు చూస్తుంటే తన కళ్ళు చెమర్చాయన్నారు. తన సంకల్పాన్ని నెరవేర్చేందుకు నవరత్నాలు ప్రవేశ పెట్టారని , వాటిని అన్ని వర్గాలవారికి అమలుచేశారన్నారు .మంచి మనసున్న జగన్ చిత్రాన్ని ప్రతి ఒక్కరు చూడాలన్నారు. ఈ చిత్రాన్ని నియోజకవర్గం అంతటా వ్యాను ద్వారా ప్రదర్శించేలా చూస్తానన్నారు .రాష్ట్రం లో ప్రదర్శించే ఈ చిత్రాన్ని 50 శాతం మంది ఉచితంగా చూడవచ్చున్నారు. మంత్రి తో పాటు ఏఎంసీ చైర్మన్ భరణి ప్రసాద్ , కంకటాల సతీష్, మద్దాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# జంగారెడ్డిగూడెం సొసైటీపై దర్యాప్తు వేగవంతం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పీఏసీఎస్‌లో జరిగిన అవినీతి అక్రమాలపై జిల్లా అధికారులు దర్యాప్తు వేగవంతం చేశారు. ఇటీవల జరిగిన పరిణామాలపై జిల్లా డీసీసీబీ నూజివీడు డివిజన్ కోఆపరేటివ్ ఆఫీసర్ వివిఎస్ చంద్రబాబును ఎంక్వైరీ అధికారిగా నియమించారు. సోమవారం సొసైటీ చైర్మన్ కంచర్ల రవిచంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి విచ్చేసిన ఏలూరు ఎం.పీ కోటగిరి శ్రీధర్‌బాబు స్థానిక మీడియా వారు సొసైటీలో జరిగిన అవినీతి ఆరోపనలపై మీరు తీసుకున్న చర్యలు ఏమిటని ప్రశ్నించగా, ఆయన మాట్లాడుతూ జజిల్లా అధికారులతో సమగ్ర దర్యాప్తు చేయించి అవినీతికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. దీనిపై మంగళవారం కూడా సహకార శాఖకు చెందిన అధికారి చంద్రబాబు దర్యాప్తు వేగవంతం చేస్తున్నట్లు తెలిసింది. గత నెల 6న ఆయన విచారణ అధికారిగా బాధ్యతలు తీసుకున్నారు. రైతులకు కూడా నోటీసులు ఆయన పంపుతున్నట్లు సమాచారం. రైతుల రుణాల ఖాతాలో జమ చేయకుండా సొసైటీ కార్యదర్శి పర్సనల్‌గా వాడుకున్నట్లు ఆరోపణలు. రైతులకు నోటీసులు అందడంలో వెలుగులోకి వస్తున్న నిజాలు. జనవరి 6 నుంచి నాలుగు నెలల్లోగా దర్యాప్తు అధికారి సమగ్ర విచారణ చేసి, జిల్లా అధికారులకు నివేదిక ఇస్తారని తెలిసింది. ఇదిలా ఉండగా జంగారెడ్డిగూడెం సొసైటీ కార్యదర్శి రత్నాజీరావును లక్కవరం సొసైటీకి ఇన్‌ఛార్జ్ కార్యదర్శిగా నియమించడంపై జిల్లా అధికారుల పాత్ర గురించి సమావేశంలో జరుగుతుంది. దీని పరిణామం ఏ విధంగా ఉ ండేనో...?

# అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయండి

### -సమాచార లోపం కనిపిస్తే అధికారులపై చర్యలు తప్పవు
### -జిల్లా పరిషత్ సమావేశంలో చైర్మన్ పద్మశ్రీ హెచ్చరిక



ప్రభాతవార్త–ఏలూరు : ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అధికారులకు సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ సమావేశపు హాలులో మంగళవారం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జిల్లా పరిషత్ అధ్యక్షులు ఘంటా పద్మశ్రీ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు (వాసు బాబు), పశ్చిమగోదావరి జిల్లా రెవిన్యూ అధికారి నారాయణ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ కె.సుబ్బారావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ మండల పరిధిలో జరిగే పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో స్థానిక ఎంపిపి, జెడ్పిటిసి, సర్పంచి వంటి స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం అందించాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచార లోపం జరిగినట్లు ఫిర్యాదులు వస్తే సదరు అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా పరిషత్ సమావేశాలలో వివిధ శాఖల పనులకు సంబంధించి సభ్యులు వెలిబుచ్చిన సమస్యల పై తీసుకున్న చర్యలను సంబంధిత మండల స్థాయి ప్రజాప్రతినిధులకు కూడా తెలియజేయాలన్నారు. పేదప్రజల సంక్షేమానికి సామాజిక, ఆర్థిక, రాజకీయాలకు అతీతంగా పథకాలను అమలు చేయడంతో పాటు సమాజంలోని అన్ని వర్గాలకు సామాజిక న్యాయం అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి నవరత్నాల కార్యక్రమం కింద మానిఫెస్టో లో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చారన్నారు. ప్రభుత్వ పథకాలలో ఎటువంటి అవినీతికి తావులేకుండా లబ్దిదారులకు నేరుగా వారి అకౌంట్ లోనే జమ చేయడం జరుగుతున్నదన్నారు. పంచాయతీ రాజ్, ఉపాధి హామీ పథకం, ఆర్ డబ్ల్యూ.ఎస్., తదితర శాఖల ద్వారా మంజూరైన పనులను వేగవంతంగా పూర్తి చేయాలనీ, అనంతరం పనులకు సంబంధించి బిల్లులను వెంటనే అప్లోడ్ చేయాలన్నారు. సభ్యులు తెలియజేసిన సమస్యలపై జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ స్పందిస్తూ వేలేరుపాడు మండలంలోని రేపాకగొమ్ము, తోటకూరగొమ్ము, దాచారం, కొయిదా, తదితర గ్రామాలలో తాగునీటి సమస్య కు మంచినీటి బోర్లు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ఆయా ప్రాంతాల్లో రోడ్లకు మరమ్మతులు చేయాలనీ అధికారులను ఆదేశించారు. జలకళ బోర్లు ఏర్పాటు, ఇళ్ల స్థలాల మంజూరు, నాడు నేడు పనుల ప్రగతి, తదితర అంశాలపై సభ్యులు తెలియజేసిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ అభివృద్ధి పథకాలకు సంబంధించి పూర్తి చేసిన పనుల బిల్లులను వెంటనే ఆన్లైన్ లో నమోదు చేయాలనీ అధికారులను ఆదేశించారు. పేదల ఇళ్ల పథకానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలు మంజూరు అయిన వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. జిల్లాలో జగనన్న భూ హక్కు భూసర్వే కార్యక్రమం కింద అధునాతన పద్ధతిలో డ్రోన్ల ద్వారా రీ సర్వే కార్యక్రమాన్ని చేపట్టామని, సదరు జాబితాలను సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ప్రదర్శించడం జరిగిందన్నారు. సర్వే అనంతరం సదరు భూ యజమానులు నుండి సక్రమంగా ఉన్నాయని అంగీకారం తీసుకుంటారని, యజమానులు అభ్యంతరం వెల్లడించినట్లైతే సదరు సమస్య పరిష్కరించి, తరువాత మాత్రమే భూ హక్కు సర్వే పత్రం ముద్రించి సదరు రైతుకు అందించడం జరుగుతుందని సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా కలెక్టర్ చెప్పారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా మంజూరైన పనులను వెంటనే పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యను మినిట్స్ లో నమోదు చేసి, తదుపరి సమావేశంలో సదరు సమస్యపై తీసుకున్న చర్యలను తెలియజేయాలన్నారు. ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) మాట్లాడుతూ ఉంగుటూరు నియోజకవర్గంలో నాడు–నేడు కార్యక్రమం కింద నిర్మిస్తున్న పాఠశాలల అదనపు తరగతి గదులు, అంగన్వాడీ భవనాలు, ఇతర నిర్మాణ పనులలో కొన్ని 90 శాతం పూర్తి అయ్యాయని, డోర్లు, ఫర్నిచర్ వంటి కొన్ని సౌకర్యాలు కల్పించినట్లయితే వెంటనే వినియోగంలోకి తీసుకురావచ్చని, అధికారులు ఈ దిశగా పనిచేయాలని కోరారు. గృహ నిర్మాణాలకు సంబంధించి బిల్లులను వెంటనే ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలనీ కోరారు. ఈ సందర్భంగా జాతీయ రహదారిలో కలపర్రు నుండి గుండుగొలను మధ్య రోడ్లు గుంతల కారణంగా వాహనాలు ప్రమాదాలు జరుగుతున్నాయని, ఆ ప్రాంతంలో రహదారి మరమ్మత్తు పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ జిల్లా కలెక్టర్ ను కోరారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ కె.సుబ్బారావు, పశ్చిమ గోదావరి జిల్లా రెవిన్యూ అధికారి నారాయణ రెడ్డి, డిఆర్డిఏ పీడీ విజయరాజు, గృహనిర్మాణ శాఖ పీడీ కె.రవికుమార్, వ్యవసాయశాఖాధికారి వై. రామకృష్ణ, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యూఎస్, ట్రాన్స్కో సూపరింటెండింగ్ ఇంజినీర్లు శ్రీనివాసరావు, కేదారేశ్వరరావు, సత్యనారాయణ, సాల్మన్ రాజు, డిఎంహెచ్ఓ డా. శర్మిష్ఠ, డ్వామా పీడీ ఏ.రాము, జెడ్పిటీసిలు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రనిధులు పాల్గొన్నారు.

# అమలు చేశారు... ఆదర్శంగా నిలిచారు

### - 44 సచివాలయాలు పూర్తి - 33.5 కోట్లతో అభివృద్ధి

నర్సాపురం ( ప్రభాత వార్త ):నర్సాపురం నియోజకవర్గం లో గ్రామ సచివాలయాలు రైతు భరోసా కేంద్రాలు హెల్త్ క్లినిక్ సెంటర్లు పనులు పూర్తయ్యాయి. 44 గ్రామ సచివాలయాలు 44 రైతు భరోసా కేంద్రాలు 36 హెల్త్ క్లినిక్ సెంటర్లు పూర్తి చేశారు. ఇందుకోసం ప్రభుత్వం 33.5 కోట్లు ఖర్చు చేసిందని చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు తెలిపారు. భవనాలు పూర్తి అవ్వడం వల్ల అందులో పనులు జరుగుతున్నాయని ప్రజలకు అందుబాటులో ఉన్నాయన్నారు. నవరత్నాలలో ఇచ్చిన హామీల మేరకు పూర్తి చేయడం జరిగిందని గ్రామాల్లో పక్కా భవనాలు నిర్మించడం ద్వారా గ్రామ పరిపాలన ఎంతో ఉన్నతంగా సాగుతోందన్నారు.



## ఈనెలల 19వ తేదీ నుండి శ్రీలక్ష్మీనరసింహస్వామి మహోత్సవాలు

పెనుమంట్ర, ఫిబ్రవరి–13, ప్రభాతవార్త: మండలంలోని నెగ్గిపూడి శివారు వనంపల్లి చిన అంతర్వేదిగా ప్రసిద్ధిగాంచిన శ్రీలక్ష్మీనరసింహస్వామివారి కళ్యాణ మహోత్సవములు ఈనెల 19వ తేది 23వ తేది వరకు అత్యంత వైభవంగా జరుగునని ఆలయ ధర్మకర్త మరియు శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి సేవకులు తోలేటి రాంబాబు తోలేటి రాంబాబు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 19వ తేదీ శ్రీస్వామివారి కళ్యాణం, 20వ తేది తెల్లవారుజాము నుండి తీర్థం, మధ్యాహ్నం 3 గంటలకు గ్రామోత్సవం జరుగునని తెలిపారు. 22వ తేదీ సాయంత్రం 6.30 నుండి రాత్రి 8.30 వరకు తిరుమల తిరుపతి దేవస్థానం వేదపండితులచే వేద ఆశీర్వాదం జరుగును. 23వ తేది శుక్రవారం సాయంత్రం 6.30 నుండి గొప్ప అన్నసమారాదన జరుగును కావున యవన్మంది భక్తులు శ్రీస్వామివారి కళ్యాణమహోత్సవములలో పాలుగుని తీర్థప్రసాదాలు స్వీకరించి తరించవలసినదిగా కోరారు. కళ్యాణమహోత్సవము పనులలో భాగంగా ఆలయం అందంగా అలంకరించడానికి సోమవారం నుండి ఆలయము వద్ద పనులు ముమ్మరంగా జరుగుచున్నవి అని తెలియ చేశారు. శ్రీస్వామివారి కళ్యాణమహోత్సవములలో శ్రీస్వామివారికి సేవ చేయడానికి వచ్చే వారు సంప్రదించవలిసిన వారు 99897 72548, 99499 14759 నెంబర్లను సంప్రదించాలని కోరారు.



# ఆర్టీసీ అంటే క్రమశిక్షణకు మారుపేరు

### -ఫ్యాటల్ ఆక్సిడెంట్ జరగని నరసాపురం డిపో.
### -ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కే .గోపీనాథ్ రెడ్డి.
### -ముగిసిన రోడ్డుభద్రతమాసోత్సవాలు

భీమవరం ఫిబ్రవరి13ప్రభాతవార్త :వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు నిబంధనలు పాటిస్తూ ప్రజలకు మేలైన సౌకర్యాలు అందించాలని ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కే .గోపీనాథ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం భీమవరం ఆర్టీసీ డిపో వద్ద ఆర్టీసీ భద్రత మాసోత్సవాలు ముగింపు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కే గోపీనాథ్ రెడ్డి, ఆర్టీసీ విజయవాడ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, పశ్చిమగోదావరి జిల్లా రవాణా అధికారి టి. ఉమామహేశ్వరరావు, విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, ఏలూరు జిల్లా ప్రజా రవాణా అధికారి ఎన్ వి ఆర్ వరప్రసాద్, భీమవరం పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ అడబాల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజా రవాణా అధికారి ఏ . వీరయ్య చౌదరి మాట్లాడుతూ గత నెల జనవరి 15న ప్రారంభించిన ఈ మాసోత్సవాలలో వివిధ రూపాల్లో కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు డ్రైవర్లకు ధన్యవాదాలు, ఫ్యామిలీ కౌన్సిలింగ్, వెహికల్ మెరుగుదల, రక్తదానం, డిఫెన్స్ డ్రైవింగ్, స్కూల్ విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖనం పోటీలు నిర్వహించి వారిలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగించేందుకు కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. సంస్థ విజయవాడ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కే .గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ 30 సంవత్సరాల పాటు ఏ ప్రమాదము జరగకుండా డ్రైవింగ్ చేయడం అంటే చాలా గొప్ప విషయమని సంస్థలో పనిచేస్తున్న డ్రైవర్ల అందరూ క్రమశిక్షణ కలిగి తగిన విశ్రాంతి తీసుకుని విధులకు హాజరు కావాలని ప్రధాన కార్యాలయం నుంచి డ్రైవర్లకు ఏ రకమైన సహాయం కావాలన్నా తాము తక్షణం చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అలాగే త్వరలో జిల్లాకు కొన్ని కొత్త బస్సులను కేటాయిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో ఇంతవరకు ఫ్యాటల్ ఆక్సిడెంట్ జరగని నరసాపురం డిపోను ఆయన అభినందించారు. విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థ అంటే ప్రజల సంస్థ అని ఈ మాసోత్సవాల సందర్భంగా ఉద్యోగులతో పాటు తాను కూడా భాగస్వామినై వివిధ కార్యక్రమాల్లో పాల్గొనడం రక్తదాన శిబిరం నిర్వహించడం అలాగే పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన రాలి నిర్వహించడం కూడా తనకకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా స్థాయిలో ప్రమాద రహిత డ్రైవర్లలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలలో నిలిచిన డ్రైవర్లను అలాగే నాలుగు డిపోలలోను ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలలో ప్రమాద రహిత డ్రైవర్లను సత్కరించారు కార్యక్రమంలో యూనియన్ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# నీతిమంతులుగా తీర్చిదిద్దాల్సింది తల్లి


### - ఆదర్శ మహిళ సరోజినీ నాయుడు

ప్రభాతవార్త నరసాపురం : ఫిబ్రవరి 13 మంగళవారం జాతీయ మహిళా దినోత్సవం మరియు భారత కోకిల, భారతదేశ మొట్ట మొదటి గవర్నర్ శ్రీమతి సరోజిని నాయుడి జయంతి ని యుకె సి వనితా క్లబ్ ఆధ్వర్యం లో నర్సాపురం వై యన్ కళాశాల లో జరుగుతున్న పి. ఎమ్ విశ్వకర్మ యోజన కార్యక్రమం లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయిన రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, వనితా క్లబ్ రీజనల్ ఛైర్ పర్సన్ మరియు పశ్చిమ గోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డా. రాజ్యలక్ష్మి శిరిగినీడి మాట్లాడుతూ విద్యావంతురాలు,రాజకీయ నాయకురాలు, కవయిత్రి అయినటువంటి సరోజినీ నాయుడు జయంతిని జాతీయ మహిళా దినోత్సవం గా జరుపుకోవడం ఎంతో ఆనందదాయకమన్నారు. ప్రతి మహిళా సరోజినీ నాయుడి ని స్ఫూర్తిగా తీసుకొని ముందడుగు వేయాలని ఉద్భోధించారు. సమాజంలో స్త్రీ ఉన్నత స్థాయి ని అధిరోహించాలంటే విద్య ఎంతో అవసరమని స్త్రీ విద్యావంతురాలైతే ఇల్లే ఒక పాఠశాల



అని, తమ పిల్లలను నీతివంతమైన పౌరులుగా తీర్చిదిద్ది సమాజానికి అందించాల్సిన బాధ్యత ప్రతి తల్లి మీద ఉ ందన్నారు. ఈ కార్యక్రమంలో వై.యన్. కళాశాల డీన్ గంధం రామకృష్ణ, ఎన్. ఎస్.ఎస్. కోఆర్డినేటర్ యాక బ్, వనితా క్లబ్ అధ్యక్షురాలు పుప్పాల ఉమా మహేశ్వరి, కార్యదర్శి బండి స్వర్ణలత , కోశాధికారి రంగినీడి భరణి, ఉపాధ్యక్షురాలు పుప్పాల ఉషా కమల, తోట అరుణ, సుంకర రాజకుమారి, తోట చంటి, గంటా వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శోభనాచల వ్యాఘ్రు లక్ష్మీనరసింహస్వామి గజ వాహనోత్సవం.



ఆగిరిపల్లి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త.: శ్రీ శోభనాచల వ్యాఘ్రు లక్ష్మీనరసింహస్వామి వారి గోదా కళ్యాణం రథోత్సవం లో భాగంగా మంగళవారం ఉదయం రజక సంఘం వారి శాంతి కళ్యాణం సాయంత్రం 6 గంటలకు గజ వాహనోత్సవం అనంతరము నిత్య కళ్యాణం వైభవంగా నిర్వహించారు. నిత్య కళ్యాణం మడుపల్లి రామలక్ష్మీ నారాయణరావు బ్రదర్స్ మానేపల్లి జగదీశ్వర్ రావు దంపతులు తవ్వ మురళీధర్ దంపతులు జూలూరు చంద్ర మౌళిశ్వరరావు అండ్ సన్స్ కల్లూరి ముక్తేశ్వరరావు అండ్ సన్స్ వారు ఉభయ దాతలుగావ్యవహరించారు. ఈ కార్యక్రమములుఆలయ అర్చకులు వేదాంతం శేషుబాబు, జి అనంత కృష్ణ తదితరులు నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వారధి నిర్మాణం అనుమతులు తీసుకొచ్చింది టిడిపినే - కమ్మిలి



కైకలూరు ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త) కొల్లేరు ప్రజల చిరకాల స్వప్నం పెద్దింట్లమ్మ వారధి నిర్మాణానికి తెలుగుదేశం ప్రభుత్వమే అనుమతి తీసుకువచ్చిందని మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విట్టల్ రావు తెలిపారు. మంగళవారం ఆటపాక లోని కైకలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మండల పార్టీ అధ్యక్షులు పెనుమత్స త్రినాధ రాజు అధ్యక్షతన వారధి నిర్మాణపై మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విట్టల్ రావు మాట్లాడుతూ ఇటీవల ప్రారంభమైన పెద్దింట్లమ్మ వారధి నిర్మాణంలో ప్రస్తుత మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ జయ మంగళ వెంకటరమణలు నిజాలు మాట్లాడాలన్నారు. టీడీపి హయంలో మంత్రి కామినేని, ఎంపీ మాగంటి కృషితో వారధి అనుమతులు వచ్చాయని, కొల్లేరు ప్రజలకు అండగా ఉండాలనే అప్పటి ముఖ్యంత్రి చంద్రబాబు వారధి నిర్మాణానికి కేబినెట్ ఆమోదంతో రూ14 కోట్లు నిధులు కేటాయించారని వివరించారు. వారధి నిర్మాణం పునాదులు వేసి రూ 14 కోట్లు నిధులు మంజూరు చేసిందన్నారు. పార్టీకి ఇంఛార్జి లేకపోయినా టీడీపి బలంగా ఉందని ధీమా వ్యక్తం చేశారు. 1992లో నేదురుమల్లి జనార్దన్ రెడ్డి కొల్లేరు వారధి 35 లక్షలతో మొదలై అంచనాలు పెరుగుతూ వచ్చాయని,గతంలో పునాది వేసిన సాయిల్ సహకరించక పనులు నిలిపివేసినట్లు చెప్పారు. టిడిపి చేసిన శంకుస్థాపన శిలాఫలకాన్ని వైసిపి తొలగించడం హేయమన్నారు. వారధి పేరు వైఎస్సార్ వారధిగా మార్చకపోవడం అభినందనీయమన్నారు. సమావేశంలో పెనుమత్స వెంకట్, ఎండీ జానీ, కేకే బాబు, సతీష్, విజయ్ కుమార్ లు వున్నారు.

## బల్లిపాడు లో బేటీ బచావో భేటీ పడావో కార్యక్రమం



అత్తిలి – ఫిబ్రవరి 13 ( ప్రభాత వార్త ): తిరుపతి పురం సెక్టార్ పరిధిలో బల్లిపాడు పాఠశాల వద్ద బేటీ బచావో భేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆడపిల్లలను చదవనిద్దాం ఆడపిల్లలను ఎదగనిద్దాం ద్వారా గుడ్ టచ్ బాడ్ టచ్ పై ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు ఎం . శ్రీదేవి అవగాహన కల్పించారు.ప్రతీ విషయాన్ని తల్లిదండ్రులకు తెలియజేయాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి. శ్రీనివాస్, యమ్. స్వప్న శ్రీ అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తణుకు లో టీడీపీ లోకి చేరిక



అత్తిలి – ఫిబ్రవరి 13( ప్రభాత వార్త ):తణుకు పట్టణ 4 వ వార్డ్ తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పలువురు మహిళలు, యువకులు, మైనార్టీ సోదరులు తెలుగుదేశం పార్టీలోకి చేరారు. తణుకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ వారికి పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. .ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక యువత భవిష్యత్తును నాశనం చేశాడని అన్నారు. యువతను మోసం చేసి ఓట్లు వేయించుకోవటం తో అసంతృప్తిగా ఉన్నారని అన్నారు.చంద్రబాబు నాయుడు ,పవన్ కళ్యాణ్ ఇద్దరు కలిసి ఏర్పాటు చేసే ప్రభుత్వంలో వీరందరికీ న్యాయం జరుగుతుందని నమ్మి తెలుగుదేశం పార్టీలోకి చేరారని అన్నారు. తమ హామీలను చూసి టిడిపి, జనసేన వారిపై దొంగ కేసులు పెడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తణుకు పట్టణ ప్రధాన కార్యదర్శి ఓమ్మి రాంబాబు,జక్కంసెట్టి వెంకటేష్, రామాయణం దుర్గారావు, ఎలుపూడి ఈశ్వరరావు , షేక్ ముజీ, బత్తుల వెంకటరమణ, షేక్ సుభాన్, కంటేటి పెద్దిరాజు, షేక్ సుర్రా సాహెబ్,తాతపూడి మారుతీరావు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### ప్రజా పోరు యాత్ర జిల్లా కన్వీనర్ గా కోటప్రోలు

ముదినేపల్లి.ఫిబ్రవరి 12( ప్రభాతవార్త ). సోమవారం విజయవాడ లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 20 వ తేదీ నుండి రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక పాలన పై గర్జిస్తూ బీజేపీ పార్టీ నిర్వహించే ప్రజా పోరు యాత్ర కొనసాగించాలని అధ్యక్షురాలు పురందేశ్వరి పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు అదేవిధంగా కోటప్రోలు కృష్ణ ను ప్రజా పోరు యాత్ర ఏలూరు జిల్లా కన్వీనర్ గా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించినందుకు చిత్తశుద్ధితో పనిచేస్తానని రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి పురంధేశ్వరి కి మరియు తపనా చౌదరి కోటప్రోలు కృష్ణ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్య, వైద్యం వైకాపా లక్ష్యం
### రాజ్యసభ సభ్యులు పిల్లి





పెనుమంట్ర, ఫిబ్రవరి–13, ప్రభాతవార్త: మండలంలో సోమరాజు ఇలింద్ర పర్రు, మల్లిపూడి, జుత్తిగ గ్రామాల్లో రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, శాసనమండలి సభ్యులు వంకా రవీంద్రనాథ్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, ఆచంట శాసనసభ్యులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు మంగళవారం పలు ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోమరాజు ఇలింద్రపర్రు గ్రామంలో గ్రామ సచివాలయము, హెల్త్ సెంటర్, బీసీ కమ్యూనిటీ హాల్, మల్లిపూడి లో డిజిటల్ లైబ్రరీ, ఫుట్ పాత్ బ్రిడ్జి జుత్తిగలో రైతు భరోసా కేంద్రం, హెల్త్ సెంటర్, ఆచంట మండలం బాలం వారి పాలెం లో గ్రామ సచివాలయము, ఆచంట వేమవరంలో, రైతు భరోసా కేంద్రం జి జి ఎంపి రోడ్స్, పెనుమంచిలిలో గ్రామ సచివాలయము, రైతు భరోసా కేంద్రం, హెల్త్ సెంటర్, కందరవల్లి గ్రామంలో హెల్త్ సెంటర్ కోడేరులో గ్రామ సచివాలయం, కోడమంచిలిలో రైతు భరోసా కేంద్రం హెల్త్ సెంటర్ ను ప్రారంభించారు. అనంతరం రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ విద్య, వైద్యం ప్రతి పేదవానికి అందించిన ఘనత వైకాపాకే దక్కుతుందని అన్నారు. దేశంలోనే మన రాష్ట్రం ముందుందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు వోర్వలేక పోతున్నాయని అన్నారు. కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ ఆచంట నియోజకవర్గంలో రంగనాథరాజు వల్ల ప్రతి ఆడపడుచు ఎంత ఆనందంగా ఉందని అన్నారు. సోమరాజు ఇలింద్ర పర్రు గ్రామ అభివృద్ధికి కారణమైన ఎంపీపీ వాసురెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ మార్కెట్ యార్డ్ ఏఎంసీ చైర్మన్ వెలగల వెంకటరమణ, పెనుమంట్ర గ్రామ వైసిపి అధ్యక్షులు తేతలి సుధీర్ రెడ్డి, గుడిమెట్ల గంగాధర్ రెడ్డి, సోమరాజు ఇలింద్ర పర్రు సర్పంచ్ వనం సూర్యనారాయణ, ఉప సర్పంచ్ గొలుగూరి నాగిరెడ్డి, గగన్ రెడ్డి, కొవ్వూరి వెంకటేశ్వర రెడ్డి, మారిశెట్టి శ్రీనివాస్, ఏసు తదితరులు పాల్గొన్నారు.



అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం
నరసాపురం ప్రభాతవార్త

### 16న గ్రామాల సమ్మెను జయప్రదం చేయాలి



నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు మండలం నిడమర్రు గ్రామంలో ఫిబ్రవరి 16న. గ్రామీణ సమ్మెను జయప్రదం చేయలినిడమర్రు లో ప్రజా సంఘాల కార్యాలయంలో రైతు వ్యవసాయ.కార్మిక సంఘం అంగనవాడి. ఐకెపి. సిఐటియు కార్మిక సంఘలు. ఆధ్వర్యంలో. ప్రజా సంఘాల కార్యాలయంలో.పెనుకొండ అన్నా మని అధ్యక్షతన. జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు. నారపల్లి రమణారావు మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం. బిజెపి అధికారంలోకి వచ్చిన పదిఏళ్ల కాలములో. రైతులు వ్యవసాయ కార్మికులతో పాటు. అసంఘటితరంగా కార్మికులకు. తీవ్రంగా నష్టపోయారని. వ్యవసాయ నల్ల చట్టాలురద్దు చేయాలని. కార్మిక వర్గం పోరాట సాధించుకున్న చట్టాలను. రద్దుచేసి నాలుగు కోడులు పేరుతో. కార్పొరేట్లకు అనుకూలమైన చట్టాలను. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా. ఫిబ్రవరి 16వ తేదీ జరిగే గ్రామీణ బందులో పాల్గొని జయప్రదం చేయాలని. సంఘాల నాయకులు తీర్మానం చేశారు. కే నాగేశ్వరి. కోరాడ రమణ. పి. వెంకటలక్ష్మీ. రైతు సంఘం.నాయకులు. కానురురాజు.మోహన్.చంద్రరావు.సొంబాబు..తదితరులు పాల్గొన్నారు

## ఓ పి ఎస్ అమలు చేస్తామని మేనిపెస్టోలో పెట్టాలి



అత్తిలి – ఫిబ్రవరి 13( ప్రభాత వార్త ):అధికారం లో కి వచ్చిన వారం రోజుల్లో సి పి ఎస్ రద్దు చేసి ఒపిఎస్ అమలు చేస్తానని ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిపక్షం లో ఉండగా హామీ ఇచ్చి అధికారం చేపట్టాక హామీ అమలు చేయలేదని యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి గోపి మూర్తి అన్నారు. అత్తిలి మండల ఉపాధ్యాయులు రాసిన పోస్ట్ కార్డ్స్ ను గోపిమూర్తి టపా లో వేశారు.ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న సమయంలో లో చాలా రాష్ట్రాలలో ఓ పి ఎస్ అమలు చేస్తున్నాయని అన్నారు. మనరాష్ట్రంలో కూడా అన్ని రాజకీయ పార్టీలు ఒపిఎస్ అమలు చేస్తామని, హామీ ఇవ్వాలన్నారు. అధికారం వచ్చాక మొదటి పది సంతకాల లో ఒక సంతకం ఒపిఎస్ అమలు సంతకం ఉండాలి అని తమ మేనఫెస్టోలో పెట్టాలని, అటువంటి వారికే మా ఓట్లు అని ఓట్ ఫర్ ఓ పి ఎస్ పేరుతో పోరు సాగిస్తున్నామని గోపి మూర్తి అన్నారు.దీనిలో భాగంగా ఓ ట్ ఫర్ ఒపిఎస్ పోస్టర్ ఆవిష్కరణలు, ప్రధాన రాజకీయ పార్టీల రాష్ట్ర నాయకత్వానికి ఉత్తరాలు రాయడం జరుగుతుందన్నారు. ఈ నెల 12 వ తేదీ నుండి మండల స్థాయి రాజకీయ పార్టీల అధ్యక్షులకు,అన్ని రాజకీయ పార్టీల నియోజక వర్గ ఇన్ చార్జులకు,పార్టీల జిల్లా అధ్యక్షులకు మేమోరాండాలు ఇస్తామని చెప్పారు. .అభ్యర్థులను ప్రకటించాక నియోజక వర్గ స్థాయిలో అభ్యర్థులతో చర్చావేదికలు పెడతామన్నారు. ఓపిఎస్ అమలు చేసేవరకు యూటీఎఫ్ పోరాటం కొనసాగిస్తామన్నారు. 14 సంవత్సరాలు పోరాటం చేసి అప్రంటీస్ విధాన రద్దు చేయించుకుంటే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అప్రంటీస్ విధానం లో డి ఎస్ సీ ఇవ్వడాన్ని గోపిమూర్తి విమర్శించారు. రెగ్యులర్ పద్ధతుల్లో డి ఎస్ సీ ని జరపాలని డిమాండ్ చేశారు.

### నిస్వార్థ ప్రజాసేవకుడు గారపాటిని .
### జబర్దస్త్ కళాకారుడు అప్పారావు.




ముదినేపల్లి. ఫిబ్రవరి 13( ప్రభాతవార్త). జబర్దస్త్ టీమ్, సినీ గాయకులతో కూడిన బృందం ముదినేపల్లి మండలంలోని పలు గ్రామాల్లో బిజెపి తరుపున ప్రచారం నిర్వహించి సందడి చేసింది. మంగళవారం ముదినేపల్లి మండలంలోని గురజా, ముదినేపల్లి, సింగరాయపాలెం, అల్లూరు గ్రామాలలో పర్యటించి మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి గురించి, గారపాటి చౌదరి తపన ఫౌండేషన్ ద్వారా చేస్తున్న వివిధ సేవలను వివరించారు. జబర్దస్త్ కళాకారులు అదిరే అభి, అప్పారావు, బాబీ, వినోద్ (వినోదిని), ఇమ్మాన్యుయేల్ లు కామెడీ షోతో సినీ గాయని గాయకులు లాస్య ప్రియ, అరుణ్ కౌండిన్య లు సినీ పాటలు పడి స్థానిక ప్రజలను అలరించారు. తపన ఫౌండేషన్ ద్వారా పదహారేళ్లగా నిస్వార్థంగా సొంత నిధులతో పేద విద్యార్థులకు స్కాలర్షిప్ లు, నీటి ఎద్దడి ప్రాంతాల్లో ఉచిత మంచినీటి ట్యాంకర్లు, మహిళలకు కుట్టు శిక్షణ శిబిరాలు వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న బిజెపి నేత గారపాటి చౌదరినీ వచ్చే ఎన్నికల్లో పార్లమెంటు సభ్యునిగా గెలిపించుకుంటే అవినీతి లేకుండా అభివృద్ధి చేస్తారు అని జబర్దస్త్ కళాకారుడు అప్పారావు అన్నారు. బిజెపి పథకాలపై, గారపాటి చౌదరి సేవలపైన పలు ప్రశ్నలు అడిగి సమాధానం చెప్పిన వారికి బహుమతులను అందజేశారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణమండల అధ్యక్షురాలు సత్యవొలు నాగలక్ష్మి, జిల్లా కార్యవర్గ సభ్యులు వట్టుమిల్లి ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శులు కొల్లిపర నాగరాజు,కరుమురి వెంకటేశ్వరరావు, శివాలయం చైర్మన్ మీసాల్ రామకృష్ణ, మండల అధ్యక్షులు మీసాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి తొడ్పడండి




నిడమర్రు ప్రభాతవార్త : జనంలోకి జనసేన కార్యక్రమంలో పత్సమట్ల ధర్మరాజు రాబోయే ఎన్నికల్లో జనసేన – తెలుగుదేశం పార్టీ లను గెలిపించి రాష్ట్ర అభివృద్ధికి తొడ్పడాలని ఉంగుటూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పత్సమట్ల ధర్మరాజు %ఎ% పేర్కొన్నారు .జనంలోకి జనసేన కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉంగుటూరు మండలం బొమ్మిడి గ్రామంలో పర్యటించారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మహిళలు హారతులతో, యువకులు పూలతో ధర్మరాజు కి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ధర్మరాజు మాట్లాడుతూ జనసేన – టీడీపీల ఉమ్మడి ప్రభుత్వాన్ని స్థాపించేందుకు అందరూ కృషి చేయాలని కోరారు జనసేన – టీడీపీల ఉమ్మడి ప్రభుత్వం వస్తేనే యువతకు ఉద్యోగాలు వస్తాయని,రాష్ట్రానికి రెండు కళ్ళు అయినా అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్ట్ పూర్తి అవుతాయాని తెలిపారుజనసేన తెలుగుదేశం పార్టీల ఉమ్మడి ప్రభుత్వాన్ని స్థాపించి వైసీపీని భూ స్థాపితం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు పంది రాంబాబు,జనసేన నాయకులు మద్దాల ఉమ మద్దాల వాసు యాతం పండు కాకర్ల గంగాధరరావు బసవ నాని.యాతం నారాయణ , పల్లి కాంతయ్య పడాల పండు ఉడుమురి శ్రీరామ్ మూర్తి ,నేదూరి మురళీ గిద్ద సుబ్రహ్మణ్యం కోలేటి శాంతి ,నక్క సాయి ,మద్దాల నాగబాబు ,ఇంటి మంగరాజు గారు , సూరత్తుల అయ్యప్ప తాడిశెట్టి శివ ప్రసాద్ ఇల్లిందల సురేష్%ష్ట్ర6ట%,తానేటి జోగేశ్వరావు ,నగరపాటి ఫణి , కలిగట్ల సత్య నారాయణ వెజ్జు బాబు నాయుడు గెద్దాడ కళ్యాణ్ చక్రవర్తి ,గౌతు బాల భాస్కర్,గౌతు రాజేష్ ,చిన్నం అనంద్ ఆకుల సతీష్ జలసూత్రం స్వామి లంక రాంబాబు నేర్సు శ్రీను గోలి సాయి పుండారీ కాక్షుడు గారు , గౌతు వెంకన్న,ప్రేమ్ బ్రహ్మం , కొండా దుర్గరావు కొండవీటి వీర భద్రరావు వెంకటేష్ కర్నాటి వెంకన్నబాబు మరియు గ్రామ జనసైనికులు,బీజేపీ, టీడీపీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

### రోడ్డు భద్రతా పాటించండి




నూజివీడు/చాట్రాయి,ఫిబ్రవరి 13 : రోడ్డు భద్రతనియమాలను పాటించడం ద్వారా మీ ప్రాణాలతో పాటు ప్రయాణికుల ప్రాణాలను కూడా కాపాడినవారవుతారని మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ జి.నాగ మురళి డ్రైవర్లనుద్దేశించి అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఉప రవాణా కమిషనర్ ఎస్ శాంత కుమారి అధ్వర్యంలో మంగళవారం నూజివీడు పట్టణంలోని మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ మరియు ఆటో డ్రైవర్లతో కలసి రహదారి భద్రత అవగాహన ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు హెల్మెట్, సీటుబెల్ట్ ఉ పయోగించడం తప్పనిసరి అన్నారు. సామర్థ్యానికి మించి వాహనాల్లో ప్రయాణికులను తరలించిన వారిపై చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. సత్వరమే స్పందించి ప్రమాదానికి గురైన వారిని ఆసుపత్రికి తరలించి ప్రాణాలను కాపాడిన వారిని ఆపద్బాంధవుడిగా గుర్తించి 5 వేల రూపాయలు బహుమతిగా అందించి, ప్రశంసా పత్రం ఇచ్చారు.

### నేడు శ్రీ పాతాళ భోగేశ్వర స్వామి ఆలయంలో రాట పూజ



కలిదిండి ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త) మండల కేంద్రమైన కలిదిండి గ్రామంలో స్వయంభుగా బ్రహ్మ కృతులచే ఆరాధించబడుచున్న శ్రీ పార్వతీ సమేత శ్రీ పాతాళ భోగేశ్వర స్వామి వారి వార్షిక మహాశివరాత్రి మహోత్సవాలు మార్చి 6వ తేదీ నుండి 10వ తేదీ వరకు అత్యంత వైభవంగా గా నిర్వహించుట గాను ఏర్పాట్లు లో భాగంగా ఈనెల 14వ తేదీ బుధవారం ఉదయం 8:31 నిమిషాలకు కైకలూరు శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు (డిఎన్ఆర్ )దంపతులచే నిర్వహించబడునని,కావున భక్తులెల్లరు ఈ రాట పూజా కార్యక్రమంలో పాల్గొని శ్రీ స్వామివారి అనుగ్రహమునకు పాత్రులు కావలసినదిగా చైర్మన్ అడవి వెంకట గంగాధర్ శర్మ, ఆలయ కార్య నిర్వహణ అధికారి సింగనపల్లి శ్రీనివాసరావు లు కోరారు.

### ఆచంటలో శ్రీ రంగనాథరాజును మార్చాలి



ఆచంట (పోడూరు), ఫిబ్రవరి–13, ప్రభాతవార్త: ఆచంట నియోజకవర్గంలో వైకాపా అభ్యర్థి, మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు ను మార్చి వేరొక అభ్యర్థికి ఇస్తే వైకాపా విజయం ఖాయమని ఆ వైస్సార్సీపీ పార్టీ యువ నాయకులు వైట్ల కిషోర్ అన్నారు. మంగళవారం ఆచంటలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆచంట నియోజకవర్గంలో శ్రీరంగనాథరాజుపై ప్రజల్లో అసంతృప్తి ఉందని అన్నారు. ఇప్పటికే ఈయన పట్ల విసిగి వేసారిన కార్యకర్తలు సిద్ధాంతంలో సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు. ఈ నియోజకవర్గంలో శ్రీరంగనాథరాజును మార్చి వేరొక అభ్యర్థికి టికెట్ ఇస్తే తామంతా కలిసికట్టుగా పార్టీ విజయానికి కృషి చేస్తామని అన్నారు.

# గ్రామాల గోడు పట్టని జగన్ సర్కార్



నిడమర్రు ప్రభాతవార్త : ఉంగుటూరు మండలం జనంలో జనసేన కార్యక్రమంలో భాగంగా పల్లెల్లో అభివృద్ధి కరువైంది జనసేన పార్టీఉంగుటూరు నియోజవర్గం జనసేన కార్యక్రమంలో పత్సమట్ల ధర్మరాజు పల్లెల్లో అభివృద్ధి కరువైందని ఉంగుటూరు మండలం ఉప్పకపాడు గ్రామంలో జనంలోకి జనసేన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక జనసేన నాయకులతో కలిసి గ్రామంలో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ధర్మరాజు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వ పాలనలో గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడ పనులు జరగలేదని రోడ్లు మంచినీళ్ల డ్రైనేజీలు అభివృద్ధి కూడా జరగలేదు అని అన్నారు ఏ గ్రామనికి వెళ్లిన సరైన డ్రైనేజి వ్యవస్థ లేక ప్రజలకు ఇబ్బంది పడుతున్నారని అన్నారుగ్రామాల్లో స్థానిక సమస్యలైన డ్రైనేజి వ్యవస్థ, సరిగ్గ లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని తెలిపారు. జనసేన పార్టీ –తెలుగుదేశం పార్టీల ఉమ్మడి ప్రభుత్వం రాగానే స్థానిక సమస్యలపై పరిష్కరించే దిశగా కృషి చేస్తామని, గ్రామీణ అభివృద్ధి పై దృష్టి సారిస్తమని చెప్పరు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు పంది రాంబాబు నిడమర్రు మండల అధ్యక్షులు నిమ్మల దొరబాబు ఉప్పకపాడు ఎంపీటీసీ ఇంటి మంగరాజు వీరమహిళలు అంబటి మాధవి ముత్యాల సునీత పెద్దిశెట్టి తులసి మంచాల వెంకట లక్ష్మీ రాగాల రవి నాగు.సత్తి మణికంఠ కురసాల బాబీ వీర్ల మణికంఠ , దాసరి నాగరాజు %శ్రీ% కుంపట్ల భరత్ కుమార్ ముత్యాల రూప మణికంఠ గట్టిం గణేష్ ఏనుముల అయ్యప్ప , కుంపట్ల సత్తి పండు , మాదాసు గణేష్ మాకా నవీన్ నూకల మణికంఠ శానం రాజు సూరత్తుల అయ్యప్ప మద్దాల ఉమ తాడిశెట్టి శివ ప్రసాద్ ఇల్లిందల సురేష్ తానేటి జోగేశ్వరావు గెద్దాడ కళ్యాణ్ చక్రవర్తి ,గౌతు బాల భాస్కర్ గౌతు రాజేష్ నరేష్ నాయుడు సింగిరెడ్డి సూర్య నారాయణ వెజ్జు బాబు నాయుడు చిన్నం ఆనంద్ కొండా దుర్గ రావు మీసాల హరి కోటి శ్రీను గోలిసాయి పుండారీకాక్షుడు ముత్యాల కాశీ గారు , దుర్గరావు గౌతు వెంకన్న బ్రహ్మంఅభినయ్ టీడీపీ నాయకులు నియోజకవర్గం జనసేన నాయకులు,జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ ఫలితాలలో వెలిగిన సూర్య

ప్రభాతవార్త నరసాపురం : నేటి జేఈఈ ఫలితాలలో సత్తాచాటిన శ్రీ సూర్య ఐఐటి జేఈఈ అకాడమీ సోమవారం విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫేజ్ 1 ఫలితాలలో శ్రీ సూర్య ఐఐటి జేఈఈ నీట్ అకాడమీ విద్యార్థినీ విద్యార్థులు అత్యుత్తమ పర్సంటైల్ సాధించారు.ఓపెన్ కేటగిరి విభాగంలో పి.విష్ణుమూర్తి 93.6% ఏం.భావన 93.4% జె.ఇవాంజిల్ 92.9 % మరియు ఎస్సీ విభాగంలో వి. అక్షయ 52% తో నరసాపురం పట్టణంలో జాతీయస్థాయి పోటీ పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలతో ర్యాంకులు సాధిస్తున్న శ్రీ సూర్య విద్యార్థినీ విద్యార్థులను ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల ఇంటర్మీడియట్ విద్య ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి శ్రీ చంద్రశేఖర్ గారు అభినందించారు, కళాశాల సెక్రటరీ &





కరస్పాండెంట్ శ్రీ ఘంటసాల బ్రహ్మాజీ గారు మాట్లాడుతూ సీనియర్ ఆధ్యాపక బృందం సిస్టమేటిక్,అకాడమిక్ ప్లాన్, రెగ్యులర్ ఎగ్జామినేషన్స్ క్రమం తప్పకుండా జరపడం వలన మా విద్యార్థినీ విద్యార్థులకు సులభంగా మంచి ఫలితాలు సాధిస్తున్నారు అని తెలిపారు, విద్యార్థినీ విద్యార్థులను అధ్యాపక బృందాన్ని బ్రహ్మాజీ అభినందించారు, ఈ కార్యక్రమంలో అకాడమిక్ అడ్వైజర్ బి.రామచంద్ర రెడ్డి సీనియర్ అధ్యాపకులు డాక్టర్ ఫాజల్ డాక్టర్ కె.జానకి రామ్ గారు,డాక్టర్ వి . ఆర్ ఎస్ కుమార్ ,కె.త్రిమూర్తులు వేణుగోపాల్, కె.కరుణ్ కుమార్ జె .సుబ్బారావు గారు పాల్గొన్నారు.

## బాధ సంపద్రుష్టులకు కొవ్వలి సాయం



ప్రభాత వార్త నరసాపురం : కొవ్వలి ఫౌండేషన్ ద్వారా ప్రతినెల వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న నరసాపురానికి చెందిన పెరాలసిస్ పేషంట్స్ చేగొండి నాగ శ్రీనివాస్ మరియు శీల్ల నరసింహారావు లకు, రోడ్డు ప్రమాదం లో గాయపడి లేవలేని స్థితిలో ఉన్న సయ్యద్ అహ్మద్ కు, సీతారామపురానికి చెందిన లివర్ ప్రాబ్లం తో బాధపడుతున్న మెరిపే మోజేష్ కు ప్రతి నెల వారికి అవసరమైన మందులను అందజేస్తున్నారు. అందులో భాగంగా ఈ నెల కు సంబంధించిన మందులను ఈరోజు వారికి కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొవ్వలి యతిరాజా రామ్మోహన్ నాయుడు ఆయన నివాసం వద్ద అందచేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు మల్లాడి మూర్తి,రేవు పద్మారావు, గుడాల నాని,ఏ వి ఆర్,నండా రామకృష్ణ, బర్రి మురళి తదితరులు పాల్గొన్నారు

### అక్క చెల్లెమ్మలకు అండగా జగనన్న ఆసరా. ఎమ్మెల్యే దూల నాగేశ్వరరావు.



ముదినేపల్లి ఫిబ్రవరి 12( ప్రభాతవార్త). నియోజకవర్గం ముదినేపల్లి మండలం సింగరాయపాలెం గ్రామములో నిర్వహించిన వైయస్ఆర్ ఆసరా 4 వ విడత కార్యక్రమమునకు ముఖ్య అతిథిలుగా శాసనసభ్యులు దూలం నాగేశ్వరావు, శాసనమండలిసభ్యులు జయమంగళ వెంకటరమణ పాల్గొన్నారు. వారు మాట్లాడుతు జ్యోతి ప్రకాశనం చేసి కార్యక్రమం ప్రారంభించి ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తున్న ఎకైక నాయకుడు మన జగన్మోహన్ రెడ్డి కి మనమందరం అండగా నిలబడి ఆశీర్వదించాలని తెలిపారు. అనంతరం 4వ విడత చెక్కును విడుదల చేసి డ్వాక్రా అక్క చెల్లెమ్మలతో కలసి ముఖ్య మంత్రి చిత్ర పటమునకు పాలాభిషేకం చేశారు. ఈ




కార్యక్రమంలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జడ్పీటీసీ ఈడే వెంకటేశ్వరమ్మ వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు మొట్రూ ఏసు బాబు, సర్పంచ్ లా ఫోరమ్ అధ్యక్షులు శీలం రామకృష్ణ, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య కోటేశ్వరరావు, వైస్ ఎంపీపీ లు చొప్పర్ల సునీత, రాచూరి రాధ, ఏపీఎం .సత్యనారాయణ, సీసీలు, వెలుగు మిత్ర సిబ్బంది, పొదుపు సంఘ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## తామరకొల్లులో జనసేన జనబేరి పాదయాత్ర



కైకలూరు ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త) మండలంలోని తామరకొల్లు గ్రామం లో జనసేన జనబేరి పాదయాత్రలో భాగంగా కైకలూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త సీపే బీవీ రావు పాదయాత్రను నిర్వహించారు. ముందుగా బివి రావు సమక్షంలో పవన్ కళ్యాణ్ ఆశయాలు జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి జనసేన పార్టీలో 20 కుటుంబాల చేరికలతో పాదయాత్ర ప్రారంభమైంది. బివి రావు కి గ్రామస్తులు పూలమాలతో, అడుగడుగునా నీరాజనాలు పట్టారు. ప్రజలు తమ తమ సమస్యలను బీవీ రావుకి విన్నవించుకున్నారు.గ్రామంలోని త్రాగునీటి సమస్య,డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల గ్రామస్తులు అనారోగ్యాలు సమస్యలకు గురికావడం,సరైన రోడ్లు లేకపోవడం, ఉన్న రోడ్లకు మరమ్మతులు చేయించకపోవడం, ఆక్వా రైతులకు విద్యుత్ చార్జీల సబ్సిడీలు ఇవ్వకుండా ఆపివేయడం,చెరువులకు అధిక విద్యుత్ ఛార్జీలు వంటి పలు రకాల సమస్యలను బీవీ రావు దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ సందర్భంగా బీవీ రావు మాట్లాడుతూ జనసేన జనభేరి పాదయాత్రలో భాగంగా గ్రామంలో పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను మంచి పనులను ప్రజల్లోకి తీసుకు వెళ్తున్నామని, ప్రజలు జగన్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారన్నారు.రానున్న రోజులలో అధికారంలో కి వచ్చేది జనసేన – టిడిపి కూటమే అని స్పష్టం చేసారు.కైకలూరులో కూడా జనసేన జెండా ఎగరవేసి ప్రజల సమస్యలన్నిటిని నెరవేర్చి పవన్ బాబు – చంద్ర బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ లో ఉన్నటువంటి హామీలను అన్నిటిని నెరవేరుస్తామని వాగ్దానం చేశారు. ఈ కార్యక్రమంలో గంగుల పోతురాజు ఎంపీటీసీ టీడీపీ, కురెళ్ళ విశాఖ మాజీ సర్పంచ్, ముదినేపల్లి మండల జనసేన గౌరవాధ్యక్షులు పోకల దేవేంద్ర గోపాలకృష్ణ,నియోజకవర్గ సీనియర్ నాయకులు కోట విప్లవవర ప్రసాద్, కొల్లేరు ప్రజాసమితి అధ్యక్షులు మోరు విజయరామరాజు, కైకలూరు యాదవ సంఘ వ్యవస్థాపక కార్యవర్గసభ్యులు & కైకలూరు నియోజకవర్గ జనసేన మీడియా నాగనబోయిన విజయ్ కుమార్, జన సేన తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### అంగన్వాడి సెంటర్ కు సామాగ్రి నీ అందజేసిన ఎస్బిఐ బ్యాంక్



గణపవరం ప్రభాతవార్త ఫిబ్రవరి 13: భారతీయ స్టేట్ బ్యాంకు పిప్పర శాఖను ప్రజలు అభివృద్ధి చేస్తే, బ్యాంకు గ్రామాన్ని అభివృద్ధి చేస్తుందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ సిహెచ్ రంగాచార్యులు అన్నారు. మంగళవారం గణపవరం మండలం పిప్పర గ్రామంలో ఎస్ బి ఐ పిప్పర బ్రాంచ్ వద్ద అంగన్వాడీ కేంద్రం వద్ద సమావేశం నిర్వహించారు. గ్రామంలో ఉన్న సొంత భవనం కలిగిన అంగన్వాడికి ఎస్ బి ఐ బ్యాంకు సి ఎస్ ఆర్ యాక్టివిటీస్ కింద లక్ష రూపాయలు వేయింతో టీవీ, వాటర్ ప్యూర్ ఫిల్టర్, ట్యాబ్ లతోపాటు అంగనవాడి భవనానికి రంగులు వేయించారు. అంగన్వాడి కేంద్రానికి సామాగ్రిని రీజినల్ మేనేజర్ రంగాచార్యులు చేతుల మీదుగా అందజేశారు.

## మిథున్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన సరిత



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : కామవరపుకోట - జీలకర్రగూడెం రోడ్డుకు నిధులు మంజూరు చేసిన ఉభయగోదావరి జిల్లాల వైసీపీ ఇన్‌ఛార్జ్ మిథున్‌రెడ్డికి మద్ది దేవాలయ ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కీసరి సరిత విజయభాస్కర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. రోడ్డును త్వరగా పూర్తిచేసేలా అధికారులకు ఆదేశాలివ్వాలని మిథున్‌రెడ్డిని కోరారు.

## అమ్మనాన్న వికలాంగుల సేవా సంస్థలో అన్నదానం



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం అమ్మానాన్న సేవా సంస్థలో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మాజీ మంత్రి పీతల సుజాత పుట్టిన రోజు సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఏలూరు పార్లమెంట్ జిల్లా తెలుగు యువత కార్యదర్శి ఘంటా శ్రీను, టీడీపీ మండల కార్యదర్శి కుక్కల మాధవ, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ తాడిగడప నరేష్, కుక్కల వెంకట్రావు, గద్దె జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పెనుమంట్ర, ఫిబ్రవరి-13, ప్రభాతవార్త: పెనుమంట్ర మండలం మార్టేరు 33/11 కేవి సబ్ స్టేషన్ పరిధిలో మార్టేరు మరియు వెలగలేరు గ్రామములకు ఉదయం 09:30 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు సబ్ స్టేషన్ పరిధిలో పోల్స్ మార్చుట కొరకు కొరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునని నరసాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.సురేష్ కుమార్ మంగళవారం తెలిపారు. కావున వినియోగదారులు సహకరించవలసినదిగా ఆయన కోరారు.

## శ్రీ చైతన్య పాఠశాలలోస్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం




లింగపాలెం ప్రభాతవార్త ఫిబ్రవరి 13.... కుటుంబ వ్యవస్థ దేశాభివృద్ధికి మూలాధారం ప్రతి విద్యార్థి కుటుంబ విలువలు తెలుసుకోవాలి శ్రీ చైతన్య యాజమాన్యం విజ్ఞప్తి స్థానిక చింతలపూడి శ్రీ చైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా విద్యార్థులచే ఫ్యామిలీ ఫెస్ట్ కార్యక్రమం నిర్వహింపజేసినట్లు ప్రధానోపాధ్యాయులు శ్రీ టి సురేష్ గారు తెలియజేశారు విద్యార్థులు తమకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు సన్మానం చేసి పాదాభివందనం చేశారు తమ కోసం వారు పడుతున్న కష్టాన్ని తమ ఉజ్వల భవిష్యత్తు కోసం వారు పడుతున్న తపనను విద్యార్థులు తమ మాటల్లో వివరించి వారి ఆశలు నెరవేరుస్తామని మాట ఇచ్చారు ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ నేటి సమాజానికి కుటుంబ విలువల పట్ల గౌరవం పెంచవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు కుటుంబ విలువలు తెలిసినవారు దేశ భవిష్యత్తును చక్కగా తీర్చిదిద్దగలుగు పౌరులుగా ఎదుగుతారని తెలియజేశారు కొందరు తల్లిదండ్రులు తమ సందేశాలను పిల్లలకు అందించారు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రీ చైతన్య యాజమాన్యం యొక్క సామాజిక స్పృహను కొనియాడారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అక్బర్ ఆలీ గారు మరియు రీజనల్ ఇంచార్జ్ శ్రీ ఉదయ భాస్కర్ గారు కోఆర్డినేటర్ శ్రీ వెంకటేశ్వర గారు డీన్ మధు బాబు గారు ఏవో రవీందర్ గారు పాల్గొన్నారు ..

## బిజెపి ఆధ్వర్యంలో పల్లెకు పోదాం.....



లింగపాలెం ప్రభాతవార్త ఫిబ్రవరి 13....పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా మంగళవారం లింగపాలెం మండలం గోకవరం, పాత్యనగరం, గొట్టిపాడు, అన్నప నెని వారి గూడెం, ముడిచెర్ల, వేములపల్లి, ఆసన్నగూడెం, ఎడవల్లి, గ్రామంలో మన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రవేస పెట్టిన పథకాల గురించి వివరించడం జరిగినది ఈ కార్యక్రమంలో లింగపాలెం మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కుర్రా వెంకట సుబ్రహ్మణ్యేశ్వర వర ప్రసాద్, లింగపాలెం మండల భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా అధ్యక్షులు తాతిన సత్యనారాయణ గారు తపన ఫౌండేషన్ ప్రతినిధులు, మరీదు గంగ బాబు పరస కిషోర్ తదితరులు పాల్గొన్నారు,

## ఏపి పోలీస్ మినిస్టీరియల్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కృష్ణంరాజు ఏకగ్రీవం



ప్రభాతవార్త-ఏలూరు : ఏపీ పోలీస్ ఎంప్లాయిస్ మినిస్టీరియల్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పోరంకి కృష్ణంరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు విజయవాడలో జరిగిన అసోసియేషన్ ఎన్నికల్లో కృష్ణంరాజు ఎన్నిక అధికారకంగా ప్రకటించారు. కృష్ణంరాజు గతంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పనిచేసి ఏలూరు సబ్ డివిజన్ కార్యాలయంలో సైతం విధులు నిర్వరించారు. ప్రస్తుతం దెందులూరు ఎమ్మెల్యే కొట్టారు అబ్బాయి చౌదరికి అధికారిక పిఏగా పనిచేస్తున్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన కృష్ణంరాజును ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, పోలీస్ అధికారులు అభినందించారు.

## మార్టేరు పరిశోధన స్థానం కాంట్రాక్ట్ కార్మికులు సమ్మె నోటీస్



పెనుమంట్ర, ఫిబ్రవరి-13, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు వ్యవసాయ పరిశోధన స్థానం కాంట్రాక్ట్ కార్మికులు ఫిబ్రవరి 16వ తేదీ నుండి ఏ రోజైనా సమస్యలు పరిష్కారానికి సమ్మెకు దిగుతామని సమ్మె నోటీస్ ఇచ్చారు. మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు మార్టేరు వ్యవసాయ పరిశోధన స్థానం గేటు ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఫారం మేనేజర్ వీరయ్యకు సమ్మె నోటీస్ అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం పరిధిలో కాంట్రాక్ట్ కార్మికులు ఏళ్ల తరబడి పనిచేస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఎటువంటి ప్రోత్సాహకాలు లేకపోవడంతో ఒట్టి చేతులతోనే రిటైర్ అవుతున్నారు. కాంట్రాక్ట్ కార్మికులను అవుట్సోర్సింగ్ సర్వీసెస్ లో చేర్చాలని, సహజ, ప్రమాదవశాత్తు మరణానికి రూ.2 లక్షలు, 5 లక్షలు చొప్పున పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో పాము కాటుకు, ఇతర ప్రమాదాలకు గురైన కార్మికులను రీసెర్చ్ స్టేషన్ అధికారులే బాధ్యత తీసుకుని వైద్యం చేయించాలని అన్నారు. యూనివర్సిటీ పరిధిలో ఖాళీ ఉద్యోగాల్లో కాంట్రాక్ట్ కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలని సమ్మె నోటీసులో పేర్కొన్నారు. పై సమస్యలు పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం దిగి రాకపోతే నిరవధిక సమ్మెకు కార్మికులు సిద్ధమవుతారని సిఐటియు నాయకులు ఎస్ వెంకటేశ్వరరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మికుల యూనియన్ నాయకులు డి నూకరత్నం, కట్టా శ్రీ లక్ష్మి, బొంతు నాగలక్ష్మి , లక్ష్మీపార్వతి, వెలగల సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ ఇసుక ర్యాంప్ లు పరిశీలించిన జిల్లా కలెక్టరు ప్రశాంతి



పెనుమంట్ర, ఫిబ్రవరి-13, ప్రభాతవార్త: పెనుగొండ మండలం సిద్ధాంతంలో రెండు, నడిపూడిలో రెండు ఇసుక ర్యాంప్ లను సెబ్ అడిషనల్ ఎస్పీ ఏటివి రవికుమార్, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి పరిశీలించారు. ఆచంట మండలం కోడేరు, కరుగోరుమిల్లి గ్రామాల్లో రెండు ఇసుక ర్యాంప్ లను అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ రెండు మండలాలలో ఆరు ఇసుక త్రవ్వకాలు పున: ప్రారంభించుటకు పర్యావరణ అనుమతులు కోసం దరఖాస్తు చేయడం జరిగిందని తెలిపారు. ఈలోగా ఇసుకు అక్రమ తవ్వకాలు, అక్రమ రవాణా జరుగుతున్నాయో లేదో అని క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందని ఆమె తెలిపారు. అక్రమ తవ్వకాలు జరిపేందుకు ఎటువంటి మిషనరీలు గాని యంత్రాలు గాని లేవని స్వయంగా పరిశీలించడం జరిగిందని ఆమె వెల్లడించారు. ఈ ర్యాంప్ ల వద్ద ఎటువంటి రవాణా గాని, త్రవ్వకాలుగాని జరగకుండా చూడాలని కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి ఆదేశించారు. జిల్లా కలెక్టరు వెంట ఎఎస్పి ఏటివి కుమార్, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, జలవనరుల శాఖ యస్ఇ శ్యామ్ ప్రసాదు, కాలుష్య నియంత్రణ మండలి ఇఇ కె.వెంకటేశ్వరరావు, గోదావరి రివర్ కన్జర్వేటరు మరియు ఇఇ ఆర్.కాశీ విశ్వేశ్వరరావు, ఇన్చార్జి తహశీల్దార్లు వి.అన్నపూర్ణ, డి .సుగుణ సంధ్య, నీటిపారుదల, మైన్స్, కాలుష్య నియంత్రణ, రెవిన్యూ, పోలీసు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన మద్దిదేవాలయం



**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** మండలంలోని గుర్వాయిగూడెంలోని శ్రీమద్ది ఆంజనేయస్వామి వవారి దేవస్థానం మంగళవారం కిటకిటలాడింది. స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో వేలాదిగా భక్తులు తరలివచ్చి, స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు స్వామివారికి వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే, అష్టోత్తర పూజలను జరిపారు. భక్తులు ఆలయం చుట్టూ 108 ప్రదక్షిణలు చేసి, మొక్కుబడులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం వరకు దేవస్థానానికి వివిధ సేవల రూపేణా ఒక లక్షా 31వేల 60 రూపాయలు ఆదాయం భక్తుల ద్వారా సమకూరింది. అనంతరం ఆలయ నిత్యాన్నదాన సత్రంలో వెయ్యి మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ధర్మకర్తల మండలి మల్నీడి మోహన్‌కృష్ణ (బాబి), బల్లే నాగలక్ష్మి, పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావులు తగిన ఏర్పాట్లు చేశారని ఆలయ ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కీసరి సరిత విజయభాస్కర్‌రెడ్డి, కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు.

## 16 ఏళ్ల నిస్వార్థ ప్రజాసేవ చేస్తున్న గారపాటిని ఎంపీగా ఎన్నుకుంటే

### అవినీతి లేని అభివృద్ధి ఖాయం : జబర్దస్త్ కళాకారుడు అప్పారావు



ముదినేపల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త : ఏలూరు జిల్లాలోని కైకలూరు నియోజక వర్గంలో జబర్దస్త్ టీమ్, సినీ గాయకులతో కూడిన బృందం ముదినేపల్లి మండలంలోని పలు గ్రామాల్లో బిజెపి తరుపున ప్రచారం నిర్వహించి సందడి చేసింది. మంగళవారం ముదినేపల్లి మండలంలోని గురజా, ముదినేపల్లి, సింగరాయపాలెం, అల్లూరు గ్రామాలలో పర్యటించి మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి గురించి, గారపాటి చౌదరి తపన ఫౌండేషన్ ద్వారా చేస్తున్న వివిధ సేవలను వివరించారు. జబర్దస్త్ కళాకారులు అదిరే అభి, అప్పారావు, బాబీ, వినోద్ (వినోదిని), ఇమ్మాన్యుయేల్ లు కామెడీ షోతో సినీ గాయని గాయకులు లాస్య ప్రియ, అరుణ్ కౌండిన్య లు సినీ పాటలు పడి స్థానిక ప్రజలను అలరించారు. తపన ఫౌండేషన్ ద్వారా పదహారేళ్లగా నిస్వార్ధంగా సొంత నిధులతో పేద విద్యార్థులకు స్కాలర్షిప్ లు, నీటి ఎద్దడి ప్రాంతాల్లో ఉచిత మంచినీటి ట్యాంకర్లు, మహిళలకు కుట్టు శిక్షణ శిబిరాలు వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న బిజెపి నేత గారపాటి చౌదరినీ వచ్చే ఎన్నికల్లో పార్లమెంటు సభ్యునిగా గెలిపించుకుంటే అవినీతి లేకుండా అభివృద్ధి చేస్తారు అని జబర్దస్త్ కళాకారుడు అప్పారావు అన్నారు. బిజెపి పథకాలపై, గారపాటి చౌదరి సేవలపైన పలు ప్రశ్నలు అడిగి సమాధానం చెప్పిన వారికి బహుమతులను అందజేశారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ,మండల అధ్యక్షురాలు సత్యవోలు నాగలక్ష్మి, జిల్లా కార్యవర్గ సభ్యులు వట్టుమిల్లి ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శులు కొల్లిపర నాగరాజు,కరుమురి వెంకటేశ్వరరావు, శివాలయం చైర్మన్ మీసాల్ రామకృష్ణ, %శీఎ% మండల అధ్యక్షులు మీసాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకురాలు నేలటూరి లక్ష్మీ మృతి



జీలుకుమిల్లి, ఫిబ్రవరి-13, ప్రభాతవార్త: మండల కేంద్రంలో జీలుగుమిల్లి గ్రామానికి చెందిన నేలటూరి లక్ష్మి (83) సోమవారం మృతి చెందారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందించగా, ఆరోగ్యం విషమించడంతో లక్ష్మి మృతి చెందారు. గతంలో స్థానిక సొసైటీ డైరెక్టర్ గా పని చేశారు. గతంలో ఆమె కాంగ్రెస్ పార్టీ నాయకురాలుగా ఆ పార్టీ ప్రవేశపెట్టిన ప్రతి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనేవారు. లక్ష్మి మృతదేహాన్ని జనసేన నాయకులు గడ్డమ ఋగు రవికుమార్, పసుపులేటి రాము, విశ్వహిందూ పరిషత్ రాష్ట్రం నాయకులు టి ఎస్ రవికుమార్, బిజెపి జిల్లా నాయకులు చాత్రాతి ప్రసాద్, మాజీ సర్పంచ్ కొప్పుల సత్యనారాయణ పరామర్శించి సంతాపాన్ని వ్యక్తం చేశారు. లక్ష్మి గతంలోనే భర్త వెంకన్నను కోల్పోయారు. ఈమెకు నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## కోటలో పల్లెకు పోదాం



కామవరపు కోట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త : కామవరపుకోట మండలం కంఠమనేని వారి గూడెం, గుంటుపల్లి, కొల్లివారి గూడెం,రామన్న పాలెం , మద్దిపోటివారి గూడెం, యడవల్లి, నల్లగొపు వారి గూడెం, తాడిచర్ల గ్రామాలలో మంగళవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి సూర్య నారాయణ రాజు మాట్లాడుతూ బీజేపీ ఆధ్వర్యంలో ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు గురించి గ్రామస్తులకు వివరించారు. అనంతరం గ్రామస్తులకు క్యాలెండర్లను అందజేశారు ఈ కార్యక్రమంలో చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ ఒంటెద్దు ఏసు వరప్రసాద్, కామవరపుకోట మండల ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల లక్ష్మిపతి, జాలపర్తి నాగ బాబు తదితరులు పాల్గొన్నారు

## మారుతున్న కాలంతో ప్రశాంతతకు దూరమవుతున్న ప్రజలు : సిపిఎం రవి



ప్రభాతవార్త-ఏలూరు : మారుతున్న కాలంతో పాటు వేగాన్ని పెంచుకున్న నేటి నగర ప్రజలంతా ప్రశాంతతకు దూరంగా బ్రతుకుతున్నారని తీవ్రమైన అనారోగ్యాలు అశాంతితో జీవిస్తున్నారని సిపిఎం పార్టీ ఏలూరు జిల్లా కార్యదర్శి అరటకట్ల రవి ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ విలువలు దిగజారిపోతున్న పరిస్థితుల్లో సువ్వాడ సింహాచలం తన భర్త రామారావు గత 35 సంవత్సరాలుగా మంచం మీదే ఉన్న అన్ని పరిచర్యలు చేస్తూ ఆదర్శవంతమైన సతీమణిగా నేటి సమాజానికి ఆదర్శవంతంగా నిలిచారని అన్నారు. ఏలూరు నగరంలోని పుచ్చలపల్లి సుందరయ్య గ్రంథాలయం ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఏ.రవి మాట్లాడారు. మానవ విలువలు దిగజారిపోతున్న నేటి రోజుల్లో పుచ్చలపల్లి సుందరయ్య గ్రంథాలయ కమిటీ నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం లాంటి కార్యక్రమాలు మరెన్నో జరగాల్సి ఉందని అన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ మీసాల సూర్యనారాయణ (95), సువ్వాడ సింహాచలం రామారావులకు పూలదండలు శాలువాలతో సన్మానించారు. అలాగే మీసాల సూర్యనారాయణ నేటికి (95) సంవత్సరాలు వయసు పూర్తి చేసుకుని మంచి ఆరోగ్యంతో జీవించడం కూడా ఎంతో గొప్ప విషయమని అన్నారు. పాతిక సంవత్సరాలు వయసుకే అనేక రకాల వ్యాధులు వెంటాడుతున్న పరిస్థితుల్లో మీసాల సూర్యనారాయణ (95) సంవత్సరాల వయసులో కూడా యువకులతో సమానంగా నడిచే ఆరోగ్యం కలిగి ఉన్నారని సంతోషాన్ని వ్యక్తం చేశారు

## వెంకటేశ్వర స్వామిఅన్నదాన భవన నిర్మాణానికి 1,01,116లు విరాళం



కాళ్ల ఫిబ్రవరి 13(ప్రభాతవార్త): అన్నదాన భవన నిర్మాణానికి దాతలు విరాళాలు అందజేయడం అభినందనీయమని ఆలయ కార్య నిర్వహణాధికారి మోకా అరుణ్ కుమార్ అన్నారు. మండలంలోని కాళ్ళకూరు స్వయంభూ శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో అన్నదాన భవన నిర్మాణానికి దేవస్థాన ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్ అడ్లాల వెంకట గణపతిరాజు వెంకట సత్యవతి కుమారుడు వెంకట నాగ సుబ్బరాజు వెంకటలక్ష్మి దంపతులు అన్నదాన భవన నిర్మాణానికి రూ: 1,01,116/-(ఒక్క లక్షయొక్కనూటపదహారు)లు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణాధికారి మోకా అరుణ్ కుమార్ దేవస్థానం మాజీ చైర్మన్ అడ్లాల వెంకట గణపతిరాజును అభినందించారు.

## సీసలిలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం



కాళ్ల ఫిబ్రవరి 13, (ప్రభాతవార్త) : వైద్యాధికారులు గ్రామాల్లో పర్యటించి వైద్య పరీక్షలకు ఆసుపత్రులకు రాలేని రోగుల ఇంటికి వెళ్లి వారిని పరీక్షించి వైద్య సదుపాయాలు అందజేయడానికి ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. మండలంలోని సీసలిలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం నిర్వహించారు. వైద్యాధికారి తమ సిబ్బందితో రోగులు ఇండ్లకు వెళ్లి రోగులను పరీక్షించారు. గర్భిణీ స్త్రీలను పరీక్షించారు. ఇటీవల బల్లారపు నరసింహులు కాలుతుంటే ఎముక విరిగి పోవడంతో ఆయనకు ఆపరేషన్ చేశారు. ఆయన ఇంటికి వెళ్లిపరిశీలించి మందులను అందజేశారు. అంగన్వాడి కేంద్రాన్ని, ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులను పరీక్షించారు. కార్యక్రమంలో ఏ.ఎన్.ఎం. బోదనపు మేరీ, ఎం.ఎల్.ఎం.పి. బొల్ల దివ్య, ఆశా కార్యకర్తలు తామాడ పార్వతి, గోడి మేరమ్మ, భవాని తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మావుళ్ళమ్మ హుండీ ఆదాయం రూ.77,96,822/-



భీమవరం ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి 60 వ జాతర మహోత్సవాలు అనంతరం రెండో రోజు మంగళవారం మిగిలిన హుండీలను లెక్కించారు.మొత్తం ఆదాయం రూ. 13,98, 073/- (అక్షరాల పదమూడు లక్షల తొంబై ఎనిమిది వేల డబ్బై మూడు రూపాయలు ) వచ్చింది. జనవరి 9వ తేదీ నుండిఫిబ్రవరి 13వ తేదీ వరకు వచ్చిన మొత్తం రూ.77,96,822/-లు. ఈనెల 12వ తేదీన హుండీ లెక్కించగా రూ. 63,98,749/-, 13వ తేదీని హుండీ లెక్కించగా 13,98,073/- వెరశి రూ. 77,96,822/- లు వచ్చినట్లు పేర్కొన్నారు.. ఈ యొక్క లెక్కింపు ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి యర్రంశెట్టి భద్రాజీ తనిఖీదారువారు వి. వెంకటేశ్వరరావు, ఈఓ కర్రీశ్రీనివాస్, ఈఓ ఎం అరుణ్ కుమార్ ,మరియు ధర్మకర్తల మండలి చైర్మన్ మానేపల్లి నాగేశ్వరరావు (నాగన్న బాబు)ధర్మ కర్తలు ముత్యాల వెంకట రామారావు చెల్లంకి నాగ శేషగిరి(గిరి) మావూరి సుందరరావు రామాయణం సత్యనారాయణ గోపిశెట్టి విజయలక్ష్మి, కోయ వెంకట లక్ష్మీ నీలాపు విజయ నాగలక్ష్మి బ్యాంకు సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఐ కి బాసటగా నిలవండి....



ఉండి. ఫిబ్రవరి13. ప్రభాత వార్త : ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఐ కి విరాళాలు ఇచ్చి అండగా ఉండాలని సిపిఐ పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు పిలుపునిచ్చారు. మండలంలోని మహదేవపట్నం, ఎన్ ఆర్ పి అగ్రహారం గ్రామాల్లో మంగళవారం ఇంటి ఇంటికీ తిరిగి సిపిఐ నిధి సేకరణ చేశారు. ఈ సందర్భంగా కోనాల భీమారావు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ అలుపెరుగని పోరాటాలు చేస్తుందన్నారు. పోరాటాలు, ప్రజా ఉద్యమాలను అణచివేసేందుకు పాలకులు అక్రమ అరెస్టులు, గృహనిర్బంధాలకు గురి చేస్తూ ప్రశ్నించే ప్రతిపక్షాల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. నరేంద్ర మోడీ అధికారం చేపట్టిన తరువాత ఎన్నికల వాగ్దానాలను విస్మరించి, ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాల కల్పన వాగ్దానం మంటగలిపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ సంక్షేమ జపం చేస్తూ అభివృద్ధిని అటకెక్కించారని విమర్శించారు. దళిత, మైనారిటీ వర్గాలకు, మహిళలకు మానప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని మండిపడ్డారు. ప్రజా కంటక విధాలను అవలంబిస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను రాబోయే ఎన్నికలలో చిత్తుచిత్తుగా ఓడించి ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు. సిపిఐ చేస్తున్న పోరాటాలకు అండగా నిలిచి విరాళాలు ఇచ్చి ఆర్థికంగా సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఉండి మండల కార్యదర్శి కలిశెట్టి వెంకటరావు, జిల్లా సమితి సభ్యులు కోన గొల్లయ్య, సనపల శ్రీనివాస్, పార్టీ నాయకులు మద్రి కోటయ్య, ఇళ్ళ శ్రీనివాస్, కుమారగిరి బాబి, మద్రే ప్రసాద్, ఒంటెద్దు వెంకన్న,నేర్లగంటి పోశయ్య,పతివాడ గణపతి, లంకా సీతమ్మ,తుపాకుల సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా ఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ చెక్కు అందజేత




వేలేరుపాడు, ఫిబ్రవరి 13 ప్రభాత వార్త: చిగురు మామిడి గ్రామానికి చెందిన పొనుగుపాటి రమణ అను మహిళ వేలేరుపాడు యూనియన్ బ్యాంక్ నందు ఇండియా ఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్(క్యాష్ బ్యాక్ పాలసీ )కట్టింది. ఆమె మరణించిన కారణంగా నామినీ అయిన కొడుకు పొనుగుపాటి దుర్గరావు కి ఈరోజు బ్యాంకు మేనేజర్ నున్న. రాజేష్ చేతుల మీదుగా 2,20,000/ రూపాయల చెక్కును అందించారు. ఈ కార్యక్రమం బ్యాంక్ మేనేజర్ రాజేష్ మాట్లాడుతూ మండలంలోని ఉన్నటువంటి ప్రజలందరూ ఇటువంటి ఇన్సూరెన్సు యూనియన్ బ్యాంక్ నందు చేసుకుని మీ కుటుంబాలను ఆదుకోవాలని, అలాగే కష్టాలలో వున్న కుటుంబానికి ఇండియా ఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా సహాయం చేయటం చాలా సంతోషంగా ఉందని బ్యాంకు మేనేజర్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఇండియా ఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ ఇంచార్జ్ సత్యనారాయణరావు, క్యాషియర్ వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా పశు వైద్య శిబిరం



నిడదవోలు ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త) :తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం తాళ్లపాలెం గ్రామం రోటరీ క్లబ్ అధ్యక్షులు కీర్తి ఆంజనేయులు ఆధ్వర్యంలో రైతు భరోసా కేంద్రం వేదికగా నిర్వహించిన ఉచిత మెగా పశు వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. తాళ్లపాలెం ,సింగవరం ,సెట్టిపేటగ్రామాల పాడి రైతుల ప్రయో జనం కొరకు, ఉప్పులూరి నరేష్ ఆర్థిక సహకారంతో, తాళ్లపాలెం రైతు భరోసా కేంద్రం వద్ద, నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో యర్రా రామకృష్ణ తాళ్లపాలెం గ్రామ సర్పంచ్ ప్రారంబించినారు. ఈ పశువైద్య శిబిరంలో జి రాధాకృష్ణ డిప్యూటీ డైరెక్టర్ పశు వైద్య సంవర్థ శాఖ కొవ్వూరు, నిడదవోలు పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ వీ. ఋషి ప్రసాద్, డాక్టార్ ఎన్. మోహన్ రావు వారి సిబ్బందితో పశువులకు వైద్యం పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ గవర్నర్ పోలదాసు శ్రీనివాసరావు, యామన గోపాల కృష్ణ కాళ్ళ రాంబాబు, గోన్నాబత్తుల రామారావు, గోపిరెడ్డి శ్రీనివాస్, గుంటుపల్లి శివ కుమర్,పొన్నా సుబ్రహ్మణ్యం, తాళ్లపాలెం సర్పంచ్ యర్రా రామకృష్ణ,ఉప సర్పంచ్ గంధం నారయ్య ఇతర గ్రామ పెద్దలు, రోటరీ సభ్యులు, పెద్దసంఖ్య లో రైతులు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో గ్రామాలు అభివృద్ధి.



ఆగిరిపల్లి ఫిబ్రవరి 13 ప్రభాత వార్త. : మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శాసనసభ్యులు మేకావెంకట ప్రతాప్ అప్పారావు శ్రీకారం చుట్టారు. మండల పరిధిలోని సీతారాంపురం లో రైతు భరోసా కేంద్రం జలజీవన్ మిషన్ సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈదరలో జలజీవన్ మిషన్ బొద్దనపల్లిలో గెల జీవన్మిషన్ని, సింహాద్రి అప్పరావుపేటలో సీసీ రోడ్డు శంకుస్థాపన చేశారు. పిన్నమ రెడ్డి పల్లి లో, రాజవరంలో జల జీవన మిషలను ప్రారంభించారు. నోగొండపల్లిలో సీసీ రోడ్డుకు నెక్కలం గొల్లగూడెంలో సిసి రోడ్డుకు డ్రైనేజీలకు శంకుస్థాపన చేశారు. అడవినెక్కలంలో గ్రామ సచివాలయాన్ని సీసీ కాలవను ప్రారంభించారు. చిన్నాగిరి పల్లి లో సిసి రోడ్డు కు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వీరబాబు జిల్లా కార్యదర్శి మచ్చా హరిబాబు, పలువురు ప్రజా ప్రతినిధులు, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

%ళి21:12, 13/02/2024ఠ ఋఱఈతీష్ట్రుఱ దీబతీశీ%:

# చదువుల తల్లి పుట్టినరోజు వసంత పంచమి





భారతం నుంచి భాగవతం వరకు కావ్యాలన్నీ ఆ అమ్మవారిని స్తుతించాకే రచన ఆరంభించారు. నన్నయ్య నుంచి పోతన వరకు ఆ అమ్మను కీర్తించాకే కవిత్వం సాగించారు. మాటలకందని మహిమాన్విత మూర్తి సరస్వతీదేవి. ఆ పరాశక్తి వాగ్దేవిగా ఆవిర్భవించిన **మాఘశుద్ధ పంచమి చదువులతల్లి జయంతి, వసంత పంచమి.** బ్రహ్మదేవునికి సృష్టి రచనకు అవసరమైన సృజనాత్మక శక్తిని ఆ అమ్మే ప్రసాదించిందని పురాణాలు చెబుతున్నాయి. వేదాలకు సైతం సరస్వతీదేవినే తల్లిగా భావిస్తారు. 'వేదమాత' అన్న పిలుపే అందుకు ఆధారం. ప్రతిభ, ప్రజ్ఞ, ధారణ, వాక్ సంపద ఆ శారదాదేవి వల్లే కలుగుతాయని శాస్త్ర వచనం. ఆమె ప్రణవ స్వరూపిణి. ఆధ్యాత్మిక, లౌకిక విద్యలకు కూడా ఆ దేవి అధిష్టాన దేవత, సంగీత సాహిత్యాలూ ఆ తల్లి ప్రసాదితాలే. అలాగే లలితాదేవి స్వరూపమైన ఆ సరస్వతి కరుణతోనే లలిత కళల్లో రాణించగలరు. జ్ఞానశక్తికి ప్రతిరూపమైన సరస్వతి మన కనుబొమ్మల మధ్య ఉంటుంది. నీటి ప్రవాహాన్ని 'సరస్' అంటారు. ప్రవహించే గుణం కలిగిన సరస్వతి తనను ఆరాధించే భక్తుల్లో జ్ఞానాన్ని ప్రవహింపచేస్తుందని ప్రగాఢ విశ్వాసం.

**ఆ తల్లి జ్ఞానకాంతి ప్రసరిస్తే...**

'సరః' అంటే కాంతి అని కూడా అర్థం సరస్వతీదేవివిది జ్ఞానకాంతి. ఆ కాంతి ప్రసరిస్తే జన్మజన్మల అజ్ఞానం అతరిస్తుంది. మహాకవి కాళిదాసు అందుకు నిదర్శనం. తెల్లని పద్మంలో ఆసీనురాలై ఉండే వాగ్దేవి వీణ, పుస్తకం, జపమాల, అభయముద్రలను ధరించి ఉంటుంది. ఆమె అసురులను సంహరించే దేవి కాదు. అజ్ఞాన సంహారిణి. ఆ సంహరణ ఆయుధాలతో కాదు జ్ఞానకాంతితోనే సాధ్యమవుతుంది. అందుకే ఆ దేవి ఆయుధాలు ధరించదు. జ్ఞానకాంతి ఉంటే. ఏ ఆయుధాలూ అవసరం లేదని సరస్వతీదేవి స్పష్టం చేస్తుంది. స్వచ్ఛతే సరస్వతీ తత్త్వం శుద్ధ, సత్త్వ స్వభావులకు, సరళ హృదయులకు మాత్రమే జ్ఞానం ప్రాప్తిస్తుదని ఆ తల్లి ధవళవర్ణ ప్రకాశం ప్రబోధిస్తుంది. శంకరాచార్యులు, పోతన అలాంటి నిర్మలాత్ములు కనుకనే ఆ దేవి తన కరుణాకటాక్షాలను వారిపై కురిపించింది. వేదాల విభజన, పురాణాల క్రమబద్ధీకరణ అనే మహత్కార్యాలను ఆరంభించే ముందు.. వ్యాసుడు వాల్మీకిమహర్షి వద్దకు వెళ్లాడు. ఆయన ద్వారా సరస్వతీ మంత్రాన్ని పొంది, గోదావరి తీరంలో ఆ తల్లిని ఉపాసించాడు. ఆ పుణ్యక్షేత్రమే వ్యాసపురి. అదే జ్ఞానసరస్వతిగా అమ్మవారు కలువైన బాసర క్షేత్రంగా ప్రసిద్ధమైంది.

**అమ్మ వాహనం ఏం చెబుతుందంటే....**

సరస్వతీదేవి వాహనం హంస. నీరు కలిసిన పాలలో.. నీటిని విడిచి, పాలను మాత్రమే స్వీకరిస్తుంది హంస. మనం కూడా నిత్యానిత్య విచక్షణలో మెలగాలని, పాలలాంటి పారమార్థిక జ్ఞానాన్ని గ్రహించి, నీళ్లలాంటి లౌకిక విషయాలను విడనాడమని హంస ధర్మం సూచిస్తోంది. విద్యాధిదేవత సరస్వతీ దేవిని తెల్లని పూలతో పూజించటం అనవాయితీ వ్యాస విరచిత మహాభాంతాన్ని నన్నయ్య, శ్రీపంచమి రోజే తెలుగులో అనువదించటానికి శ్రీకారం చుట్టినట్లు చరిత్ర చెబుతోంది. సదా విద్యాబుద్ధులను సమృద్ధిగా ప్రసాదించాలని వసంత పంచమి శుభదినాన ఆ జ్ఞానసరస్వతిని ప్రార్థిద్దాం ! □

**చెలి చిట్కా**

మిరప కాయలను పొడికొట్టేటప్పుడు అందులో కొన్ని చుక్కలనూనె వేస్తే కారం ఎర్రనిరంగు వస్తుంది. □

# ప్రేమే మాకు మూలధనం

**ప్రేమలోని మాధుర్యం ప్రేమించే మనసులకే తెలుస్తుంది. అంటూ ప్రపంచ వ్యాప్తంగా ప్రేమికులు ఎంతో ఆంనదంతో ఉత్సాహంతో జరుపుకునే పండుగ ప్రేమకుల దినోత్సవం. ఇది ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 14వ తేదీన జరుపుకుంటారు.**




రోమ్ నివాసి వాలైంటైన్ జ్ఞాపక చిహ్నంగా జరుపుకునే ప్రేమకుల దినోత్సవం వెనుక ఎంతో ఉత్కంఠ భరిత కథ ఒకటి దాగి వందని ప్రపంచ ప్రేమికులందరూ విశ్వసిస్తారు. క్రీసు పూర్వం 270లో రోమ్‌ని పరిపాలించే క్లాడియస్ కూతురు వాలెంటైన్ అనే వ్యక్తి పట్ల ఆకర్షితురాలవుతుంది. వాలెంటైన్ చెప్పే ప్రేమ ఉపన్యాసనాలు యువతలో ఎంతో పేరు. ప్రఖ్యాతుల పట్ల ఈర్ష్యద్వేషాలతో క్లాడియస్ యువతను చెడుదోవ పట్టిస్తున్నాడని నేరం మోపి వాలైంటైన్‌ను ఫిబ్రవరి 14న ఉరితీయడం జరిగింది. ఈ ఘటన రోమ్ చరిత్రలో ఒక అధ్యాయంగా లిఖించబడింది. ఈ సంఘటన జరిగిన 20 సంవత్సరాల తర్వాత అప్పటి పోప్ 'గెలాసియన్నో' వాలంటైన్ మరణించిన రోజుగా ప్రకటించటం జరిగింది. అప్పటి నుండి అమెరికా, కెనడా మెక్సికో యుకె. ఆస్ట్రేలియా, ఇటలీ, డెన్మార్క్, జపాన్ లాంటి దేశాలలో అత్యంత ఉత్సాహగా ఈ పండుగను జరుపుకోవటం అనవాయితీగా మారింది. పాశ్చాత్య దేశాల ప్రభావంగా భావించే భారత దేశం లాంటి కొన్ని దేశాలలో ఈ పండుగను వ్యతిరేకిస్తున్నారు. వివిధ దేశాల్లో ఈ పండుగను జరుపుకునే విధానం విభిన్నంగానూ, విచిత్రంగా గోచరిస్తుంది. జర్మనీలో వాలెంటైన్స్ డే రోజున పంది బొమ్మ ఉన్న గ్రీటింగ్‌కార్డు ఇచ్చి పుచ్చుకోవడం శుభంగా భావిస్తారు. అంతేకాక పంది బొమ్మలకు, కేసులకు ఆ రోజు మంచి డిమాండ్ ఉంటుంది. అర్జెంటైనా దేశంలో విభిన్నంగా జూలై 13 నుండి 20 వరకు వాలెంటైన్ వీక్ జరుపుతారు. కొరియాలో దీనిని వైట్ డేగా పిలుస్తారు. వాలెంటైన్ డే వీక్‌లో మొదటి రోజున అంటే. ఫిబ్రవరి 7 రోజ్‌డే 9న ప్రోజ్‌డే 9న చాక్లెట్ డై 10న టెడ్డీ డే 11న ప్రామిస్‌డే 12న హగ్‌డే 13న కిస్‌డే, 14న వాలెంటైన్స్ డేగా జరుపుతారు.



ప్రేమికుల రోజును వ్యతిరేకించే వాళ్లలో దక్షిణ భారతదేశం కంటే ఉత్తర భారతదేశంలో ఎక్కువ అని సర్వేల వల్ల తెలింది. ఉత్తరప్రదేశ్‌లో ఫిబ్రవరి 14న మాతృపితృ పూజ నిర్వహించడం జరుగుతుంది. అలాగే మహారాష్ట్రలో, ఈ రోజు భగత్‌సింగ్‌ను ఉరితీసిన రోజు కాబట్టి 'బ్లాక్ డే'గా జరుపుకుంటారు. ఈ రోజున భారతదేశంలో భజరంగ్ దళ్ కార్యకర్తలు ప్రేమికులు ఎవరైనా రోడ్ల మీద పార్కులలోను కనిపిస్తే వారికి అక్కడికక్కడే పెళ్ళి జరిపించేయడం అనేక వివాదాలకు కారణమవుతుంది. అంతేకాక ప్రేమికుల రోజున ధరించే డ్రస్ కూడా ఆయా రంగులనుబట్టి సందేశాన్ని ఇచ్చేలా ప్రేమికులు ఏర్పాటు చేసుకున్నారు. పింక్ -ప్రపోజ్, బ్లూ-వెల్‌కమ్ అప్లికేషన్స్, ఆరంజ్-ఆల్రెడీ ఇన్‌లవ్, బ్లాక్-నాట్ ఇంట్రస్ట్, ఎల్లో-లవ్ ఫెయిల్, గ్రీన్-ప్రేమ అంగీకారం, వైట్-డబుల్ సైడ్.

గుండెల నిండా దాచుకున్న ప్రేమను అవధుల ఎలేని, అడ్డంకులు రాకూడదని ప్రేమను మనస్సును ఉక్కిరి బిక్కిరి చేస్తే ప్రేమ భావాలను కులమత జాతి, మత బేధాలులేని విధంగా ఆనందంతో వ్యక్తపరిచే అద్భుతమైన రోజు ప్రేమికులరోజని చెప్పవచ్చు. సృష్టిలో ప్రేమించబడని స్త్రీ కాని, పురుషుడు కాని ఉండరనటంలో ఏ మాత్రం అతిశయోక్తి కాదు. అనిర్వచనీయమైన అనుభూతిని, మధుర జ్ఞాపకాన్ని జీవితాంతం మనస్సు పుటల్లో లిఖించుకునే ప్రణయ సంజీవిని ప్రేమికులరోజు.

**- రేపాక రఘునందన్**

# నులివెచ్చని బహుమతి

ప్రేమికులూ, దంపతులూ తమ ప్రేమనీ ఆప్యాయతనీ తెలపడానికి ఇచ్చిపుచ్చుకునే నులివెచ్చని బహుమతి. ఇంతకీ టెడ్డీని ఎందుకిస్తారో మీకు తెలుసా.. మనసైనవాళ్లు దూరంగా ఉన్నప్పుడు సుత్తిమెత్తని టెడ్డీని హత్తుకోగానే దగ్గరగా ఉన్న ఫీలింగ్ కలుగుతుంది. అందుకే ప్రేమ వ్యక్తీకరణకు టెడ్డీ అందమైన కానుక. అయితే గులాబీల్లానే టెడ్డీ రంగులకీ బోలెడు అర్థాలు. ఎరుపు ప్రేమ గాఢతనీ, గులాఈ అంగీకారాన్నీ తెలియజేస్తే, నారిజం రంగు టెడ్డీ ఆనందానీనన త్వరలో ప్రపోజ్ చేయనున్నారనీ సూచిస్తుందట. ఆకుపచ్చ టెడ్డీ ఇస్తే మాత్రం మీ కోసం ఎంతకాలమైనా వేచి ఉంటానని అర్థం. నీలి రంగు టెడ్డీ ఇచ్చారంటే మిమ్మల్ని పిచ్చపిచ్చగా ప్రేమించేస్తున్నారనీ మీరు దొరకడమే అదృష్టంగా భావిస్తున్నారనీ అర్థం చేసుకోవాలి. వైట్ టెడ్డీ ఇస్తే మాత్రం వేరొకరితో కమిట్ అయినట్టే. ఇక, బ్రౌన్ కలర్.. మీరు అవతలి వాళ్ల మనసును బాధపెట్టారనే దానికి సంకేతం కాబట్టి మీరు అందుకునే లేదా ఇచ్చే టెడ్డీ రంగుల్లోని అంతర్థాన్నీ తెలుసుకుని మరీ ఇవ్వండి.



# మనసుకు హాయి..

వేయి మాటలు చెప్పలేని భారాన్ని ఒక్క కౌగిలింత చెప్పగలుగుతుందంటారు. ప్రేమ, బాధ, ఓదార్పు, సంతోషం లాంటి మనసులోని భావాలను వ్యక్తపర్చడానికి ఇంతకన్నా శక్తిమంతమైనది ఏముంది? అందుకే ఈ నులివెచ్చని కౌగిలింత పాముఖ్యతను వాలెంటైన్స్ డే సందర్భంగా తెలుసుకుదాం..

◆ మాటలెన్ని చెప్పినా.. మనసైన వారిని హత్తుకుంటే కలిగే మధురానుభూతే వేరు. ఎంత బాధ అయినా సరే దూదిపింజలా ఎగిరిపోతుంది. ఈ ఉరుకుల పరుగుల జీవితంలో భార్యాభర్తలు ఒకరికొకరు మనసు విప్పి మాట్లాడుకునే సమయమే తగ్గింది. దీంతో ఇద్దరి మధ్య అభద్రత చేరి మరింత దూరాన్ని పెంచేస్తుంది. దాన్ని దూరం చేయాలంటే ముందు భాగస్వామికి ఓ గట్టి హగ్ ఇచ్చి చూడండి.

◆ కోపాలు, అలకలూ, అపార్థాలూ దాంపత్యంలో సహజమే. తప్పు ఎవరిదైనా సరే వాదనలు ఆపి, ఒక్క క్షణం నిండు హృదయంతో మీ భాగస్వామిని హత్తుకోండి. ప్రేమగా మాట్లాడండి. వారి మనసు స్థిమితపడుతుంది. దాంపత్య బంధం దృఢపడటానికి ఇదో తిరుగులేని ప్రేమాయుధం.



◆ ఓ సినిమాలో హీరో జంతర్ మంతర్ చూమంత్ర కాళీ.. అందర్ ధరద్ దెబ్బకు ఖాళీ అంటూ తన కౌగిలింతల చికిత్సతో ఎదుటివారిలో ఒత్తిడిని, ఆందోళనను తగ్గిస్తాడు. నిజంగానే ఈ కౌగిలింత దివ్య ఔషధమే. స్నేహితులు, బంధువులూ చివరికి మనం పెంచుకునే కుక్కపిల్లకైనా సరే కృతజ్ఞతలు చెప్పాలన్నా, అభినందించాలన్నా ఓ చిన్న కౌగిలింత చాలు. మరి దూరంగా ఉన్న మన ప్రియమైన వారికో అంటారా? వర్చువల్ కౌగిలింతలనైనా పంపండి. సంతోషపడిపోతారు. □

# వివాహాన్ని నిరాడంబరంగా..

ఖర్చులో నాది సగం.. మూర్తిది సగం ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి, సుధామూర్తి వివాహానికైన ఖర్చెంతో



తెలుసా? రూ.800 మాత్రమే. ఈ విషయాన్ని సుధామూర్తి తెలిపారు.

వివాహాన్ని నిరాడంబరంగా చేసుకోవలను కున్నాం. ఇద్దరం కలిసి రూ.800 మాత్రమే ఖర్చు పెట్టాం. అందులో నా వాటా సగం.. మూర్తిది సగం. మా నాన్న చాలా అసంతృప్తికి లోనయ్యారు. ఆయన నా పెళ్లి భారీగా చేయాలనుకున్నారు. వివాహానికి మా వైపు నుంచి ఏడుగురే హాజరయ్యారు. మూర్తివైపు ఆయన కుటుంబ సభ్యులు మాత్రమే. రూ.300 ఇస్తా. మంగళసూత్రం అని చెప్పాను. అది కూడా దారంతో కూర్చినదే. మా వివాహం అరగంటలోనే పూర్తయింది. ఆ రోజుల్లో మూర్తి దగ్గర డబ్బులు ఉండేవి కావు. ఖర్చు ఎక్కువగా నేనే పెట్టేదాన్ని అని సుధామూర్తి చెప్పారు.

**నా పాస్‌వర్డ్‌లు తెలియవు...** పెళ్లి చేసుకు న్నంత మాత్రాన ఒకరి గురించి ఒకరికి అంతా తెలియానుకోవడం సరికాదు. కాస్త గోప్యత ఉండాలి. మూర్తి మాత్రం నా ఉత్తరాలు చదివేవాడు కాదు. నా ఆన్‌లైన్ పాస్‌వర్డ్‌లు కూడా ఆయనకు తెలియవు. ఎప్పుడూ అడిగేవారు కూడా కాదు అని సుధ తెలిపారు.

**తప్పు చేశా...** తన భార్యను ఇన్ఫోసిస్ సంస్థకు దూరంగా పెట్టి తాను పెద్ద తప్పు చేశానని మూర్తి తెలిపారు. నిజానికి నా కంటే సంస్థలోని అరుగురి వ్యవస్థాపకుల కంటే సుధే ఎక్కువ అర్హురాలు. అయినా నా భావాల కారణంగా ఆమెను సంస్థలోకి తీసుకోలేదు. అప్పట్లో నేను మంచి కార్పొరేట్ పరిపాలన అంటే కుటుంబ జోక్యం లేకపోవడం అనుకొనేవాడిని ఆ రోజుల్లో వారసులు వచ్చి సంస్థ నిబంధనలు ఉల్లంఘించేవారు. కానీ కొన్నేళ్ల క్రితం ఈ విషయంపై కొందరు ప్రొఫెసర్లతో చర్చించాను. వారు నా నిర్ణయం తప్పని చెప్పారు. భార్యనైనా, కుమారిడినైనా.. కుమార్తైనైనా.. ప్రతిభ ఆధారంగానే చూడాలని చెప్పారు. ఈ విషయంలో తప్పు చేశా. అప్పటి పరిస్థితుల్లో నా ఆలోచనా విధానం అలా ఉండేది. అని మూర్తి చెప్పుతారు. సుధామూర్తిని కలవడం కోసం టికెట్ లేకుండా రైలులో 11 గంటలు ప్రయాణించిన సంఘటనను నారాయణమూర్తి గుర్తు చేసుకున్నారు. ఆ రోజులు వేరు. నేను ప్రేమలో ఉన్నాను. శరీరంలో హార్మోన్లు ఉరకలెత్తేవి. ఆలోచించే వయసు కాదది అని నవ్వుతూ చెబుతారు మూర్తిగారు. □

# ఇంట్లోనే పాప్‌కార్న్!



సినిమాకి వెళ్లాలంటే ఇంటర్వెల్లో పాప్‌కార్న్ ఉండాల్సిందే లేదంటే.. ఏదో వెలితిగా, చక్కగా ఉంటుంది. ఈ పేలాలు థియేటరుకే పరిమితం కాదు. ఇంట్లోనూ ఇష్టంగా తినేస్తాం. అంత ఇష్టమైన పాప్‌కార్న్ బయట కొనుక్కుంటే. ప్యాకెట్ తెరిచాక వెంటనే తినేయాలి. లేదంటే క్రిస్పీనెస్ ఉండదు. సాగినట్లవుతాయి. అంతకంటే ముఖ్యంగా.. అవి నిలవుండేందుకు రసాయనాలు ఉపయోగిస్తారు. అలాంటి ఇబ్బందులు లేకుండా ఇంట్లోనే చేసుకుంటే బాగుంటుంది కదూ! ఎలాగంటారా.. ఎండు మొక్కజొన్న గింజలు కొన్నిటిని ఒక పాత్రలోకి తీసుకుని.. అందులో ఆలివ్ నూనె లేదా వెన్న, కొంచెం ఉప్పు వేసి కలియ తిప్పాలి. వీటిని అవెన్‌కు అనుకూలమైన పేపర్ బ్యాగ్‌లో వేసి, చివర్లో మూసేయాలి. ఇప్పుడు అవెన్‌లో పెట్టి, నిమిషం పాటు ఉంచితే సరి. ఘుమఘుమలాడే వేడి వేడి పాప్‌కార్న్ సిద్ధం. ఇక తిని ఆనందించడమే తరువాయి. □

# చర్మానికి, జుట్టుకు గుడ్డు పెంకులు..

**గుడ్డు.. ఆరోగ్యానికి ఎంతో మంచిదనన విషయం తెలిసిందే. అయితే గుడ్డు పెంకుల వల్ల కూడా ఎన్నో ప్రయోజనాలుంటాయి.** ప్రత్యేకించి జుట్టు ఎదుగుదలకు, చర్మం బిగుతుగా ఉండడానికి సైతం ఇవి ఉపయోగిస్తాయంటున్నారు నిపుణులు.



బిగుతైన చర్మానికి... కారణమేదైనా చర్మం సాగిపోవడం వల్ల ముడతలు పడడం, గీతల్లా ఏర్పడడం సహజం. ఇవే మనల్ని వయసు పైబడిన వారిలా కనిపించేలా చేస్తాయి. మరి, ఈ సమసయల్ని దూరం చేసుకొన్ని బిగుతుగా మార్చుకోవలంటే గుడ్డు పెంకులతో ఈ ఫేస్‌ప్యాక్ ప్రయత్నించినచంటున్నారు నిపుణులు.



గుడ్డు పెంకుల పొడి, ఒక గుడ్డులోని తెల్లసొన, టేబుల్‌స్పూన్ తేనె, టేబుల్ స్పూన్ పాలు, కొద్దిగా గులాబీ నీరు. వీటన్నింటినీ ఒక బౌల్‌లోకి తీసుకొని బీటర్ సహాయంతో బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమంలో కాటన్ బాల్‌ను ముంచి కింది నుంచి పైకి, బయటి నుంచి లోపలి వైపుకి అప్లై చేసుకోవాలి. అరగంటయ్యాక చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా తరచూ చేస్తుంటే చక్కటి ఫలితం ఉంటుంది.

**ఒత్తైన జుట్టుకు...** జుట్టును ఒత్తుగా పెరిగేలా చేయడంలోనూ గుడ్డు పెంకులు సహకరిస్తాయంటున్నారు నిపుణులు. ఇందుకోసం కొన్ని గుడ్డు పెంకుల పొడిని ఒక బౌల్‌లోకి తీసుకోవాలి. ఇందులో సరిపడా పెరుగు వేసి పేస్ట్‌లా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని కుదుళ్ల, జుట్టుకు పట్టించి

# వెజ్ స్టార్టర్ రుచిగా ..

**పార్టీలకు వెళ్లినప్పుడు పిల్లలు వెజ్ లాలిపాప్ ఇష్టంగా తింటారు. అలాంటిది హోటల్ తరహాలో రుచిగా చేయడం ఎలాగో చెప్పండి.**

◆ వెజ్ స్టార్టర్ చేయాలనుకునేవారికి.. మిక్స్‌డ్ వెజ్ లాలిపాప్ బెస్ట్ రెసిపీ. అది మరింత రుచిగా రావాలంటే బ్రెడ్ పొడి ఉపయోగించాలి. ఇది మీకు రెడీమేడ్‌గా దొరుకుతుంది. అది వద్దనుకుంటే. మిల్క్ బ్రెడ్‌ని ఎండబెట్టి లేదా పెనం మీద కాల్చి అంచులు తీసేసి. గ్రైండ్ చేసి వాడుకోండి.

◆క్యాబేజీ, క్యారట్, బీన్స్ ముక్కలను రెండు మూడు నిమిషాలు వేయించి, తర్వాత ఉడికించాలి. చల్లారిన వెజిటబుల్ మిక్స్‌ని చిన్న చిననన బాల్స్‌గా చేసి అరగంట ఫ్రిజ్‌లో ఉంచండి. వాటిని మైదాపిండిలో ముంచి, బ్రెడ్ పొడిలో మూడు నాలుగుసార్లు కోట్ చేయండి. తర్వాత ఐస్ పుల్లను గుచ్చి.. నెమ్మదిగా ఆ పుల్లకి అంటుకునేలా బాల్‌ని జాగ్రత్తగా వత్తుకోవాలి.

◆ లాలిపాప్స్‌ను బ్రెడ్ పొడిలో రోల్ చేసిన తర్వాత.. ఓ గంటసేపు ఫ్రిజ్‌లో ఉంచాలి. అప్పుడవి గట్టి పడతాయ్. వాటిని నూనెలో వేయిస్తే పగలవు.

◆ లాలిపాప్స్‌ను బ్రెడ్ పొడిలో రోల్ చేసిన తర్వాత.. ఓ గంటసేపు ఫ్రిజ్‌లో ఉంచాలి. అప్పుడవి గట్టి పడతాయ్. వాటిని నూనెలోవేయిస్తే పగలవు.

◆. కాగిన నూనెలో వేసి రెండు నిమిషాలు కదపకుండా వదిలేయండి. తర్వాత నిదానంగా గరిటెతో కలియ తిప్పుతూ వేయించండి. ఈ లాలిపాప్స్ వేడిగా తింటే మరింత బాగుంటాయి. టొమాటో సాస్, పుదీనా చట్నీ.. ఇలా దేనితో అయినా రుచిగా ఉంటాయి.

◆ లాలిపాప్స్‌ను జిప్ లాక్ కవర్లో ఉంచి, డీప్ ఫ్రిజ్‌లో పెడితే నెల రోజులు నిలవుంటాయి. □



# కాలేజీ కాదుగా ఆఫీసు..

**కాలేజీ దాటి కొలువులో అడుగు పెట్టడం ఎప్పుడూ ప్రత్యేకమే! కానీ ఆఫీసులోనేమో సీరియస్ వాతావరణం. దానికి తగ్గట్టుగా సిద్ధమవ్వాలిగా మరి. ముందు దృష్టి పెట్టాల్సింది దుస్తులపైనే! కాబట్టి..**

❖ పూర్తిగా ప్రొఫెషనల్ సూట్‌లనే వేయాలన్న నిబంధన చాలావరకూ ఉండదు. కాబట్టి, వాటిని కొనాలన్నా కంగారొద్దు. సంప్రదాయ దుస్తుల్లోనూ హుందాగా కనిపించొచ్చు. చీర, చుడీదార్‌లూ చక్కగా నప్పుతాయి. అయితే పెద్ద పూలు, మెరుపులూ వంటివి లేకుండా చూసుకోవాలి.

❖. జీన్స్.. చాలామంది అమ్మాయిల ఎంపిక ఇదే. కానీ కొన్ని ఆఫీసుల్లో వీటిని అంగీకరించరు. ఆ నిబంధనేమైనా ఉందేమో కనుక్కోండి. లేకపోతే హాయిగా వేసుకోవచ్చు. అయితే టీషర్టులు, ఫ్యాన్సీ టాపులకు దూరంగా ఉండాలి. తెల్లని షర్టు, బ్లేజర్ మీటింగ్‌లకు ఉత్తమ ఎంపిక, మిగతా రోజుల్లో నరతీ ఫోర్త్, లాంగ్ టాప్‌లతో జత చేస్తే స్టైలిష్ లుక్కూ వస్తుంది.

❖ కుర్తీలే మీ ఎంపికైతే.. పలాజో మీద పొట్టి టాప్ లేదా షర్టు వేసుకోవచ్చు. లేదంటారా.. కుర్తీ ఏదైనా యాంకిల్ లెంత్ లెగ్గింగ్‌లను ప్రయత్నించండి. సిగరెట్ ప్యాంట్‌లైనా సరే. అంబ్రెల్లా, ఫ్రాక్ మోడల్ కుర్తీలకీ ఈ ప్యాంట్లను జోడిసేనత సరి. ఇవైనా సన్న తీగలు, చిన్న డిజైన్లు, గీతలు లాంటివి ఉన్నవాటినే ఎంచుకుంటే మీటింగ్‌లకీ కంగారు పడనక్కర్లేదు.




❖ కాటన్ ప్యాంట్లూ, పొడవైన స్కర్టులకు కాస్త పొడవైన టాప్‌లు, చిన్న స్కార్ఫ్ జత చేసి చూడండి. హుందాతనానికి స్టైల్ జోడించినట్లు ఉంటాయి. ఎంపిక ఏదైనా.. చూడగానే ఆహ్లాదంగా అనిపించాలి. అంతేకానీ పార్టీకి వెళుతున్నట్లో, అందరి చూపూ ఆకర్షిస్తున్నట్లుగానో ఉండొద్దు. మరీ వదులు, మరీ బిగుతుగా కాకుండానూ చూసుకోండి. ఎక్కువగా లేత రంగులకే ప్రాధాన్యమివ్వండి. మరీ ఎక్కువ నగలూ నప్పవు. ఈ జాగ్రత్తలు పాటిస్తూ.. నిర్ణయించుకోండి మరి. □

## రోహన్ బోపన్నకు రూ.50 లక్షల క్యాష్‌ప్రైజ్!

**బెంగళూరు:** ఆస్ట్రేలియన్ ఓపెన్ డబుల్ టైటిల్ గెలిచిన రోహన్ బోప్పన్నకు కర్ణాటక సీఎం సిద్ధరామయ్య భారీ నగదు నజరానాప్రకటించారు. రూ.50 లక్షలరూపాయల నగదు బహుమతి ఇవ్వనున్నట్లు చెప్పారు. ఆసీస్ ఓపెన్ టైటిల్ గెలిచిన ఆతనికి సిద్ధరామయ్య శుభాకాంక్షలు తెలిపారు. బోపన్ననను తన కుటుంబసభ్యుల మధ్యే తస్కరించారు. ఐటిశాఖమంత్రి ప్రియాంకఖర్గే, మంత్రి శివరాజ్ తంగడై కూడా ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. మెన్స్ డబుల్స్ కేటగిరీలో గ్రాండ్‌స్లామ్ టైటిల్ గెలిచిన మూడో ఇండియన్‌గా బోపన్న నిలిచాడు. గతంలో భారత టెన్నిస్ ఆటగాళ్లలో లియాండర్‌పేస్, మహేష్‌భూపతిలు మాత్రమే మెన్స్‌డబుల్స్‌లో టైటిల్స్ గెలిచారు. ఇకమహిళల కేటగిరీలో సానియా మార్జీ డబుల్స్ టైటిల్ గెలిచిన సంగతి తెలిసిందే. బెఓపన్న తన కెరీర్‌లో రెండుగ్రాండ్‌స్లామ్‌టైటిల్‌లనుకైవసంచేసుకున్నాడు. ఫ్రెంచ్ ఓపెన్‌కూడా గెలిచాడు.



## విండీస్ షెమార్‌కు ఐసిసి ప్రతిష్ఠాత్మక అవార్డు

**పెర్త్:** రెండున్నర దశాబ్దాల తర్వాత ఆస్ట్రేలియా గడ్డపైనే ఆదేశ జట్టును ఓడించడం వెనుక కీలక పాత్ర పోషించిన వెస్టిండీస్ యువ క్రికెటర్ షెమర్‌జోసెఫ్‌కు ఐసిసిప్రతిష్ఠాత్మక అవార్డు ఇచినచంది. గబ్బా వేదికగా గతనెలలో ఆసీస్‌తోజరిగిన టెస్టులో షెమర్ రెండో ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్లు తీయడమే కాకుండా టెస్టుల్లో అంచనాలకు మించి రాణించాడు. గతనెలలోషెమార్‌జోసెఫ్‌ప్రదర్శనలకుగాను ఆతడు జనవరి నెలకు ఐసిసిప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డు గెలుచుకున్నాడు.

ఇంగ్లండ్‌స్టార్ బానయటర్ ఓలిపోప్, ఆసీస్ పేస్‌బౌలర్‌జోష్‌హేజిల్‌వుడ్‌లను వెనక్కినెట్టి జోసెఫ్ ఈ అవార్డు సొంతంచేసుకోవడం విశేషం. జనవరినెలలో సిడ్నీ వేదికగా జరిగిన తొలిటెస్టులో విండీస్ జట్టులోకి ఎంట్రీ ఇచ్చిన జోసెఫ్ టెస్టుల్లో తొలి వికెట్‌ప్రఖ్యాత బ్యాటర్ స్టీవ్‌స్మిత్‌ది సాధించాడు. తొలి ఇన్నింగ్స్‌లోనే ఐదు వికెట్లు తీయడమేకాక 51 పరుగులుచేసాడు. ఇక గబ్బాలో అయితే రెండో ఇన్నింగ్స్‌లో ఆతడు బ్యాటింగ్‌చేస్తుండగా మిచెల్‌స్టార్క్‌వేసిన బంతి ఆతడి కాలికి బలంగా తాకింది. గాయం వేధిస్తున్నా మరుసటిబౌలింగ్‌కు వచ్చిన షెమార్ ఆసీస్‌ను వణికించాడు. రెండో ఇన్నింగ్స్‌లో ఏకంగా ఏడు వికెట్లుపడేసి విండీస్‌కు సంచలన విజయం అందించాడు.






## గాంధీనగర్ లోక్‌సభ ప్రీమియర్‌లీగ్ షురూ!

**అహ్మదాబాద్:** గాంధీనగర్ లోక్‌సభప్రీమియర్‌లీగ్ ప్రారంభోత్సవ వేడుకల్లో కేంద్ర మంతి అమిత్‌షాతోకలిసి హార్ధిక్ పాండ్యా పాల్గొన్నాడు. ప్రధానిమోడీ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా పార్లమెంటేరియన్ స్పోర్ట్స్ కాంపిటీషన్ అనే కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందులోభాగంగా గాంధీనగర్ లోక్‌సభప్రీమియర్‌లీగ్‌నుప్రారంభించారు. మొత్తం ఏడు అసెంబ్లీసెగ్మెంట్లకు చెందిన జట్లు ఈ టోర్నీలో పాల్గొంటాయి. గుజరాత్‌ప్రభుత్వం పర్యవేక్షణలో జరుగుతున్న ఈమెగా టోర్నీకి హార్ధిక్ పాండ్యా బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్నాడు. ఈ క్రమంలోనే కేంద్రమంత్రి అమిత్‌షా, బిసిసిఐ కార్యదర్శి జైషాతో కలిసి టోర్నీనిప్రారంభించారు. వన్డే ప్రపంచకప్‌లో చీలమండ గాయంతో భారత జట్టుకు దూరం అయిన హార్ధిక్ పాండ్యా మైదానంలోకి రీ ఎంట్రీ ఇచ్చేందుకు శ్రమిస్తున్నాడు. గుజరాత్ టైటాన్స్‌నుంచి క్యాష్‌ట్రేడింగ్ ద్వారా ముంబయి ఇండియన్స్‌లోకి వెళ్లిన హార్ధిక్ పాండ్యాకు జట్టు సారథ్య బాధ్యతలుకూడా దక్కాయి. రోహిత్‌ను కాదని పాండ్యాకు కెప్టెన్సీ ఇవ్వడంపైట్రోలింగ్‌కూడా నడిచింది. ఈక్రమంలో దేశంలోనే పవర్‌ఫుల్‌మ్యాన్ అయిన అమిత్‌షాతోకనిపించడంతో నెటిజన్లు షాక్ అయి పాండ్యాకూడా భారతక్రికెట్‌లో పవర్‌ఫుల్ మ్యాన్ అయ్యాడని చెపుతున్నారు.

## పోరాడి మూడోమ్యాచ్ గెలిచిన విండీస్

### అయినా ఆసీస్‌దే మూడు టి20ల సిరీస్



**పెర్త్(ఆస్ట్రేలియా):** ఆసీస్ పర్యటనను విండీస్ ఘనవిజయంతో ముగించింది. గబ్బాటెస్టులో విజయం తర్వాత ఆజట్టుకు ఈ టూర్‌లో సెకండ్ విక్టరీ. మూడు మ్యాచ్‌ల టి20 సిరీస్‌లోభాగంగాపెర్త్‌వేదికగా ముగిసిన చివరిమ్యాచ్‌లో కరేబియన్ వీరులు విజయం సాధించారు. మొదట బ్యాటింగ్‌చేసి నిర్ణీత 20 ఓవర్లలో 220 పరుగుల భారీ స్కోరుచేసిన విండీస్ తర్వాత ఆసీస్‌ను కట్టడిచేసింది. లక్ష్యఛేదనలో ఆసీస్ 20 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 183 పరుగులవద్దనే ఆగిపోయింది దీనితో విండీస్ 37 పరుగులతేడాతో ఈమ్యాచ్ గెలిచింది. ఈ మ్యాచ్ ఓడినా తొలి రెండుమ్యాచ్‌లు గెలిచిన ఆసీస్2-1 తేడాతో సీరీస్‌ను సొంతంచేసుకుంది. మొదట బానయటింగ్‌చేసిన విండీస్ టాపార్డర్ వైఫల్యంతో 8.4 ఓవర్లలో 79 పరుగులకే ఐదు వికెట్లు నష్టపోయింది. ఆక్రమంలో బ్యాటింగ్‌కు వచ్చిన షెర్ఫేన్ రూతర్‌ఫర్డ్ 40 బంతుల్లో ఐదు బౌండరీలు, ఐదు సిక్సల సాయంతో 67 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. ఇక విండీస్ విధ్వంసక వీరుడు ఆంద్రీ రసెల్, 29 బంతుల్లోనే నాలుగుఫోర్లు ఏడు భారీ సిక్సర్లసాయంతో 71 పరుగులుచేసాడు. రెసల్, రూథర్‌ఫర్డ్‌లు ఆరోవికెట్‌కు 139 పరుగులుజోడించారు. ఆ తర్వాతఛేదనలో ఆసీస్‌కూడా దంచికొట్టింది. ఓపెనర్లు మిచెల్‌మార్ష్ 17, డేవిడ్ వార్నర్ 81 పరుగులుచేసాడు. జట్టు స్కోరుబోర్డు పరుగులుతీసింది. మార్ష్‌త్వరగా ఔట్ అయినా వార్నర్ మాత్రంర ఎచ్చిపోయి ఆడాడు. రెండో వికెట్‌కు ఆరోన్ హార్డ్16 పరుగులతో కలిసి 46 పరుగులజోడించాడు. 25 బంతుల్లోనే అర్ధసెంచరీపూర్తిచేసాడు. వేగంగా ఆడేక్రమంలో వార్నర్, రోస్టర్‌చేజ్ వేసిన 14వ ఓవర్‌లో తొలి బంతికి రెసల్‌కు క్యాచౌట్ అయ్యాడు. అదే ఓవర్‌లో జోష్ ఇంగ్లీస్‌కూడా నరకీజువీడాడు. గ్లెన్ మ్యాక్స్‌వెల్ ఈసారి 12పరుగులేచేసాడు. చివరిలో టిమ్ డేవిడ్ 41చేసి పోరాడినాత విండీస్ విజయాన్ని అడ్డుకోలేకపోయింది.

## బిసిసిఐ ఆదేశాలతో ఇషాన్ రీఎంట్రీ!

**న్యూఢిల్లీ:** మానసిక అలటతో క్రికెట్‌కు దూరం అయిన ఇషాన్‌కిషన్ తిరిగి బరిలోకి దిగుతున్నాడు. ముంబయిలో జరగనున్న డీవై పాటిల్ టోర్నమెంట్‌లో ఇషాన్ పాల్గొంటున్నట్లు సమాచారం. బిసిసిఐ ఆదేశాలతోనే ఆతడు రీఎంట్రీ ఇస్తున్నాడు. సెంట్రల్ కాంటాక్టు పొందిన ఆటగాళ్లకు బిసిసిఐ కీలక ఆదేశాలు జారీచేస్తూ దేశవాళీ టోర్నీలో ఆటగాళ్లంతా తప్పక పాల్గొనాలని ఆదేశించింది. ఫిట్‌నెస్ సమస్యలతో బాధపడుతూ ఎన్‌సిఏలో శిక్షణ పొందుతున్నవారికిమాత్రమేమినహాయింపునిచ్చింది. మిగిలిన వారంతాకూడా విధిగా ఆడాలనిసూచించింది. దీనివల్లనే ఇషాన్‌కిషన్ డివై పాటిల్ టోర్నీలో ఆడుతున్నట్లు సమాచారం. దక్షిణాఫ్రికా పర్యటనమధ్యలోనే ఇషాన్ జట్టుకు దూరం అయ్యాడు. ఆఫ్ఘనిస్తాన్ టి20 సిరీస్, ఇంగ్లండ్ టెస్టు సిరీస్‌కు కూడా కిషన్ ఎంపిక కాలేదు. టీమిండియా కోచ్ రాహుల్‌ద్రవిడ్ వివరణకూడా ఇచ్చాడు. మానసిక సమస్యల కారణంగా దూరం అయిన ఇషాన్ తిరిగి జట్టులోకి రావాలంటే పోటీ క్రికెట్ ఆడిరావాలనే సూచించాడు. దీనితో రంజీట్రోఫీలో జార్ఖండ్ తరపున కిషన్ బరిలోకి వస్తాడని భావించారు. కానీ ఇషాన్ ఆసక్తిచూపలేదు. ప్రస్తుతం కిషన్ బిసిసిఐ సెంట్రల్ కాంట్రాక్టులోగ్రేడ్‌సీలో ఉన్నాడు. ఏడాదికి కోటి వేతనం అందుకుంటున్నాడు. మరోవైపు ఇషాన్‌కిషన్ జట్టుకు దూరం కావడంతో ఇంగ్లండ్ టెస్టుసిరీస్‌కు కెఎస్‌భరత్, ధ్రువ్‌జురైల్‌చోటు సాధించారు. తుదిజట్టులో అవకాశాలు అందుకుంటున్న భరత్‌పరుగులపరంగా నిరాశపరుస్తున్నాడు.



## వృద్ధతరం క్రికెటర్ దత్తాజీరావ్‌గైక్వాడ్ కన్నుమూత

**బరోడా:** భారత్‌లోని అత్యంత వృద్ధతరం టెస్టుక్రికెటర్, మాజీ కెప్టెన్ దత్తాజీరావు గైక్వాడ్ వృద్ధాప్యసం బంధిత వ్యాధులతో మంగళవారంమరణించారు. గత 12రోజులుగా బరోడా ఆసుపత్రిలోని ఐసియులో ప్రాణాలతోపోరాడుతున్న ఆయన మంగళవారం తుదిశ్వాస విడిచారు. గైక్వాడ్ 1952నుంచి 1961 వరకూ టీమిండియా తరపున 11 టెస్టులు ఆడారు. 1959 ఇంగ్లండ్‌పర్యటనలో జట్టుకు నాయకత్వం వహించారు. లీడ్స్‌లో ఇంగ్లండ్‌తోజరిగిన మ్యాచ్‌లో అరంగేట్రంచేసిన ఆయన 19061లో చెన్నైలో పాకిస్థాన్‌పై చివరిమ్యాచ్ ఆడారు. 18.42 సగటుతో 350 పరుగులుచేసారు. రంజీల్లో దత్తాజీరావు బరోడా తరపున ప్రాతినిథ్యం వహించారు. 1947నుంచి 1961వరకూ ఆడారు. 36.40 సగటుతో 5788 పరుగులుచేసారు. వీటిలో 17 సెంచరీలున్నాయి. భారత దేశపు అత్యంత వృద్ధతరం క్రికెటర్‌గా దత్తాజీరావు గైక్వాడ్ నిలిచారు. ఆయనకుమారుడు అన్షుమన్ గైక్వాడ్‌కూడా టీమిండియా మాజీక్రికెటరే.





## వాణిజ్యం

## బ్యాంకింగ్, ఫైనాన్స్, హెల్త్‌కేర్ సూచీల మద్దతు

### స్వల్ప లాభాలతోనే సరిపెట్టిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, ఫిబ్రవరి 13:** దేశీయ ఈక్విటీ సూచీలు స్వల్ప లాభాలతో ముగిసాయి. నిఫ్టీ 21,700 మార్కు ఎగువన ముగిసింది. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, హెల్త్‌కేర్ స్టాక్స్ కొంతమేర ముందుకు వెళితే మెటల్, మీడియా షేర్లు కొంత సవరణకు గుర య్యాయి. ఎస్‌అండ్‌పి బిఎస్ఇ సెన్సెక్స్ 482.70 పాయింట్లు పెరిగి 71,555.19 పాయింట్ల వద్ద స్థిరపడితే నిఫ్టీ 50 సూచి 127.20 పాయింట్లుపెరిగి 21,743.25 పాయింట్లవద్ద ట్రేడింగ్ నిలిపివేసింది. బిఎస్ఇ మిడ్‌క్యాప్ సూచీలు 0.61శాతం పెరిగితే స్మాల్‌క్యాప్ సూచి 0.18శాతం దిగువన ముగిసాయి. మార్కెట్లపరంగాచూస్తే బిఎస్ఇలో 1727 స్టాక్స్ పెరిగితే 2124 షేర్లు దిగజారాయి. 91కంపెనీల షేర్లు స్థిరంగా నిలిచాయి. ఎన్ఎస్ఇ ఇండియా విక్స్ సూచి 1.58శాతం దిగజారాయి. 15.81 పాయింట్ల వద్ద నిలిచింది. భారత రిటైల్‌ద్రవ్యోల్బణం 5.10శాతంగా జనవరిలో నిలిచింది. అలాగే అంతకుముందు నెలలోచూస్తే 5.69శాతంగా నిలిచింది. ఇక భారత్ ఫ్యాక్టరీ ఉత్పత్తిసూచి కూడా డిసెంబరులో 3.8 శాతం పెరిగింది. నవంబరు నెలకు ఐఐపి సూచి చూస్తే 2.4శాతంగాఉంది. అంతకు ముందు యేడాది క్రితం చూస్తే ఉత్పత్తిసూచి 5.1 శాతంగా నిలిచింది. ఎంటరో హెల్త్‌కేర్ 1,08,50,345 షేర్లకు ఐపిఒకు అనుమతి లభించింది. స్టాక్ ఎక్స్ఛేంజి గణాంకాలను చూస్తే 1.52 రెట్లుపెరిగాయి. శుక్రవారం ప్రారంభించిన బిడ్ మంగళవారంతో ముగిసింది. ఐపిఒ ప్రైస్ 1195నుంచి 1258గా నిర్ణయిస్తే ఓవర్ సబ్‌స్క్రైబ్ అయ్యాయి. విభార్‌స్టీల్ ట్యూబ్స్ కూడా

7,24,33,251 వాటాలకు ఐపిఒ బిడ్డింగ్ వేస్తే ఇష్యూ 20.16 రెట్లు ఎక్కువ కొనుగోళ్లు చేసారు. ఇష్యూ 141 నుంచి 151రూపాయల మధ్యలో నడుస్తోంది. కంపెనీ ఐపిఒకు మంచి స్పందన లభిస్తోంది. నిఫ్టీమెటల్‌సూచి 2.07శాతం క్షీణించింది. 7737.85 వద్ద నిలిచింది. ఈ సూచి నాలుగుట్రేడింగ్‌లలో 6.51శాతంగా ఉంది. హిందాల్కో 12.53శాతం క్షీణిస్తే స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా 3.71శాతం, ఎపిఎల్ అపోలో ట్యూబ్స్ 1.27శాతం చొప్పున క్షీణించాయి. అలాగే నేషనల్ అల్యూమినియం కంపెనీ 1.05శాతం, జిందాల్ స్టీల్ అండ్ పవర్ 0.98శాతం, ఎన్ఎండిసి 0.98శాతం, జిందాల్ స్టెయిన్‌లెస్ 0.24శాతం హిందూస్థాన్ జింక్ 0.1శాతం చొప్పున క్షీణించాయి.



నిర్వహణ వ్యయాలు అంచనాల కు మించి పెరిగాయన్న సమాచారంతో హిందాల్కో ఇండస్ట్రీస్ 12.53 శాతం దిగజారాయి. ఆదిత్యబిర్లా గ్రూప్ కంపెనీ నికరలాభాలు 71.14శాతం పెరిగి 2331కోట్లకు చేరాయి. అంతకుముందు యేడాది ఇదేకాలంలో 13.62 కోట్లుగా ఉన్న కంపెనీ లాభాలు మూడో త్రైమాసికంలో మంచి వృద్ధిని సాధించాయి. కంపెనీ అల్యూమినియమ్, కాపర్ బిజినెస్‌లలో భారీ వృద్ధి కారణంగానే లాభాలు పెరిగాయి. రాబడులు మాత్రం 0.64శాతం క్షీణించి 52.808 కోట్లకు చేరాయి. ఇక స్టీల్ అథారిటీ నికరలాభాలు కూడా 28.50శాతం క్షీణించి 331.40 కోట్లకు చేరాయి. ఇక ప్రపంచ మార్కెట్లపరంగా చూస్తే యూరోపియన్ స్టాక్స్ ఆసియా షేర్లకంటే దిగజారాయి. ఆసియా కంపెనీ షేర్లు మంగళవారం కొంత మేర పెరిగాయి. అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాలే ఇందుకు కీలకంగా నిలిచాయి. ఫెడ్‌రిజర్వు రేట్ల వివరాలపై ఇన్వెస్టర్లు ఎక్కువ ఆసక్తి చూపించారు. అమెరికా స్టాక్ మార్కెట్లసూచీలు మిశ్రమంగా ముగిసాయి.

## తొలి భారత కంపెనీగా రిలయన్స్ రికార్డు

**ముంబై, ఫిబ్రవరి 13:** ముఖేష్ అంబానీ నేతృత్వంలోని ప్రముఖ వ్యాపార సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్ మరో అరుదైన మైలురాయిని చేరుకుంది. మార్కెట్ విలువపరంగా తొలిసారి రూ.20 లక్షల కోట్లను అధిగమించింది. ఈ రికార్డును సొంతం చేసుకున్న తొలి దేశీయ కంపెనీగా రికార్డు సృష్టించింది. 2024 ప్రారంభం నుంచి ఇప్పటి వరకు కంపెనీ షేర్లు దాదాపు 14శాతం మేర రాణించడంతో ఈ ఘనత రిలయన్స్ సొంతమైంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ షేరు సోమవారం రూ.2,904 వద్ద ముగిసింది. మంగళవారం నాటి ట్రేడింగ్‌లో 1.8 శాతం మేర లాభంతో రూ.2,953 వద్ద ట్రేడయింది. ఈ క్రమంలోనే కంపెనీ మార్కెట్ విలువ రూ.20 లక్షల కోట్లు దాటింది. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో 1.26శాతం లాభంతో రూ.2,941 వద్ద స్టాక్ ట్రేడవుతోంది. మార్కెట్ విలువపరంగా రూ.15 లక్షల కోట్లతో టిసిఎస్ రెండో స్థానంలో ఉంది. హెచ్‌డిఎఫ్‌సి రూ.10.5 లక్షల కోట్లు, ఐసిఐసిఐ బ్యాంకు రూ.7 లక్షల కోట్లు, ఇన్ఫోసిస్ రూ.7 లక్షల కోట్ల మార్కెట్ విలువతో అత్యధిక విలువ కంపెనీలుగా కొనసాగుతున్నాయి. చమురు నుంచి టెలికం రంగం వరకు రిలయన్స్ ఇండస్ట్రీస్ వివిధ వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. 2005లో ఈ కంపెనీ తొలిసారి రూ.లక్ష కోట్ల మైలురాయిని అందుకుంది. 2007 ఏప్రిల్‌లో రూ.2 లక్షల కోట్లు, అదే యేడాది సెప్టెంబర్‌లో రూ.3 లక్షల కోట్లు, 2017 జులై నాటికి రూ.5 లక్షల కోట్ల మార్కును అందుకుంది. 2019 నవంబర్‌లో తొలిసారి రూ.10 లక్షల కోట్ల విలువను చేరుకున్న రిలయన్స్, 2021 సెప్టెంబర్ నాటికి ఆ విలువ రూ.15 లక్షల కోట్లు దాటింది. కేవలం 600 రోజుల్లో రూ.5 లక్షల కోట్లు విలువ కూడదీసుకుని తాజాగా కొత్త మైలురాయిని చేరుకుంది. ఈ యేడాది జనవరి 29న కంపెనీ మార్కెట్ విలువ రూ.19 లక్షల కోట్లుగా ఉంది.




## బిట్‌కాయిన్ @ 50వేల డాలర్లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** ప్రముఖ క్రిప్టోకరెన్సీ బిట్ కాయిన్ విలువ రెండేళ్ల తర్వాత తొలిసారి 50వేల డాలర్ల మార్క్‌కు చేరింది. ఈ యేడాదిలో ఇప్పటి వరకు కాయిన్ విలువ 16.5 శాతానికిపైగా పుంజుకుంది. సోమవారం 50,334 డాలర్ల వద్ద గరిష్టానికి చేరింది. భారత కాలమానం ప్రకారం మంగళవారం కాయిన్ 49,936 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇటీవల అమెరికాలో బిట్‌కాయిన్ స్పాట్ ఇటిఎఫ్‌లకు అక్కడి సెక్యూరిటీ ఎక్స్ఛేంజ్ అనుమతి ఇచ్చిన విషయం విదితమే. అప్పటి నుంచి ర్యాలీ ప్రారంభమైంది. ట్రేడింగ్‌కు అందుబాటులో ఉన్న బిట్‌కాయిన్ సరఫరాలో దాదాపు ఐదుశాతం ఇటిఎఫ్‌ల రూపంలోఉన్నట్లు పోంప్ ఇన్వెస్ట్‌మెంట్స్ వ్యవస్థాపకుడు ఆంటోనీ పోంప్లియానో వెల్లడించారు. ప్రారంభమైన 30 రోజుల్లో ఈ స్థాయి ఆదరణ రావడం విశేషమన్నారు. మరోవైపు యుఎస్ కేంద్ర బ్యాంకు ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్ల కోతపై త్వరలో తమ ప్రణాళికను ప్రకటించే అవకాశం ఉందనే అంచనాలు వెలువడుతున్నాయి. ఇదే కారణంతో అక్కడి స్టాక్ మార్కెట్ సూచీలు ర్యాలీ అవుతున్నాయి. శుక్రవారం ఎస్ అండ్ పి 500 సూచి తొలిసారి 5వేల మైలురాయికి చేరింది. ఈ అంశాలు కూడా కాయిన్ పుంజుకోవడానికి దోహదం చేస్తున్నాయి. వడ్డీరేట్ల కోతపై ఫెడరల్ రిజర్వ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ ఇప్పటి వరకు అధికారికంగా ఎలాంటి సంకేతాలు ఇవ్వలేదు. అయినప్పటికీ, ఈ యేడాది రేట్లను తగ్గించక తప్పదని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. దీనిపై వచ్చే ఫెడ్ సమావేశంలో ప్రకటన ఉండొచ్చని ఆశిస్తున్నాయి.




## జెఎస్‌డబ్ల్యూస్టీల్‌తో జపాన్ కంపెనీ టైఅప్

**ముంబై, ఫిబ్రవరి 13:** భారత్‌లో ప్రముఖ స్టీల్ తయారీ కంపెనీ జెఎస్‌డబ్ల్యూ, జపాన్‌కు చెందిన జెఎఫ్‌సి స్టీల్ కార్పొరేషన్‌తో కలిసి సంయుక్తంగా దేశంలో పెట్టుబడి పెట్టనుంది. ఈ రెండు కంపెనీలు 50:50 ప్రాతిపదికన జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేసి, కర్ణాటకలో ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు మంగళవారం స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో పేర్కొన్నారు. ఈ పెట్టుబడి విలువ రూ.5,500కోట్లు. ఈ కొత్త ప్రాజెక్టు పేరు 'జెఎస్‌డబ్ల్యూ జెఎఫ్ఇ ఎలక్ట్రికల్ స్టీల్ ప్రైవేట్ లిమిటెడ్'. బళ్లారిలో ఇది ఏర్పాటవుతుంది. దీనిలో ఉత్పత్తి ఆర్థిక సంవత్సరం 2017 నాటికి ప్రారంభమయ్యే అవకాశం ఉంది. భారత్‌లో పెరుగుతున్న గ్రెయిన్ ఓరియెంటెడ్ ఎలక్ట్రికల్ స్టీల్ డిమాండ్‌ను తీర్చడానికి ఇది ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. దీనిలో ప్రధానంగా డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్‌లు, పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, చిన్న ట్రాన్స్‌ఫార్మర్‌లు ఉంటాయి. జెఎస్‌డబ్ల్యూ స్టీల్ తన మూడవ త్రైమాసిక ఫలితాలను జనవరిలో విడుదల చేసింది. బలమైన దేశీయ డిమాండ్ కారణంగా నికర లాభం 2023-24 డిసెంబర్ త్రైమాసికంలో రూ.2,450 కోట్లకు చేరుకుంది. గత యేడాది ఇదే సమయంలో ఆర్జించిన రూ.474 కోట్ల నికర లాభంతో పోలిస్తే ఇది ఐదురెట్లుపెరిగింది. త్రైమాసిక ఆదాయం సంవత్సరానికి రూ.39,322కోట్ల నుంచి రూ.42,134 కోట్లకు పెరిగింది.

## వివిధ మోడళ్ల టాటా ఈవీల ధరలు తగ్గింపు..

**ముంబై, ఫిబ్రవరి 13:** టాటామోటార్స్ కంపెనీ నుంచి విడుదలవుతున్న వివిధ మోడళ్ల ధరలను తగ్గించింది. నెక్సాన్, టియాగో ఈవీల ధరలను సుమారు 1.2 లక్షల వరకూ తగ్గించినట్లు కంపెనీ ప్రకటించింది. బ్యాటరీల ధరలు తగ్గించడంతో ఆ తగ్గింపును కస్టమర్లకు అందిస్తున్నట్లు తెలిపింది. నెక్సాన్ ఈవీ 14.49 లక్షలుగా ఉంటే టియాగో ఈవీ 7.9 లక్షల నుంచి ప్రారంభం అవుతోంది. నెక్సాన్ ధరలు 1.2 లక్షలు, టియాగోకు 70వేలు ధరలు తగ్గించింది. ఇటీవలే విడుదల చేసిన పుంచ్ ఈవీ ధరలు మాత్రం యధాతథంగా ఉన్నాయి. కంపెనీ వినియోగించే బ్యాటరీ ధరలే ఎక్కువ ఉన్నాయి. ఇటీవలే వీటి ధరలు తగ్గించడంతో ఇతర కంపెనీలు కూడా టాటా దారిలోకి వస్తాయని అంచనా. భారత్‌లోని 70శాతం ఈవీ మార్కెట్‌లో బ్యాటరీలదే ఎక్కువ. కంపెనీ అంతకుముందు ఎంజి కోమెట్ ధరలను 90 వేల నుంచి 1.4 లక్షల వరకూ తగ్గించింది. ఎంజి కోమెట్ హ్యాచ్‌బ్యాక్ ఎలక్ట్రిక్ కారు ఇపుడు 6.99 లక్షల నుంచి ప్రారంభం అవుతుంది. మహీంద్రా ఎక్స్‌యువి నెక్సాన్‌కు పోటీగా ఉన్న ఎంఅండ్ఎం ధరలు కూడా తగ్గే అవకాశం ఉంది. ఈ మోడల్‌కు కొంతమేర ఫేస్‌లిఫ్ట్ ఇస్తోంది.




టాటామోటార్స్ జనవరిలో నెక్సాన్ ఈవీ ధరలను 85 వేల రూపాయల వరకూ తగ్గించింది. దీనితో కస్టమర్లు ఎక్కువగా నెక్సాన్ ఈవీ కొనుగోలుకు ఆసక్తి చూపిస్తున్నట్లు టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ అధినేత వివేక్ శ్రీవత్స తెలిపారు. ఈ కేలండర్ సంవత్సరంలో ఈవీ సెగ్మెంట్ 90శాతం వరకూ పెరుగుతుందని, ప్యాసింజర్ వాహనాల రంగం 8శాతం వృద్ధిని సాధిస్తుంటే ఈవీ రంగంలో 90శాతం వృద్ధి కనిపిస్తున్నట్లు వెల్లడి అయింది. 2024 కేలండర్ సంవత్సరంలో ఈవీ విక్రయాలు 100శాతం వరకూ వార్షిక వృద్ధితో ఉంటాయని అంచనా వేసారు.

## ఒక్కో షేరుకు రూ.200 డివిడెండ్..

**ముంబై, ఫిబ్రవరి 13:** దేశీయంగా కార్పొరేట్ కంపెనీలు తమ మూడవ త్రైమాసిక ఆడిటెడ్ ఫైనాన్షియల్ రిపోర్టులను ఫిబ్రవరిలో వరుసగా ప్రకటించాయి. ఈ క్రమంలో అనేక కంపెనీలు తమ పెట్టుబడిదారులకు కళ్లు చెదిరే డివిడెండ్ ఆఫర్ చేస్తున్నాయి. తాజాగా ఇలాంటి డివిడెండ్ అందించే కంపెనీలపై చాలామంది బెట్టింగ్ వేస్తూ స్వల్ప కాలంలోనే మంచి రాబడులను పొందేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇప్పుడు వీరి కన్ను ఎఫ్ఎంసిజి రంగంలోని ప్రోక్టర్ అండ్ గాంబిల్ హెల్త్ లిమిటెడ్ (పిఅండ్‌జి) కంపెనీ షేర్లపై పడింది. ఇటీవల కంపెనీ అర్హులైన ఇన్వెస్టర్లకు ఒక్కో షేరుపై రూ.200 డివిడెండ్ చెల్లించనున్నట్లు ప్రకటించిన విషయం విదితమే. అయితే ఈ సొమ్మును పొందేందుకు ఇన్వెస్టర్లకు మంగళ వారం చివరి అవకాశం. ఎందుకంటే మంగళవారంతో కంపెనీషేర్లు స్టాక్ మార్కెట్లో ఎక్స్-డివిడెండ్‌గా మారిపోనున్నాయి. జనవరి 25, 2024న స్టాక్ ఎక్స్ఛేంజీలకు ఇచ్చిన సమాచారం ప్రకారం, పెట్టుబడిదారులకు ఒక్కో షేరుపై రూ.150 వన్-టైమ్ స్పెషల్ డివిడెండ్ ఇవ్వబడుతుందని కంపెనీ తెలిపింది. అదే సమయంలో రూ.10 ముఖ విలువ కలిగిన షేరుపై రూ.50 మధ్యంతర డివిడెండ్ ఇస్తోంది. ఈ డివిడెండ్ రికార్డు తేదీగా ఫిబ్రవరి14ని కంపెనీ నిర్ణయించింది. 2023లో కంపెనీ ఒకషేరుపై రూ.95 డివిడెండ్ ఇచ్చింది. పిఅండ్‌పి తన పెట్టుబడి దారులకు 2001 నుంచి డివిడెండ్లను పంపిణీ చేస్తోంది. ఇప్పటి వరకు కంపెనీ ఒక్కసారి కూడా బోనస్ షేర్లను ఇవ్వలేదు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.